
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 250 పేజీలు: 10+4 వెల: 6.50



రిటైర్డ్ అధికారి ఇంట్లో కుప్పతెప్పలుగా నోట్లకట్టలు 2లో


'ఫిన్‌టెక్' ప్రపంచంలో నం.3 భారత్ 3లో


## పోరాట యోధురాలు వెనిజులా ప్రతిపక్షనేత మరియాకు నోబెల్ శాంతి



### నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆమె పోరాటానికి అత్యున్నత గౌరవం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** నోబెల్ శాంతి పురస్కారం అవార్డు ప్రకటన వెలువడింది. ఈ అవార్డుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిరాశ ఎదురైంది. వెనిజులాలో నియంతృత్వాన్ని ఎదుర్కొంటూ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోను ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఈ మేరకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటన చేసింది. నిరంకుశ పాలన నుంచి న్యాయమైన, >>2



### 'శాంతి' వెనుక రాజకీయమేనా?

ట్రంప్‌కు గడువుదాటాకే ఎండార్స్‌మెంట్‌లు వచ్చాయన్న నోబెల్ కమిటీ 5లో

# హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి రూ.10వేల కోట్లు

### భవిష్యత్తులో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే

### మంచినీటి అవసరాలకు మొత్తం 25,631 కోట్లు

### 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, నీటి సరఫరా: నరెడ్కో ప్రాపర్టీ షోలో డి.సిఎం భట్టి



శుక్రవారం హైదరాబాద్‌లో నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న డి.సిఎం భట్టి, చిత్రంలో మంత్రి జూపల్లి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు10:** నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. శుక్రవారం నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డవలప్‌మెంట్ కౌన్సిల్) తెలంగాణ 15వ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తుచేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో >>2



## హాస్టళ్ల కోసం రూ. 60 కోట్ల అత్యవసర నిధి

### - సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు10:** ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ.60కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. >>2

# అలకలు.. బుజ్జగింపులు?

### తనకు టిక్కెట్ రాకుండా అడ్డుపడిందెవరో తెలుసంటూ అంజన్ కుమార్ విమర్శలు

### ఆయనను బుజ్జగించేందుకు ఇంటికి వెళ్లిన మీనాక్షి, మంత్రులు

### కాంగ్రెస్‌లో వేడి పెంచిన జూబ్లీ ఉపఎన్నిక



శుక్రవారం మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లిన రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు10:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. టికెట్ కేటాయింపు వ్యవహారంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర అసంతృప్తితో భగ్గుమన్నారు. ఆయన అలకబూనడంతో పార్టీ నాయకత్వం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. మంత్రులు పొన్నంప్రభాకర్, వివేక్‌తోపాటు రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించే ప్రయత్నంచేశారు. ఈసందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ పార్టీ నాయకుల ఎదుట తన ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. 40 ఏళ్లుగా పార్టీకి >>2

# 14న రాష్ట్ర బంద్: బిసి సంఘాల పిలుపు

### రిజర్వేషన్ల సాధనకు ఎంతైనా పోరాడుతాం: ఎంపి ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఈనెల14న రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు బిసి సంఘాలు పిలుపు నిచ్చాయి. బిసి రిజర్వేషన్ల అంశంలో స్టేకు నిరసనగా చేపట్టే రాష్ట్ర బంద్‌కు రాజకీయాలకు అతీతంగా అందరూ కలసిరావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం బిసి భవన్‌లో జరిగిన 14 బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టుతీర్పుపై బిసిలు జీర్ణించుకోలేకపోతున్నారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వతీరుపై అనుమానాలున్నాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్నికలను నిలిపివేస్తూ స్టే ఇవ్వడం ఇదే మొదటిసారన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గట్టిపోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల సాధనకు ఎంతవరకైనా తెగించి పోరాడుతామన్నారు. నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తూ కోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇది "బీసీల నోటి కాడ అన్నం ముద్దను లాక్కోవడమే" అన్నారు. గురువారం జడ్‌పిటీసీ, ఎంపిటిసిల స్థానాలపై వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. >>2

# ప్రభుత్వ స్కూళ్లలో అల్పాహారం

### వచ్చే యేడాది నుంచి అమలు: పాఠశాల విద్యాశాఖ

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 10:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం 2026-27నుంచి ఉదయంపూట అల్పాహారం అందించనున్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తును పాఠశాల విద్యశాఖ ఇప్పటికే ప్రారంభించింది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం టిఫిన్ పెడితే ఎంత ఖర్చు అవుతుందనే అంచనా వేస్తున్నారు. అల్పాహారంలో భాగంగా మూడు రోజులు రైస్ ఐటమ్స్‌ను అందించాలని ఒకరోజు ఇడ్లీ, మరో రోజు బొండాను అందించాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ >>2




## బనకచర్లపై ఆగని ఏపి సర్కార్

### తెలంగాణ తీవ్ర అభ్యంతరం

### నేడో రేపో సిబ్ల్యుసికి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు10:** పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ఎపి మొండిగా ముందుకెళ్తున్నట్టు కనిపిస్తున్నది. ఆ ప్రాజెక్టు సాధ్యం కాదని సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యూసి), నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడిఎ) హైడ్రాలజీ అంచనా తేల్చినా ఎపి ప్రభుత్వం ముందుకే సాగుతున్నది. అందులో భాగంగానే ఇప్పుడు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) తయారీకి నోటిఫికేషన్ ఇచ్చినట్టు సమాచారం. ప్రాజెక్ట్ డిజైన్‌తో పాటు లిఫ్ట్‌లు, టన్నెళ్లు కట్టేచోట ఇన్వెస్టిగేషన్ చేయడం, కేంద్రం నుంచి అనుమతులు వచ్చేందుకు వీలుగా రిపోర్టును తయారు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు సమాచారం. ఇందుకోసం రూ.9.20 కోట్లు కేటాయించినట్టు తెలుస్తున్నది. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ తయారీకి కన్సల్టెన్సీ నియామకం కోసం ఎపి జలవనరుల శాఖ టెండర్లను ఆహ్వానించింది. ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బిడ్‌లో పాల్గొనేం >>2




శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన కేరళ సిఎం పినరై విజయన్

# మరియాకు నోబెల్ శాంతి

>> శాంతియుత ప్రజాస్వామ్య మార్పు సాధనకై ఆమె చేసిన నిరంతర కృషి, సాగించిన పోరాటమే ఈ పురస్కారానికి అర్హులుగా నిలిచింది. నోబెల్ కమిటీ తమ ప్రకటనలో, మచాడో పోరాటం లాటిన్ అమెరికాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వారికి ఒక గొప్ప ప్రేరణఅని, ఆమె ధైర్య సాహసాలు ప్రపంచవ్యాప్తంగా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా మద్దతును కూడగట్టాయని పేర్కొంది. నోబెల్ శాంతి పురస్కారానికి ఈ ఏడాది 244 మంది వ్యక్తులు, 94 సంస్థలు సహా మొత్తం 338 మంది అభ్యర్థుల పేర్లు ఈ అవార్డు పరిశీలనకు వచ్చాయని తెలిపింది. ఈ పురస్కార అభ్యర్థుల జాబితాలో అత్యధికంగా చర్చనీయాంశమైన పేరు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ది. తన హయాంలో భారత్-పాకిస్తాన్ సహా ఏడు యుద్ధాలను ఆపడంలో ముఖ్య పాత్ర పోషించినందున, తనకు నోబెల్ బహుమతి దక్కాల్సిందేనని ట్రంప్ పలుమార్లు బహిరంగంగా ప్రకటించారు. అయితే, ఈసారి ట్రంప్ గెలుపుఅవకాశాలు తక్కువని నిపుణులు ముందుగానేఅంచనా వేశారు. ఈ జాబితాలో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, టెస్లా సిఇఒ ఎలన్ మస్క్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఏప్రిల్‌లో మరణించిన పోప్ ఫ్రాన్సిస్ వంటి ముఖ్యమైన వ్యక్తులు సైతం ఉన్నారు. అయినప్పటికీ, వెనెజువెలాలో స్వేచ్ఛ స్థాపన కోసం పోరాడుతున్న మారియా కోరినా మచాడో వైపు నోబెల్ కమిటీ సభ్యులు మొగ్గుచూపారు. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలకు మచాడో సాధించిన ఈ గౌరవం ఒక పెద్ద ప్రేరణగా నిలుస్తుందని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది.


ఆస్ట్రేలియాలో శుక్రవారం మంత్రి పీటర్ ఖలీల్‌తో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# అలకలు.. బుజ్జగింపులు?

>> సేవ చేస్తున్న తనను కనీసం సంప్రదించకుండా అభ్యర్థిని ఎలా ఖరారు చేస్తారని నిలదీశారు. ఇది తనను ఘోరంగా అవమానించడమేనని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు మాత్రమే స్థానిక, స్థానికేతర అంశం ఎందుకు తెరపైకి వచ్చిందని ప్రశ్నించారు. గతంలో కామారెడ్డి, మల్కాజ్‌గిరిలో పోటీ చేసినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ సిఎంరేవంత్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు చేశారు. కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకుని పనిచేశానని, అయినా తనకు తగిన గౌరవం దక్కలేదని అంజన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. "వాళ్లు మమ్మల్ని తొక్కుకుంటూ పోతే, మేం ఎక్కుకుంటూ పోతాం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.తనకు టికెట్ రాకుండా అడ్డుపడింది ఎవరో త్వరలోనే బయటపెడతానని అన్నారు.కనీసం నియోజకవర్గ కమిటీలో కూడా తనకు స్థానం కల్పించలేదని వాపోయారు. తన మద్దతుదారులు, కార్యకర్తలతో సమావేశమైన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. తర్వాత ఆయన పార్టీ నిర్ణయానికి తలొగ్గారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉంటుదని తెలిపారు. అంజన్‌కుమార్‌కి త్వరలో సముచిత స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు. నాయకులంతా సమన్వయంతో పని చేయాలని, పార్టీకి ఏది మంచిదో ఆ నిర్ణయమే తీసుకుంటారని అన్నారు. కాంగ్రెస్‌లో సమిష్టి నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎన్నికల్లో అందరినీ సంప్రదించిన తర్వాతనే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీ చేయాలని భావించారని,ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధిష్ఠానం టికెట్ వేరే వాళ్లకు కేటాయించిందని చెప్పారు. అంజన్‌కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత అని, రెండుసార్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా,రెండుసార్లు ఎంపీగా గెలిచారని తెలిపారు.హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఆయన పెద్ద దిక్కుగా ఉంటూ వస్తున్నారని,వారి హయంలో నగరంలో మరింత అభివృద్ధి చెందేలా ముందుకు పోతున్నామని చెప్పారు.

**సిఎన్ రెడ్డిని బుజ్జగించిన మంత్రులు**

టికెట్ నవీన్ యాదవ్‌కు కేటాయించడంతో, అంజన్‌కుమార్‌తో సిఎన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అసంతృప్తిని సద్దుమణిగేలా పార్టీ నాయకత్వం చర్యలు ప్రారంభించింది. శుక్రవారం సిఎన్ రెడ్డి నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వెంకటస్వామి, ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీజెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ అభ్యర్థిగా ప్రకటించిందని, ఆయన విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పట్ల ప్రజల నమ్మకాన్ని మరింత బలపరచాలని మంత్రి సూచించారు.పార్టీ లోపల ఎలాంటి అసంతృప్తి లేదని, సిఎన్ రెడ్డి నాయకత్వంలో రహమత్ నగర్ డివిజన్లో భారీ మెజారిటీతో గెలుపు సాధించాలన్నారు.

# అత్యవసర నిధి

>> ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ.20 కోట్లు, అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్లచొప్పున ఆయన ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీచేసిన ఆదేశాల్లో స్పష్టంచేశారు. హాస్టల్స్ లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సిఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# బనకచర్లపై ఆగని ఎపి సర్కార్

>> దుకు వీలుగా టెండర్లు దాఖలు చేయవచ్చని సూచించింది. కాగా, బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్‌ను ఎపి ఇప్పటికే పూర్తిచేసిందన్న ప్రచారం జరుగుతోంది. ఎకడెక్కడ ఏమేం నిర్మించాలో ముందే నిర్ణయం జరిగిందని, ఓ నిర్మాణ సంస్థ ద్వారా డిపిఆర్‌ను సిద్ధం చేయించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. కాగా, ఈ ప్రాజెక్టును ఆమోదించవద్దని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేసింది. మరోసారి అభ్యంతరం చెబుతూ కేంద్ర జలవనరుల సంఘంకు లేఖ రాయడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమైంది. కాగా, కేంద్రం నుంచి కూడా ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల కోసం సిఎం చంద్రబాబు స్వయంగా కేంద్ర మంత్రులతో మంతనాలు జరుపుతున్నారన్న చర్చ జరుగుతున్నది. పోలవరం నుంచి బనకచర్ల వరకు నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తలపెట్టింది. అందులో భాగంగా బొల్లాపల్లి వద్ద 170 టీఎంసీల సామర్థంతో ఓ రిజర్వాయర్‌ను నిర్మించాలని భావిస్తున్నది. రూ.80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టి.. రాయలసీమకు నీటిని తరలించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. డిపిఆర్ టెండర్లను అడ్డుకోవాలని కోరుతూ నేడో,రేపో లేఖ రాయనుంది. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇవ్వద్దని డిమాండ్ చేయనుంది.

# 24 నుంచి ఎస్‌ఎ-1 పరీక్షలు

## 31 వరకు కొనసాగింపు, నవంబరు 3న ఫలితాలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, అక్టోబరు 10:** తెలంగాణలో సమ్మెటీవ్ అసెస్‌మెంట్ (ఎస్‌ఎ)-1 పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31వరకు పరీక్షలను నిర్వహించాలని ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్ శుక్రవారం డిఇఒలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 31 వరకు నిర్వహించిన ఎస్ఏ-1 పరీక్షల ఫలితాలను నవంబర్ 3న విడుదల చేయాలని సూచించారు. ఈ నెల 24 నుంచి రాష్ట్రంలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఎస్‌ఎ-1 పరీక్షలు జరగనున్నాయి. 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, 6వ తరగతి వారికి ఉదయం 9.15 నుంచి 12 గంటల వరకు, 7వ తరగతి వారికి మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 8వ తరగతి వారికి ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 9వ తరగతి వారికి మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 వరకు 10వ తరగతి వారికి ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు ఎస్‌ఎ-1 పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షల ఫలితాలను నవంబరు 3న ప్రకటించాలని, నవంబరు 4న విద్యార్థులు సాధించిన మార్కులను రిజిస్టర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అనంతరం నవంబరు 15న జరిగే పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటిఎం)లో విద్యార్థి అభివృద్ధికి చర్చించాలని డైరక్టర్ సూచించారు.

# రూ.10 వేల కోట్లు

>> అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 ఎస్‌టిపి ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టంచేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హైరైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. నరెడ్కో ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. ఈ నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో 10వ తేదీ నుంచి 12 తేదీ వరకు మూడు రోజులు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,హాల్ నెంబర్ 4లో సందర్శకుల కోసం తెరిచి ఉంటుంది. హైదరాబాద్ అధిక వృద్ధి చెందుతున్న మెట్రోగా తనను తాను స్థిరపరచుకోవడం కొనసాగిస్తుందని నరెడ్కో తెలంగాణ అధ్యక్షుడు మెకా విజయ సాయి పేర్కొన్నారు. నివాస ఆస్తుల ధరలు స్థిరంగా పెరుడుతున్నాయని పేర్కొన్నారు.

**రియల్ ఎస్టేట్ రంగం అద్భుతమైన జోరు: కె.శ్రీధర్‌రెడ్డి**

నగరం వాణిజ్య రియల్ ఎస్టేట్ రంగం కూడా అద్భుతమైన జోరును ప్రదర్శిస్తుందని, కార్యాలయ లావాదేవీలు యేటేటా పెరుగుతున్నాయని నరెడ్కో తెలంగాణ సెక్రటరీ జనరల్ కె.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. టెక్నాలజీ కంపెనీలు,గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు(జిసిసి) అధిక-నాణ్యత,గ్రేడ్ కార్యాలయ స్థలాలకు డిమాండ్‌ను పెంచుతున్నాయని వెల్లడించారు. ఇది ప్రపంచ వ్యాపార సంస్థలకు కేంద్రంగా హైదరాబాద్ వ్యూహాత్మక పాత్రను ప్రముఖంగా చాటుతుందన్నారు.

## ఎపి కల్తీ మద్యం కేసు:

# జనార్ధన్ అరెస్టు

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యం కేసులో కీలక నిందితునిగా అనుమానిస్తున్న జనార్ధన్‌రావును పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. తనకు నకిలీ మద్యం కేసులో ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను ఇరికించారంటు ఇటీవల సెల్ఫీ వీడియోలు జనార్ధన్ రావు విడుదల చేసారు.ఈ క్రమంలో సౌతాఫ్రికా నుంచి విజయవాడకు వచ్చిన జనార్ధన్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అతను గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వచ్చే క్రమంలో పోలీసులకు చిక్కాడంటున్నారు. ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఏ1 ముద్దాయిగా జనార్ధన్‌రావు ఉన్నారు.

# రిటైర్డ్ అధికారి ఇంట్లో కుప్పతెప్పలుగా నోట్లకట్టలు

**భోపాల్, అక్టోబరు 10:** మధ్యప్రదేశ్‌లో ఓ రిటైర్డ్ ప్రభుత్వ అధికారి ఇంట్లో జరిగిన లోకాయుక్త దాడులు పెను సంచలనం సృష్టించాయి. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యూడి) రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ జి.పి.మెహ్రా నివాసాలు, ఇతర ఆస్తులపై గురువారం అధికారులు జరిపిన సోదాల్లో కుప్పలుతెప్పలుగా అక్రమాస్తులు బయటపడ్డాయి. నగదు, బంగారం మాత్రమే కాదు, ఏకంగా 17 టన్నుల తేనె నిల్వలను చూసి అధికారులు విస్తుపోయారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న పక్కా సమాచారంతో లోకాయుక్త డీఎస్పీ ర్యాంక్ అధికారుల నేతృత్వంలో బృందాలు ఏకకాలంలో భోపాల్, నర్మదాపురంలోని నాలుగు ప్రాంతాల్లో దాడులు ప్రారంభించారు. భోపాల్‌లోని మణిపురం కాలనీలో ఉన్న మెహ్రా నివాసంలో రూ.8.79 లక్షల నగదు, సుమారు రూ.50 లక్షల విలువైన ఆభరణాలు, రూ.56 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను గుర్తించారు. సమీపంలోని ఓపల్ రీజెన్సీ అపార్ట్‌మెంట్‌లోని మరో ఇంట్లో సోదాలు చేయగా, రూ.26 లక్షల నగదు, రూ.3.05 కోట్ల విలువైన 2.6 కిలోల బంగారం, 5.5 కిలోల వెండి లభించాయి. లభించిన నగదును లెక్కించేందుకు కౌంటింగ్ మెషీన్లను వినియోగించాల్సి వచ్చింది. అయితే, అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన విషయం నర్మదాపురం జిల్లా సోహాగ్‌పూర్‌లోని ఆయన ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసింది. అక్కడ అధికారులు ఏకంగా 17 టన్నుల తేనె నిల్వలను కనుగొన్నారు. అంతేకాకుండా, అదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న 32 కాటేజీలు, ఇప్పటికే పూర్తయిన ఏడు కాటేజీలు, ఆరు ట్రాక్టర్లు, చేపల పెంపకానికి ఓ చెరువు, గోశాల, ఒక గుడి కూడా ఉన్నట్లు గుర్తించారు. ఫోర్డ్ ఎండీవర్, స్కోడా స్లావియా, కియా సోనెట్, మారుతి సియాజ్ వంటి లగ్జరీ కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మెహ్రా బినామీ సంస్థగా భావిస్తున్న గోవింద్‌పురాలోని కేటీ ఇండస్ట్రీస్‌లోనూ సోదాలు జరిపి, రూ.1.25 లక్షల నగదుతో పాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మీద ఇప్పటివరకు రూ.36 లక్షలకు పైగా నగదు, 2.6 కిలోల బంగారం, 5.5 కిలోల వెండితో పాటు పలు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇన్స్యూరెన్స్ పత్రాలు, షేర్ డాక్యుమెంట్లను గుర్తించినట్లు లోకాయుక్త అధికారులు తెలిపారు. ఆస్తుల విలువ ఇంకా లెక్కిస్తున్నామని, దీని విలువ అనేక కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాలను ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయని, మెహ్రా ఆర్థిక లావాదేవీలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వివరించారు.

# ప్రభుత్వ స్కూళ్లలో అల్పాహారం

>> ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని ఉన్నాయి.. వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను తీసుకుంటున్నారు. స్కూల్స్‌లో నమోదైన విద్యార్థుల్లో ప్రతిరోజూ పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల శాతం ఎంత మేరకు ఉంటుందనే లెక్కలను సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా ప్రతిరోజూ ఎంత మందికి ఉదయం టిఫిన్‌ను అందించాల్సి వస్తుందని.. అందుకు ఎంత మేరకు ఖర్చు అవుతుందనే ప్రణాళికలను పాఠశాల విద్య శాఖ సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో 18,250 ప్రైమరీ స్కూల్స్, 3143 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 4704 ఉన్నత పాఠశాలలు(హైస్కూల్స్) కొనసాగుతున్నాయి.

మొత్తం 26,097 స్కూల్స్ కొనసాగుతుండగా వాటిల్లో 16.70 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రస్తుతం వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం అందిస్తోంది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు కేంద్రం తమ వాటా నిధులను ఇస్తున్నప్పటికీ మిగిలిన వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. అలాగే 9, 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి గవర్నమెంట్ స్కూల్స్‌కి వచ్చే విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్న భోజనం అందిస్తున్న నేపథ్యంలో ఉదయం టిఫిన్‌ను కూడా అందించాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉంది. ఇప్పటికే ఇందుకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయాన్ని ప్రస్తావించారు కూడా. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం టిఫిన్‌ను అందించడానికి పాఠశాల విద్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం అయ్యే ఖర్చులో కేంద్రం నుంచి వాటాను పిఎంశ్రీ పథకం ద్వారా అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ రాయనున్నట్టు తెలుస్తోంది. కేంద్రం నుంచి నిధులు వచ్చినా.. రాకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో జరిగిన ఎన్నికల కంటే ముందు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సిఎం అల్పాహారం పేరుతో పథకాన్ని ప్రారంభించాలని భావించింది. అక్టోబర్ 2023లో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించి కొన్ని స్కూల్స్‌లో ప్రారంభించింది. అప్పటి ముఖ్యమంత్రి, విద్యశాఖ మంత్రి, ఐటి శాఖ మంత్రి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రులు కొన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించారు కూడా. ఆ తరువాత ఎన్నికల కోడ్ రావడంతో ఈ పథకం పూర్తిగా అమలుకు నోచుకోకుండా ఆగిపోయింది.

# 14న రాష్ట్ర బంద్: బిసి సంఘాల పిలుపు


శుక్రవారం బిసిభవన్ వద్ద జరిగిన బిసి సంఘాల ప్రతినిధుల నుద్దేశించి మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్,అనంతుల రామమూర్తిగౌడ్ తదితరులు

>> ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తుందన్నారు. రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని రాజ్యాంగంలోని 243/ డి6 షెడ్యూల్ స్పష్టంగా ఉందని అన్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. బిసిలు ఎంత ఉన్నారో..తమకు అంత రిజర్వేషన్లు ఇవ్వాలినసందేనని డిమాండ్ చేశారు. బిసి బిల్లును పార్లమెంట్‌లోనూ పెట్టాలని పోరాడు తున్నామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. రిజర్వేషన్లపై బిసిలు గంపెడాశలు పెట్టుకున్నారని, ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, అంజి,అనంతుల రామమూర్తి గౌడ్, అల్లంపల్లి రామకోటి, టీ.రాజకుమార్, రాజు నేత, చెరుకు మణికంఠ, లింగయ్య యాదవ్, పగిలిన సతీష్, రాందేవ్ మోడీ, అంజనేయులు,రామనర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**'బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి'**

బిసిల 42 శాతం రిజర్వేషన్‌లపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈ నెల 14న జరిగే 'రాష్ట్ర వ్యాప్త బంద్' చరిత్రలో ఎన్నడు జరగని విధంగా బిసి లోకం చేపట్టాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహారదీక్షలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని, గ్రామాల్లో సైతం ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన 22 బిసి సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగించారు. చట్ట సభలలో రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతిరేకంగా కొనసాగుతుం దన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికలను ఆపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ నిర్ణయిం రాష్ట్రంలోని 56 శాతం బిసి ప్రజల హక్కులకు విఘాతం కలిగి స్తుందని, బిసిల ఆత్మగౌరవం దెబ్బతినడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి మాట్లాడుతూ దేశంలో బిసిలు బిచ్చగాళ్ళు కాదని, వాటా దారులని, కాని ప్రభుత్వం బిసిలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నదని ఆరోపించారు.

## వారం - వర్జ్యం

11-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
పంచమి సా.4.48
రోహిణి మ.3.24
వర్జ్యం : రా.8.36-10.05
దు.ఉ.6.00-7.34
శుభసమయం : ఉ.8.15-8.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేసుకుంటారు.

**మిథునం:** కొత్త కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగావకాశాలు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

**సింహం:** మీరు చేపట్టిన కార్యక్రమాలు సమర్థవంతంగా పూర్తి చేయగలుగుతారు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థికలాభాలు.

**తుల :** పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగులకు స్థానచలనం.

**ధనుస్సు:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**మకరం:** గృహోపకరణాలను, సౌందర్య సాధక సామాగ్రికి అధికంగా ఖర్చు చేస్తారు.

**కుంభం:** మనస్సు మారు మూలలోని ఆశ నెరవేరేటట్లు తోస్తుంది.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వివాహ యత్నాలు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్రంలో కరెంట్‌కు భారీ డిమాండ్

## వచ్చే ఏడేళ్లలో 58.71 శాతానికి పెరుగుదల, హైదరాబాద్‌దే అగ్రస్థానం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇంధన వినియోగం క్రమేపీ భారీగా పెరుగుతోంది. 2031-32 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణ ఇంధన వినియోగంలో 58.71 శాతానికి పైగా వృద్ధిని సాధించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) అంచనా వేసింది. ముఖ్యంగా ఎల్‌టి, హెచ్‌టి విద్యుత్ కనెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తోంది. మరోపక్క దేశంలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ ఉన్న ప్రధాన నగరాల జాబితాలో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని మొత్తం ఇంధన అవసరాల్లో హైదరాబాద్‌కు 30 శాతానికి పైగా ఉండటం విశేషం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల సామర్థ్యం, బహుళ పరిశ్రమల అభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ కనెక్షకు డిమాండ్ పెరిగింది. ఇందులో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ఎస్పీడిసిఎల్ పరిధిలో 15 శాతం, ఎన్పీడిసిఎల్ పరిధిలో 6 శాతం పెరుగుదల నమోదైంది. వీటి పరిధిలో 2021-22 సంవత్సరం నాటికి రాష్ట్రంలో మొత్తం 1.70 కోట్ల విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 1.21 కోట్ల గృహ విద్యుత్ కనెక్షన్లు, గృహేతర (వాణిజ్యం తదితర) కనెక్షన్లు 16.72 లక్షలు, పారిశ్రామిక రంగంలో 98,247 కనెక్షన్లు, వ్యవసాయానికి సంబంధించి 26.23 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. ఇదే 2022-23 సంవత్సరానికి అన్ని వర్గాల విద్యుత్ వినియోగదారులలో గణనీయమైన పెరుగుదల చోటు చేసుకుంది. దీంతో రాష్ట్రంలో మొత్తం విద్యుత్ వినియోగదారుల సంఖ్య దాదాపు 2,06,19,263 కనెక్షన్లకు పెరిగాయి. ఇందులో 1,23,36,341 గృహ విద్యుత్ కనెక్షన్లు, 17,25,414 వాణిజ్య, 1,02,763 కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అయితే 26,37,868కు పెరిగాయి. ఒక్క ఎస్పీడిసిఎల్ పరిధిలో ప్రతీ నెలా దాదాపు 37వేల చొప్పున ఏటా 4లక్షలకు పైగా కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరవుతున్నట్లు ఎస్పీడిసిఎల్ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ గృహ విద్యుత్ కనెక్షన్లతో పాటు, పరిశ్రమలకు హెచ్‌టి కనెక్షన్లు క్రమంగా పెరగడం విశేషం. 2020-22 సంవత్సరాల మధ్య విద్యుత్ కనెక్షన్లు ఏటా 7నుండి 8శాతం పెరగ్గా, 2022-23 సంవత్సరం నాటికి ఇది రెండింతలు పెరిగి 15శాతానికి చేరుకుంది. హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రాజెక్టుతో రాబోయే 5 నుండి 10 ఏళ్లలో 1000 మెగావాట్ల అదనపు డిమాండ్‌కు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కాగా గత కొన్నేళ్లుగా దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటిగా ఉంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ నగరం అంతటా వ్యాపించడంతో దేశ వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ ప్రొఫెషనల్స్ భారీగా తరలివస్తోంది. తద్వారా హైదరాబాద్‌లో విద్యుత్ డిమాండ్ పెరుగుదలకు దారి తీసింది. ఈనేపథ్యంలో దేశంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ ఉన్న ప్రధాననగరాల జాబితాలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉన్నట్లు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ తాజా నివేదిక వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4383 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తొలి స్థానంలో ఉండగా, 4479 మెగావాట్లతో చెన్నై రెండో స్థానంలో ఉంది. ఇక హైదరాబాద్ మహానగరం యొక్క ఇంధన అవసరాలు రాబోయే 6 ఏళ్లలో 6.6 శాతం చొప్పున సమ్మేళన వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) కలిగి ఉంటుందని అంచనా. దీని అవసరాన్ని 2024-25 సంవత్సరం నాటికి 30000 మిలియన్ యూనిట్ల కంటే ఎక్కువగా పెరుగుదల ఉండబోతోంది. వాస్తవానికి గత 6 ఏళ్లలో హైదరాబాద్‌కు ఇంధన అవసరాలు 12.9 శాతం మేర పెరిగాయని నివేదికలో వెల్లడించింది.

# నేడు కోయంబత్తూరుకు కెటిఆర్

## ప్రతిష్ఠాత్మక ఎఫ్ఎంఎఇ నేషనల్ స్టూడెంట్ మోటార్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శనివారం కోయంబత్తూర్‌కు వెళ్లనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్టాత్మక 10వ ఎఫ్ఎంఏఈ (ఎఫ్ఎంఏఈ) నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన శనివారం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టి ట్యూషన్స్‌లో జరగనుంది. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ పోటీలలో కేటీఆర్ పాల్గొనడం గర్వకారణంగా భావిస్తున్నారు. యువతలో ఆవిష్కరణా దృక్పథం, టెక్నాలజీ ప్రోత్సాహం, మోటార్ స్పోర్ట్స్ రంగంలో కొత్త ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుంది.

# ఉప్పల్ బిజెవైఎం నేత రెవల్లి రాజు ఆత్మహత్య

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఉప్పల్ బిజెవైఎం సీనియర్ నేత రెవల్లి రాజు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొంతకాలంగా కుటుంబ సమస్యలతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల కుటుంబంలో జరిగిన గొడవను సెల్ ఫోన్‌లో విడియోతీసి కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. తల్లిని కొడుతున్నట్లు చిత్రీకరించి ప్రధాని మోడీ ఫొటో జతచేసి సోషల్ మీడియాలో పెట్టారు. దీంతో ఆయన తీవ్రకలత చెంది గురువారం రాత్రి తాను చనిపోతున్నట్లు విడియో తీసి స్నేహితులకు పంపించారు. దీంతో బంధువులు ఉప్పల్ పిఎస్‌లో మిస్సింగ్ కేసు పెట్టారు.



రెవల్లి రాజు (ఫైల్)

బంధువులు స్నేహితులు పలు ప్రాంతాల్లో గాలిస్తుండగా శుక్రవారం ఉదయం బీబీ నగర్‌లోని చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభించినట్లు సమాచారం అందింది. అక్కడికివెళ్లి చూడగా మృతుడు రెవల్లి రాజుగా గుర్తించారు. రాజకీయ కక్షతోనే రెవల్లి రాజును కొందరు సోషల్ మీడియాలో తప్పుగా చిత్రీకరించారని బిజెపి నేతలు ఆందోళనకు దిగారు. మృతదేహంతో ఉప్పల్ పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహిస్తారని హెచ్చరించడంతో పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. బంధువులు, పార్టీ నేతలను పోలీసులు నచ్చచెప్పారు. కాగా దీనిపై పోలీసులు పలు కోణాల్లో విచారణ చేస్తున్నారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వాలీబాల్ కోచ్ వేధింపులు భరించలేక డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్ తార్నాక, అక్టోబరు 10, ప్రభాతవార్త:** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాగూడలో వాలీబాల్ కోచ్ వేధింపులకు ఓ విద్యార్థిని బలైంది.. వాలీబాల్ కోచ్ వేధింపులు తాళలేక డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తార్నాక రైల్వే డిగ్రీ కళా శాలలో సెకండ్ ఇయర్ విద్యార్థినిపై కోచ్ వేధింపులకు గురి చేశాడు. తనను ప్రేమిం చాలని మౌళిక అనే విద్యార్థిని లాలాగూడ రైల్వే క్వార్టర్స్‌లో నివాస ముంటు న్నారు. కాగా ఆమెను మాణిక్వరీనగర్‌కు చెందిన కోచ్ అంబాజీ వేధించాడు. దీంతో మనస్తా పానికి గురైన మౌళిక ఉరేసుకుంది. ప్రమోద్‌కుమార్, హారిత దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు అమ్మయిలు ఒక అబ్బాయి. ప్రమోద్ రైల్వే రిటైర్డ్ ఉద్యోగి కాగా ఆమె తల్లి గృహిణి. మృతురాలు మౌళిక రెండో సంతానం. తన చెల్లి ఆత్మహత్యపై అన్న చంద్రవర్ధన్ స్పందించాడు. 'కాలేజీలో కోచ్‌పై మాకు అనుమానం ఉందని మా సిస్టర్ ఫ్రెండ్స్ నాతో చెప్పారని తెలిపారు. కాలేజీ నుంచి తీసుకువచ్చి బయటకు వెళ్లేసరికి రెండు డోర్లు మూసుకొని ఫ్యాన్‌కి ఉరివేసుకుంది. చుట్టుపక్కల ఉన్న కాలనీ వాళ్లని పిలిచాను. తర్వాత లాలాగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. మౌళిక కాలేజీ మొత్తంలోనే చదువులో టాప్ స్టూడెంట్, క్లాసికల్ డాన్సర్, బెస్ట్ స్విమ్మర్ ఎలాంటి బైక్ అయినా చాలా ఈజీగా నడపగల ధైర్య వంతురాలు. అలాంటి అమ్మాయి ఆత్మహత్య ఎందుకు చేసుకుందనేది తెలియడంలేదని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మౌళిక స్నేహితురాళ్లు మాత్రం వాలీబాల్ కోచ్ ప్రేమపేరుతో తరచూ వేధించేవాడని చెప్పారు. ఆరునెలలుగా ఇబ్బంది పడుతున్నట్లుగా చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చేనేత కార్మికులకు రుణ మాఫీ చేయాలి

## మంత్రి తుమ్మలకు చేనేత కార్మిక సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మి కులకు చేస్తామన్న రుణ మాఫీ అమలయ్యేల చూడాలని తెలంగాణ చేనేత కార్మికం సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నేతలు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఋణమాఫీ అతి త్వరలో చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారని సంఘం నేతలు తెలిపారు. చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేయాలని, సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత భరోసా పథకం అమలు చేయాలని కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్‌లు కలిసి విజ్ఞప్తి చేశారు. చేనేత సహకార శాఖ కమిషనర్ శైలజా రామాయ్య ర్‌ని కలిసి వినతి పత్రం సమర్పిం చినట్టు నాయకులు తెలిపారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
O. A. No. 643 of 2025
BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Azmeera Suman Naik ....Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Mr. Azmeera Suman Naik, S/o. Azmeera Raju Naik, Aged about 31 years, Occ : Pvt. Employee, R/o. Plot No. 79, Lecturers Colony, Near Malsamma Temple Boduppal, Chengicherla, Medchal Malkajgiri - 500092. Also at : Mr. Azmeera Suman Naik, R/o. H.No. 1-40, Kothapalli, Kataram Bhupalapalli, Karimnagar - 505503 Also at : Mr. Azmeera Suman Naik C/o. Novartis Health Care Pvt. Ltd., Novartis Building Knowledge City, Hitech City, Raidurgam, Hyderabad - 500081.
....Defendant/s
Please take the summons in the above O.A. No. 643/2025 filed by the applicant for recovery of money of Rs.21,43,319.87 against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 19/11/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application, (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 19/11/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 08th of October, 2025.
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad.
O. A. No. 644 of 2025
BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Mohammed Aamer Hashmi ....Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Mr. Mohammed Aamer Hashmi, S/o. Md. Basheer Fahad, Aged about 45 years, Occ : Business, R/o. H.No. 16-1-27/C/46/102, Jaya Nagar Near Mahila Bhavan Park, Saidabad, Hyderabad - 500059. Also at : Mr. Mohammed Aamer Hashmi C/o. Innovinc Services Pvt. Ltd., Flat No. 202, 2nd Floor, LIC Colony Saidabad, Hyderabad - 500059.
....Defendant/s
Please take the summons in the above O.A. No. 644/2025 filed by the applicant for recovery of money of Rs.25,82,713.84 against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 19/11/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 19/11/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 08th of October, 2025.
(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons


# ఫిన్‌టెక్ ప్రపంచంలో నంబరు-3 భారత్!



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత ఫిన్‌టెక్ రంగం ప్రపంచ వేదికపై తన బలాన్ని చాటుకుంటోంది. స్టార్టప్‌లకు నిధుల సమీకరణలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో మన దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు ఏకంగా 1.6 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 13,300 కోట్లు నిధులను సమీకరించాయి. ప్రముఖ ప్రైవేట్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ 'ట్రాక్సన్' శుక్రవారం నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, ఈ ఏడాది తొలి దశ స్టార్టప్‌లకు నిధులు పెరగడం విశేషం. 2024లో ఇదే సమయానికి 555 మిలియన్ డాలర్లుగా ఉన్న పెట్టుబడులు, ఈ ఏడాది 598 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది వర్ధమాన కంపెనీలపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని పెంచుతోంది. చివరి దశ స్టార్టప్‌ల నిధులు మాత్రం 1.2 బిలియన్ డాలర్ల నుంచి 863 మిలియన్ డాలర్లకు తగ్గాయి. సీడ్‌స్టేజ్ ఫండింగ్ కూడా 129 మిలియన్ డాలర్లకు తగ్గింది. ఈ కాలంలో రెండు అతిపెద్ద ఫండింగ్ రౌండ్లు జరిగాయి.

గ్రో సంస్థ సిరీస్ నీ రౌండ్‌లో 202 మిలియన్ డాలర్లు, వీవర్ సర్వీసెస్ 170 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. ఇదే సమయంలో మొత్తం 23 కంపెనీల టేకోవర్లు జరిగాయి. వీటిలో రిజల్టిక్స్‌ను డిజినెక్స్ సంస్థ 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద ఒప్పందంగా నిలిచింది. అంతేకాకుండా, శేషాసాయి అనే సంస్థ ఐపీవోకి రాగా, కొత్తగా రెండు యూనికార్న్‌లు కూడా ఆవిర్భవించాయి. దేశంలో ఫిన్‌టెక్ పెట్టుబడులకు కర్ణాటక రాజధాని బెంగళూరు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. మొత్తం నిధులలో 52 శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, 22 శాతం వాటాతో ముంబై రెండో స్థానంలో నిలిచింది. ఈ నివేదికపై ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ మాట్లాడుతూ, నిధుల సమీకరణలో కొంత మందగమనం ఉన్నప్పటికీ భారత ఫిన్‌టెక్ రంగం ఎంతో పటిష్టంగా ఉంది. తొలి దశ స్టార్టప్‌లపై పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గలేదనడానికి కొత్త యూనికార్న్‌ల ఆవిర్భావమే నిదర్శనమని తెలిపారు.

బెంగళూరు, ముంబై వంటి నగరాలు ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం భారత స్టార్టప్ వ్యవస్థ పరిణతికి సంకేతం. భవిష్యత్తులో ఈ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరిగి, దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నామని ఆమె వివరించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచి మోడీకి గిఫ్ట్ ఇస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, భాగ్యనగరాన్ని వరల్డ్‌కే తలమానికంగా మారుస్తామని బీఆర్ఎస్ గతంలో చెప్పిందని.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు ఎందుకు పడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయని ఆక్షేపించారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లిం లకు శ్మశాన వాటికకు భూమి కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పరిధిలో గుళ్లు కూలగొడుతున్నారని, హిందూ దేవాలయాలని రేవంత్ ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీటు గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కానుకగా(గిఫ్ట్‌గా) బీజేపీ శ్రేణులు ఇవ్వాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. శనివారం నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లెవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని ఉద్ఘాటించారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి అత్యంత అనాగరిక చర్య

## ఇది రాజ్యాంగంపై జరిగిన దాడి

## ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై జరిగిన దాడి అత్యంత అనాగరికమైన చర్య అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంద కృష్ణ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందనేది ముమ్మాటికి వాస్తవమని, ఇది కేవలం వ్యక్తిగత దాడి మాత్రమే కాదని, దేశ న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం వల్లే దళితులు స్వేచ్ఛ, గౌరవాన్ని పొందారని, కాబట్టి భగవద్గీత, బైబిల్, ఖురాన్ కన్నా రాజ్యాంగమే మాకు ముఖ్యమన్నారు గవాయిపై జరిగిన దాడిని ఢిల్లీ పోలీసులు తక్షణమే సుమోటోగా స్వీకరించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. దాడి చేసిన వ్యక్తి బూటు విసిరివేయడాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. గవా య్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్ట నున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా ఈనెల 13న కలెక్టర్ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు, ఈనెల 17న అన్ని మండల కేంద్రాల్లో నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, ఈనెల 22న చలో హైదరాబాద్ (తెలంగాణ), 23న చలో అమరావతి (ఆంధ్రప్రదేశ్), 24న చలో చెన్నై (తమిళనాడు), 25న చలో బెంగళూరు (కర్ణాటక) పేరుతో భారీ నిరసన ర్యాలీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో రాజ్యాంగాన్ని గౌరవించేవారు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

### 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలి..

42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ తీసుకొని అఖిల పక్షాన్ని ఏర్పాటు చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయం ప్రధాన చర్చల్లోకి రావడానికి రేవంత్‌రెడ్డి కృషి ప్రధాన కారణమని ప్రశంసించారు. కావున ఆయనే మరింత చొరవ తీసుకొని, అన్ని పార్టీల అభిప్రాయం తీసుకొని న్యాయపరమైన చిక్కులు, చట్టపరమైన అవరోధాలు రాకుండా 42 శాతం రిజర్వేషన్లను సాధించడానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలని కోరారు. హైకోర్టు స్టే విధించడం పట్ల కొన్ని రాజకీయ పార్టీలు సంబరాలు చేసుకోవడం దురదృష్టకరం, ఇది మంచిది కాదని మంద కృష్ణ తెలిపారు.

# పెట్టుబడుల పేరిట వల.. రూ.7.88 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు


**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** పెట్టుబడుల పేరుతో వాట్సాప్ లింకులు పంపి ఓ వ్యక్తి నుంచి 7.88 కోట్ల రూపాయలను కాజేసిన సైబర్ నేరగాళ్ల ఉదంతమిది. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని కెపిహెచ్‌బి ప్రాంతానికి చెందిన నగల వ్యాపారిని సత్యనారాయణ, వైశాలి అనే ఇద్దరి న ంబర్ల నుంచి పెట్టుబడులంటూ వాట్సాప్ లింకు వచ్చింది. ఫినాల్టో ఇండస్ పేరుతో వున్న ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫాంలో స్టాక్ ట్రేడింగ్ పెట్టుబడులు పె డితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని ఆశచూపారు. ఈ సంస్థ భారత్‌తో పాటు బ్రిటన్‌లలో పెద్దగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తోందని నమ్మి ంచారు. ఈ కంపెనీ వెబ్‌సైట్‌ను చూడాలని కోరారు. దీనికి స్పందించిన బాధితుడు మొదట 45 వేల రూపాయలు పంపగా కొన్ని గంటల్లోనే 15 శాతం లాభాలు వచ్చాయని చూపారు. ఈ మొత్తాన్ని విత్ డ్రాకు ప్రయత్నించగా కేవలం 8600 రూపాయలను మాత్రమే వచ్చాయి.

మిగతా నగదు త్వరలోనే వస్తాయని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. ఈ సందర్భంగా వచ్చిన లింకులను బాధితుడు ఓపెన్ చేయగా మూడు బ్యాంకు ఖాతాల నుంచి 41 విడతలుగా 7.88 కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. అయితే దీని తరువాత లాభాలతో కలిపి 11 కోట్ల రూపాయలు వచ్చాయని సైబర్ నేరగాళ్లు నమ్మించగా అదంతా మోసమని తేలింది. దీంతో తాను మోసపో యానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. కాగా బాధితుడి బ్యాంకుల నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన నగదు దేశ వ్యాప్తంగా అనేక బ్యాంకుల్లో గల మ్యూల్ ఖాతాల ద్వారా సైబ ర్ నేరగాళ్లు మళ్లించినట్లు తేలింది. మ్యూల్ ఖాతాదారులను విచారించసాగారు.

# బిజెపి మండల అధ్యక్షుడు అడవిలో ఉరేసుకొని ఆత్మహత్య

## సూసైడ్‌నోట్‌లో కాంగ్రెస్ నాయకుల పేర్లు ప్రస్తావన

**వేమనపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకుల వేధింపులు తాళలేక వేమన పల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్(45) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నీల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం నీల్వాయి అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దసరానాడు జరిగిన గొడవలో చింతకింది కమల తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మధుకర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీంతో మనస్తాపానికి గురైన మధుకర్ నీల్వాయి అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారమందుకున్న చెన్నూరు రూరల్ సీఐ బన్సి లాల్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి ప్యాకెట్‌లో ఆత్మహత్య లేఖ లభ్యమైంది. తన మరణానికి కారణం మాజీ జడ్పీటిసి ఆర్. సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ గాలి మధు, చింతకింది కమల కారణమని రాశాడు. తనపై తప్పుడు కేసులు పెట్టించి, పరువు ప్రతిష్టను దెబ్బతీశారని, నా చావుకు కారణమయ్యారని రాశాడు. నేను ఎలాంటి తప్పు చేయలేదని, అగ్రవర్ణాల పాలకులకు బుద్ధి చెప్పండి అందులో రాశాడు. ఘటనాస్థలానికి చేరుకున్న బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠా యించి రాస్తారోకో చేయడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. సిఐ బాన్సి లాల్ నచ్చ చెప్ప డానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దాంతో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. బిజెపి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల హేమాజీ ఘటనాస్థలానికి చేరుకుని మృతుడు మధుకర్ కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ తరుపున డిమాండ్ చేశారు.



ఏట మధుకర్ (ఫైల్)



# నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా బోరేగాంకు వెళ్లారు. తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నిజామాబాద్ (గ్రామీణ) శాసనసభ్యుడు భూపతిరెడ్డితో పాటు వారి కుటుంబసభ్యులను ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పరామర్శించారు. నిజామాబాద్‌లో జరిగిన భూపతిరెడ్డి తల్లి లక్ష్మీనరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్‌అలీ షబ్బీర్, పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

# ఐదేళ్లలో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు

## ఉద్యాన వర్సిటీ ప్రణాళిక

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయాలని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యా లయం నిర్ణయించింది. అలాగే మరో 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయల పంటల విస్తీర్ణం పెంచనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రణాళికను రూపొందించింది. ప్రధానంగా పండల్ల తోటలు, కూరగాయల సాగుకు సంబంధించిన దిగుబడులు, ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో వివిధ ప్రతిపాదనలను చేసింది. సాగుకు రూ.921.40 కోట్లు, డ్రిప్ కోసం రూ.942.50 కోట్లు పెట్టుబడిగా కేటాయిస్తే, ఒక రూపాయికి నాలుగు రూపాయల లాభం పొందే అవకాశం ఉందని ప్రణాళిక పేరొంది.


**IN THE COURT OF HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT: HYDERABAD**
MA No. 87 OF 2025
IN
SA No. 60 OF 2019
BETWEEN:
Sri. Danthuri Naveen ...Petitioners/Applicants
And
Aadhar Housing Finance Ltd., Rep. by its authorized officer and others ...Respondents/Respondents
To: Respondents No. 1 to 3
1. Aadhar Housing Finance Ltd., Rep. by its authorized officer, Situated at Kukatpally Branch, 15-21-42/1/s-6&7, New Bus stop, Sai Vikram Towers, Hyderabad. ...Respondent/ Respondent No.1
2. S. Rajesh, R/o H. No. 1-38-3576, Indiramma Nagar, Rasoolpura, Secunderabad.
3. Smt. Pulamma, R/o H. No. 1-38-3576, Indiramma Nagar, Rasoolpura, Secunderabad. ...Respondents/Applicants
It is informed to you, that my client above named applicant filed the above MA No.87 of 2025 IN SA No. 60 of 2019 before the Hon'ble Debt's Recovery Tribunal-II, Hyderabad against you and the same was posted on 12-11-2025 and the Hon'ble Tribunal directed to serve the notice to you. This is for your information and notice for your appearance. If you do not appear on that day i.e., 12-11-2025 the matter will be decided on merits.
Hence this Notice
(By order of the Hon'ble Debts Recovery Tribunal-II, HYDERABAD)
D. RAGHAVULU
ADVOCATE
Place: Hyderabad Date: 07-10-2025



**విక్రయ బహిరంగ ప్రకటన-కం-ఇ-వేలం**
భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం
రుణాల రికవరీ ట్రిబ్యునల్-2-హైదరాబాద్ వద్ద
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్: 040-24756467
RP No.164 of 2023 తేది: 06.10.2025
1993, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టానికి రుణాల బకాయి యొక్క రికవరీతో చదువబడే 1961 ఆదాయపు పన్ను చట్టానికి రెండవ షెడ్యూల్ యొక్క నిబంధనలు 38, 52(2) క్రింద విక్రయ యొక్క బహిరంగ ప్రకటన
(CH 1): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మాసాబ్‌ట్యాంక్ హైదరాబాద్, తెలంగాణ దాని సీనియర్ మేనేజర్‌చే ప్రాతినిధ్యం. ...సర్టిఫికెట్ హోల్డర్
(CD 1): శ్రీమతి వేముగంటి శశికళ, యజమానురాలు, M/s స్విఫ్ట్ గేర్ ప్రొజెక్ట్స్ W/o V.L. నర్సింహారావు, 6-81/1, దూలపల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, తెలంగాణ-500055
(CD 2): వేముగంటి లక్ష్మీ నర్సింహారావు, 6-1-138/3, 3వ అంతస్తు, సుజాత అపార్ట్‌మెంట్స్, పద్మారావు నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500025. వద్ద కూడా: శ్రీ వేముగంటి లక్ష్మీ నర్సింహారావు S/o లేట్ సాంబశివరావు, ఇ.నం.20-440, రోడ్ నెం.21, సుబోధయనగర్, కిరణ్ థియేటర్ దగ్గర, వెస్ట్ వెంకటాపురం, అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ -500015. ...సర్టిఫికెట్ రుణగ్రస్తులు
ఇది ఇలా ఉండగా 1993 బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టానికి రుణాల బకాయి యొక్క రికవరీ యొక్క సెక్షన్ 19(22) క్రింద, రుణాల రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే RP నం.164/2023 తేదీ 19.06.2023 కలిగిన ఒక రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడింది.
ఇది ఇలా ఉండగా దిగువ సంతకందారులు, సర్టిఫికెట్ రుణగ్రస్తుల నుండి 1961 ఆదాయపు పన్ను చట్టానికి రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన చెప్పబడిన రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశిత ప్రకారం వడ్డీ, ధరలు వగైరాతో రూ.74,61,611/- (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల పదకొండు మాత్రమే) యొక్క రికవరీ కొరకు RP నం.164/2023 లో రికవరీ ప్రొసీడింగ్స్‌కు ఉపక్రమించారు.
ఇది ఇలా ఉండగా దిగువ సంతకందారులు రికవరీ సర్టిఫికెట్ యొక్క సంతృప్తిలో దీనికి అనుబంధ షెడ్యూల్‌లో పేర్కొనబడిన తనఖా/ఎటాచ్డ్ ఆస్తి యొక్క విక్రయానికి ఉత్తర్వు చేసారు.
ఇది ఇలా ఉండగా 26.11.2025న (విక్రయానికి నిర్ణయించబడిన తేదీ) నాటికి శ్రీమతి వేముగంటి శశికళ యజమానురాలు మరియు ఇతరుల నుండి (తక్కువ మొత్తం ఇప్పటికే రికవర్ ఏదైనా ఉంటే) గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, DRT వారిచే జారీ చేయబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం చెల్లించవలసిన వడ్డీ మరియు ధర ప్లస్ (డిక్రీ సొమ్ము) రూ.74,61,611/- (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల పదకొండు మాత్రమే) యొక్క సొమ్ము బకాయి మొత్తం ఉన్నది.
ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా పోస్ట్‌పోన్‌మెంట్ యొక్క ఎటువంటి ఉత్తర్వు లేనిపక్షంలో సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా 26.11.2025న అమ్మివేయబడుతుంది. మరియు బిడ్డింగ్, వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా సర్వీస్ ప్రొవైడర్ "M/s C1 India Pvt. Ltd", & కాంటాక్ట్ నంబర్: 9948182222, మెయిల్ ఐడి: support@bankeauction.com & telangana@c1india.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ చేపట్టబడుతుంది.
మరిన్ని ఎక్కువ వివరాలకు, షెడ్యూల్ ఆస్తి యొక్క తనిఖీ, టైటిల్ డీడ్స్ యొక్క కాపీల యొక్క పరిశీలనకు మరియు వేలం విక్రయం క్రింద ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే సంతృప్తి మరియు శ్రద్ధా ప్రయత్నానికి తాజా ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్‌కు CRV కృష్ణ కిషోర్, చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, #249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, S.R. నగర్, హైదరాబాద్, మొబైల్ నం.9987321173, Mail id: ubin0556009@unionbankofindia.bank వారిని సంప్రదించవచ్చును.
నిబంధనలు మరియు షరతులు
1) షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా స్థిరాస్తిని అమ్మడం జరుగుతుంది.
2) ఆస్తులను విక్రయించకూడని రిజర్వ్ ధర రూ.82,00,000/-
3) ఆస్తులను 26.11.2025న ఉదయం 11:00 నుండి ఉదయం 11:30 వరకు వేలానికి ఉంచుతారు.
4) ఈ అమ్మకానికి సంబంధించి ఎటువంటి విధి ఉన్న ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి అయినా, అమ్మిన ఆస్తిలో ఏదైనా బిడ్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయకూడదు, పొందకూడదు లేదా పొందేందుకు ప్రయత్నించకూడదు. అమ్మకం ఆదాయపు పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్‌లో మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962లో సూచించిన షరతులకు లోబడి ఉంటుంది, దాని కింద తయారు చేయబడిన నియమాలు.
5) విక్రయ ప్రొసీడింగ్స్ ఇ-వేలంలో పాల్గొనటానికి వారి బిడ్స్ దాఖలుకు ముందే వేలం అమ్మకాల నిబంధనలు, షరతులు, విధానం మరియు దరఖాస్తు ఫారమ్ మొదలైన వాటి గురించి వివరణాత్మక సమాచారం కోసం బిడ్డర్లు https://www.bankeauctions.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.
6) జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలను దిగువ సంతకం చేసిన వ్యక్తికి సాధ్యమైనంత వరకు తెలియజేయబడింది, కానీ ఈ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పుడు ప్రకటన లేదా లోపానికి దిగువ సంతకం చేసిన వ్యక్తి బాధ్యత వహించడు.
7) అత్యధిక బిడ్డర్ ఎల్లప్పుడూ చట్టబద్ధంగా బిడ్ చేయడానికి అర్హత కలిగి ఉన్నాడని మరియు అతను బిడ్ మొత్తం రిజర్వ్ ధర కంటే తక్కువ కాదని నిర్ధారించినట్లయితే ఆస్తిని కొనుగోలు చేసిన వ్యక్తిగా ప్రకటించబడతారు. ఆఫర్ చేసిన ధర స్పష్టంగా సరిపోని విధంగా కనిపించినప్పుడు అత్యధిక బిడ్‌ను అంగీకరించడాన్ని తిరస్కరించడం దిగువ సంతకం చేసిన వ్యక్తి యొక్క అభీష్టానుసారం ఉంటుంది.
8) 10% రిజర్వ్ ధర వరకు EMD డిపాజిట్ చేయబడుతుంది. బిడ్డర్ ద్వారా 24.11.2025 నాటికి RTGS/NEFT/నిధుల ద్వారా ఖాతా నంబర్ 560001980050000 క్రెడిట్‌కు బదిలీ చేయండి ఖాతా పేరు: ఇన్‌వర్డ్ RTGS మరియు IFSC కోడ్: UBIN0556009 లేదా "రిజిస్ట్రార్", DRT-2, హైదరాబాద్‌కు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా.
9) విజయవంతమైన బిడ్డర్ పైన పేర్కొన్న పేరా 8లో పేర్కొన్న వివరాల ప్రకారం మరుసటి రోజు అంటే మధ్యాహ్నం 3.00 గంటలలోపు చెప్పబడిన ఖాతాలో నాక్ డౌన్ అయిన తర్వాత 10% EMD సర్దుబాటు చేసిన తర్వాత కొనుగోలు పరిగణనలో 25% చెల్లించాలి. మరుసటి రోజు సెలవుదినం లేదా ఆదివారం అయితే, తదుపరి పని దినం. కొనుగోలు పరిగణన యొక్క మిగిలిన 75% వేలం తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి.
10) పైన పేర్కొన్న వాటికి అదనంగా, కొనుగోలుదారు పౌండేజ్ రుసుమును కూడా రిజిస్ట్రార్, DRT-2 హైదరాబాద్‌లో 2% జమ చేయాలి. రూ. 1000/- వరకు మరియు పైన పేర్కొన్న రూ.1000/- మొత్తంలో పై 1% మొత్తాన్ని "రిజిస్ట్రార్ DRT-2 హైదరాబాద్" పేరుతో DD ద్వారా చెల్లించాలి.
11) నిర్దేశిత వ్యవధిలోపు చెల్లింపు డిఫాల్ట్ అయితే, అమ్మకపు ఖర్చులను భరించిన తర్వాత, డిపాజిట్‌ను ప్రభుత్వానికి జప్తు చేయవచ్చు మరియు డిఫాల్ట్ చేసిన కొనుగోలుదారు ఆస్తికి లేదా దానిని తరువాత విక్రయించే మొత్తంలో ఏదైనా భాగానికి సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను జప్తు చేయాలి. అమ్మకానికి సంబంధించిన తాజా ప్రకటన జారీ చేసిన తర్వాత ఆస్తిని తిరిగి అమ్మాలి.
12) ఆస్తి కోసం బిడ్డింగ్ చేసే కొనుగోలుదారు అమలులో ఉన్న వర్తించే చట్టాలకు కట్టుబడి ఉండేలా చూసుకోవాలి. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఎక్కడ ఉందో అలాగే" షరతుపై విక్రయిస్తున్నారు. బిడ్డర్లు ఆస్తికి సంబంధించి యాజమాన్యం, భారాలు, ఛార్జీలు లేదా పన్నులు వంటి చట్టబద్ధమైన బకాయిల గురించి వారి స్వంత విచారణలు చేసుకోవాలి. ఇది ఉండాలి బిడ్డర్లు బిడ్లు సమర్పించే ముందు తమ స్వంత శ్రద్ధ వహించాలని భావించబడుతుంది.
13) ఆస్తిని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా & ఉన్నది ఉన్నట్లుగా" అనే ప్రాతిపదికన విక్రయిస్తున్నారు.
14) ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు కింద సంతకం చేసిన వ్యక్తికి ఉంది. ఏ కారణం చూపకుండా ఏ సమయంలోనైనా అసమంజసమైనది లేదా వేలాన్ని వాయిదా వేసే హక్కు ఉంది.
ఆస్తి యొక్క ప్రత్యేక వివరాలు - సేల్ డీడ్ నం.4526/2012, తేదీ: 28.09.2012
ఐటమ్-1: రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), మల్కాజ్‌గిరి మండలం, అల్వాల్ సర్కిల్, G.H.M.C క్రింద అల్వాల్, దమ్మాయిగూడ గ్రామం వద్ద ఉన్న 111.00 చదరపు గజాలు లేదా 92.79 చదరపు మీటర్లు కొలత సర్వే నం.22లో పార్ట్ ప్లాట్ నం.17పై, నం.6-48/17 పార్ట్ కలిగి ఉన్న నివాస ఇల్లు మొత్తం అదంతా. సరిహద్దులవి: ఉత్తరం: ప్లాట్ నెం.14 పైన ఇల్లు, దక్షిణం: 20'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.17 యొక్క పార్ట్, పడమర: ప్లాట్ నెం.18పై ఇల్లు.
వేలం యొక్క వివరాలు

| వేలం యొక్క తేదీ | బిడ్ దాఖలు యొక్క చివరి తేదీ | వేలం యొక్క సమయం | రిజర్వు ధర (రూ.లలో) | 10% బయానా మొత్తం (రూ.లలో) | బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|---|---|
| 26.11.2025 | 24.11.2025 | ఉ.11.00 నుండి ఉ.11.30 | 82,00,000/- | 8,20,000/- | 1,00,000/- |

ఈ 06వ అక్టోబర్ 2025 యొక్క రోజున ఈ ట్రిబ్యునల్ యొక్క నా స్వహస్త మరియు సీల్ క్రింద ఇవ్వబడింది.
సం/- (ప్రశాంత్ కంర్కానియా)
రికవరీ ఆఫీసర్, రుణ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001

వార్త

ఏదైనా తీసుకోవడంలో గొప్ప ఏముంది, ఇవ్వడంలోనే గొప్పతనం అంతా ఉంది.

-బార్లెన్

# వీస్తున్న శాంతి పవనాలు !

ఏ మయితేనేం గాజాలో శాంతికపోతాలు ఎగురనున్నాయి. ఎన్నో సంక్షుభిత సమయాలను ఎదుర్కొన్న గాజా ప్రజలకు ఊపిరిపీల్చుకునే సమయం చిక్కింది. గాజా,ఇజ్రాయెల్‌ల మధ్య సయోధ్య కోసం శ్వేతసౌధాధినేత డొనాల్డ్‌ట్రంప్ 20 సూత్రాల శాంతి ప్రణాళిక ప్రవచించారు. ట్రంప్ చెప్పారంటే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుఅయినా హమాస్ సంస్థ అయినా చెప్పినట్లు వినాల్సిందే. కాస్త అటూ ఇటూ నసుగుడు కార్యక్రమం ఉన్నా అదే ఫైనల్. అన్నీ అనుకున్నట్లు శాంతియుత మార్గంలో జరిగితే 'పాలస్తీనా' సమస్య ఓ కొలిక్కి వచ్చినట్లే. ఆ దేశాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించే అవకాశం లేకపోలేదు. ఇక ఇక్కడ సమస్య అంతా ఏది ముందు ఏది తర్వాత అనే అంశాల చిక్కుముడి కూడా వీడాలి. ఒకవేళ తన మాట పెడచెవిన పెడితే హమాస్ ఇక నిద్రలేని రాత్రుళ్లు చూడాల్సిందే. 'నరకం' చూపిస్తామని ట్రంప్ ఏకపక్షంగానే హమాస్‌ను హెచ్చరించడంతో చివరాఖరి ప్రయత్నంలో హమాస్ దిగివచ్చింది. ట్రంప్ జోక్యం చేసుకున్న సమయంలోనూ ఆ తర్వాత గాజాపై ఇజ్రాయెల్ దుర్మార్గపు దాడులకు తెగపడింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 31 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. నెటి జరిమ్ కారిడార్ వద్ద ఆహార పంపిణీ కేంద్రానికి చేరుకున్న 17 మందిపై ఇజ్రాయెల్ దాడులు చేసి చంపేసింది. గాజా విషయంలో ట్రంప్ ఒత్తిడి కారణంగానే హమాస్ లొంగినట్లయింది. ఈ అక్టోబరు 7నాటికి రెండేళ్లు నిండిన గాజా–ఇజ్రాయెల్ యుద్ధానికి ఎలాగైనా ముగింపు పలకాలన్న అంశం మంచిదే అయినా ట్రంప్ ప్రతిపాదనలు తొలుత పాలస్తీనా ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయి. అది శాంతి ప్రణాళిక కాదు. కేవలం లొంగుబాటుకు ఎత్తుగడలేనని భావించారు. పాలస్తీనాకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించేందుకు నెతాన్యాహు ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించరని వారి సంపూర్ణ విశ్వాసం. కాగా ఈ ప్రతిపాదనలను ఈజిప్ట్, జోర్డాన్, ఇండోనేషియా, పాకిస్థాన్, తుర్కియే, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, చైనా, రష్యా, భారత్‌తోపాటు యూరప్ దేశాలు కూడా సమర్థించాయి. హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులు ఇకపై ఆపివేసేందుకు నెతాన్యాహు, సహకరిస్తారని స్పష్టంగా చెప్పడంతో హమాస్ తన వద్దనున్న బందీలందరినీ విడుదల చేసేందుకు ఒప్పుకుంది. గాజాలో అధికారాన్ని స్వతంత్ర పాలస్తీనా గ్రూపులకు అప్పగించే విషయంలో కూడా సానుకూలంగా స్పందించింది. కాగా హమాస్ ప్రకటనలో 'ఆయుధాల అప్పగింత' అంశం పేర్కొనలేదు. అలాగే గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించినట్లు లేదు. అంటే ఇన్నాళ్లూ ఉప్పునిప్పులా ఉన్న రెండు వర్గాల మధ్య ఇలాంటి అనుమానాలు తలెత్తకతప్పదు. కాల్పుల విరమణ, బందీల విడుదల ప్రధాన లక్ష్యంగా గాజా యుద్ధ పరిసమాప్తి కోసం హమాస్, ఇజ్రాయెల్ మధ్య చర్చలు జరిగాయి. ఒకపక్క ట్రంప్ శాంతి ప్రతిపాదనలు, ఉభయ పక్షాల మధ్యవర్తిత్వం వంటి ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలోనూ ఇజ్రాయెల్ గాజా మీద దాడులుఆపలేదు. ఈ సందర్భంగా ఈ వారంలో కనీసం 65మంది పాలస్తీనియన్లు హతమయ్యారు. వారి మృతికి నిరసనగా తుర్కియేలోని అంకారా, ఇస్తాంబుల్,నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లోనూ భారీస్థాయిలో ప్రదర్శనలు జరిగాయి. ఒకానొకప్పుడు గాజా సర్వనాశనానికి అమెరికాయే ఆయుధ సంపత్తినందించింది. ఇప్పుడదే సందర్భంలో శాంతి సందేశాలు శాంతిప్రణాళికలు రూపొందిస్తున్న ట్రంప్‌లో తానొక శాంతి పరిరక్షకుడన్న కీర్తి సాధించుకోవాలన్న తపన కనపడుతోంది. నిజానికి అమెరికా అండలేకుంటే 'గాజా'పై ఇజ్రాయెల్ తలపడేదే కాదు. కానీ ఇప్పుడు మరోలా అయితే అది సంధికోసమే కనుక స్వాగతించాల్సిందే. గాజా యుద్ధంలో ఇంతవరకు 67వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ యుద్ధకాంక్షకు బలైపోయారు. దాదాపు 1.70 లక్షల మంది క్షతగాత్రులుగా మిగిలారు. యుద్ధ విమానాల ధాటికి గాజాలో ఇళ్ల భవన నిర్మాణాలు దెబ్బతిన్నాయి. 20 లక్షల మంది నిర్వాసితులయ్యారు. గాజాలో ఆకలి దప్పులతో అలమటిస్తున్న బాధితులకు ఏ 'మాగ్నాకార్టా'లు గ్యారంటీలు ఇవ్వలేకపోయాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధమేఘాలు పటాపంచలౌతాయి. ఒకవేళ ఇప్పటికిప్పుడు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా ప్రకటించినా దాని పునర్నిర్మాణానికి ఖర్చెంతో ఎవరూ లెక్క కట్టలేదు. ఇవన్నీ బేరీజు చేసుకునే కాబోలు ఒకరిపై ఒకరు ఆగ్రహావేశాలు వ్యక్తం చేసుకునే రెండు దేశాలు ఇప్పుడు శాంతి మంత్రం పఠిస్తున్నాయి. శాంతిఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈజిప్టులోని షార్మ్‌ఎల్. షేక్ బీచ్ రిసార్టులో ముఖాముఖీ చర్చలు ఫలప్రదమయ్యాయి. వీరిరువురూ ఒప్పందం సంతకాలైన విషయాన్ని ట్రంప్ తన సోషల్‌మీడియా 'ట్రూత్'లో వెల్లడించారు. దీర్ఘకాలిక శాంతి సాధించే క్రమంలో ఇది తొలి అడుగని ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్‌కిది దౌత్యపరమైన విజయమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. ఈ ఒప్పందంలో పాలుపంచుకున్న వారిని భారత ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు. తాను 'శాంతి' చేకూర్చిన ఎనిమిదో యుద్ధ విరమణ ఒప్పందమని ట్రంప్ స్పష్టం చేశారు. ఆయన దృష్టి మాత్రం నోబెల్ బహుమతి మీదనే ఉందనుటలో సందేహంలేదు. ఈసారి కాకుండా వచ్చే ఏడాదైనా వస్తుందన్న ఆశాభావంతో ఉన్నారు. పరస్పర బందీల విడుదల, గాజాకు మానవతా సాయం అందించే విషయంలో ఎలాంటి తకరారుకు ఆస్కారమివ్వకుండా సహకరించుకోగలిగితే ఆయా దేశాలు సుభిక్షంగా వర్ధిల్లుతాయి.

# విద్యాదీపాలను ఆర్పుతున్నదెవరు?

**ప్రధానంగా తలతాకట్టు పెట్టి,కడుపు కట్టుకొని, అప్పో సొప్పో చేసి లక్షలాదిరూపాయలు తల్లిదండ్రులు తమభవిష్యత్‌కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులు అన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనస్సు కెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఈ విషయం కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థ మైనా యజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థల్లో ప్రవేశం దొరికినా అక్కడ బోధనా పరిస్థితులు, విధానాలలో ఇమడలేకపోతున్నారు. ఈ చావులకు ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి.**

దామెర్ల సాయిబాబ

మే ధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నాయి. కని,పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో కోలుకోలేని విషాదాన్ని నింపుతూ కనుమరగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు పైకి కన్పిస్తున్నా విద్యావిధానం, ఒత్తిడిని తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఈ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యం పాలై తనువు చాలిస్తుంటే మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా పాలకులకు తెలియందికాదు. ఈ చావులను ఆపేందుకు ప్రభుత్వాలు కూడా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ విషయంలో స్వయంగా స్పందించి ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో వివరిస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాసారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని విశ్లేషించారు. ఇలా ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఇవి యేడాదియేడాదికి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం కారణంగా జరుగుతున్న రైతులు, రైతుకూలీల బలవన్మరణాల కంటే ఈ భావిభారత పౌరుల మరణాలే అధికంగా ఉండడం అందరిని కలచివేస్తున్నది. తాజాగా జాతీయ నేర గణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి విడుదల చేసిన లెక్కల ప్రకారమే దేశంలో 2023లో దేశవ్యాప్తంగా పదమూడువేల ఎనిమిదివందల తొంభైరెండు మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడగా ఇందులో బాలురు ఏడువేల మూడువందల ముప్పై మంది, బాలికలు ఆరువేల ఐదువందల యాభైతొమ్మిది, మరో ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇది రైతులు, రైతుకూలీల ఆత్మహత్యల కంటే దాదాపు 29 శాతం అధికంగా ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.రైతుల ఆత్మహత్యలు పదిహేడు రాష్ట్రాల్లో, ఐదు కేంద్రపాలిత ప్రాంతాలకే పరిమితం కాగా, విద్యార్థుల మరణాలు దేశమంతా విస్తరించాయి. మరొకపక్క పాలకులు తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఎంతో కొంతమేరకు రైతుల ఆత్మహత్యలు తగ్గుముఖం పడుతుంటే విద్యార్థుల ఆత్మహత్యలు మాత్రంగణనీయంగా పెరిగిపోతున్నాయి. 2017-2023 వరకు ఏడేళ్ల కాలంలో తొమ్మిదివేల తొమ్మిదివందల ఐదు నుంచి పదమూడువేల ఎనిమిది వందల తొంభైరెండుకు పెరిగింది. ఇలా యేడాది యేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. ఇవి ప్రభుత్వ అధికార లెక్కలు మాత్రమే. ప్రభుత్వ దృష్టికి రాకుండా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు చాలా ఉన్నాయి. అవి వెలుగుచూడకపోవడానికి కారణాలెన్నో ఉన్నాయి. శిక్షణా సంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటాదాదాపు రెండులక్షల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతి యేడాది పదుల సంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. విద్యా


ఒక్క మాట

ర్థులు భవనాలపై నుంచి దూకి ఆత్మహత్యలు చేసుకోకుండా భవనాల చుట్టూ ఇనుప వలలు కట్టడం, బందోబస్తు ఏర్పాటు చేయడం ఒకవేళ దూకినా కిందపడి దెబ్బలుతగలకుండా వలలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారే తప్ప మూలాల్లోకి వెళ్లడం లేదు. ఈ యేడాది ఇప్పటికే అక్కడ ఇరవైమందికిపైగా ఆత్మహత్యలు చేసుకున్నట్లు అనధికార వార్తలు చెబుతున్నాయి. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థుల్లో కూడా కొందరు ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు.దేశంలో 2018–23 వరకు ఐఐటిలోచదువుతున్న మెరికల్లాంటి ముప్పైమూడు మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎందుకు జరుగుతున్నది? ఈ మారణహోమం ఆగదా? ఆపలేరా? అనే ప్రశ్నలకు జవాబు దొరకడం లేదు. విద్యావిధానంలో ఉన్న లోపాల వల్లనే జరుగుతున్నాయనేది కొందరు విద్యారంగ నిపుణల వాదన. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అలవంబించేవారు నలంద, తక్షశిల తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేవారు. అప్పటి తరగతి గదుల్లో తక్కువగా బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. మారుతున్న కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆత్రుత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగామారింది. అందుకోసం తల్లిదండ్రుల త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే కడుపుచేతపట్టుకొని పుట్టి పెరిగిన ఊరును, ఇంటిని వదిలి పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్న, చితక ఉపాధితో అర్థాకలితో జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే తాము కోరుకున్న విద్యాలయాల్లో కావాల్సిన కోర్సుల్లో సీటు దొరుకుతుందన్న ప్రచారం పెరిగిపోయింది. మరొకపక్క ఇంజినీరింగ్,ఐఐటి, మెడిసిన్ వంటి ఉన్నత విద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేకవిదేశాల్లో జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి సుస్థిరత సుఖాన్నిపొందాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది.ఇంటర్ విద్య ఐదులక్షల నుండి పదిహేను లక్షల వరకు కూడా చెల్లించేవారు ఉన్నారు. తమ కాలేజీల్లో చదివినవారికి ర్యాంకులు, సీట్లువస్తాయనే భ్రమలు కల్పిస్తున్నారు. తమ కాలేజీల్లో మొత్తం ఎంత మంది చదివితే ఎందరికి ఉన్నత ర్యాంకులు వస్తాయో చెప్పరు. మంచిర్యాంకులు వచ్చినవారి ఫొటోలు మాత్రమే ప్రకటిస్తారు. ఇకపిల్లల పైపడుతున్న ఒత్తిడి అంతాఇంతా కాదు. ఆటపాటలు లేవు. ఆటస్థలాలే కనుమరుగైపోయాయి. మరోధ్యాస, వ్యాపకానికి అవకాశంలేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. ఆ మానసిక ఒత్తిడి తట్టుకోలేక అశాంతిని భరించలేక ఇటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదువులు అర్థంకాక తమలో తాము నలిగినలిగి విపరీతమైన టెన్షన్‌కుగురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడవలసి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి తనువులు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టు పెట్టి,కడుపు కట్టుకొని, అప్పోసొప్పో చేసి లక్షలాదిరూపాయలు తల్లిదండ్రులు తమభవిష్యత్‌కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులు అన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనస్సు కెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకుగురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఈ విషయం కొందరు అధ్యాపకులకు కొన్ని సందర్భాల్లో అర్థమైనా యజమాన్యాల వ్యాపార కాంక్షకు వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపెట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థల్లో ప్రవేశం దొరికినా అక్కడ బోధనా పరిస్థితులు, విధానాలలో ఇమడలేకపోతున్నారు. ఈ చావులకు ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధాన రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న యువతీయువకులను దేశం కోల్పోతుంది. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు. ●



ఇతరులు తినేందుకు బతుకుతారు, కానీ నేను బతికేందుకు మాత్రమే తింటాను.

సోక్రటీస్



ఇతరుల్ని కష్టపెడుతూ నువ్వు కష్టపడకపోవచ్చు. కానీ సంతోష పెట్టేటప్పుడు మాత్రం నువ్వు తప్పక సంతోషంగా ఉంటావు.

సిసిరో

# పోషకాహారాన్ని అందరికి అందివ్వాలి

వి. వరదరాజు

ఇం డియా రోజుకు 58కోట్ల లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తోంది. పాలఉత్పత్తిలో మొదటి స్థానం మనదే. ప్రజలందరికి పోషకాహార అవసరం తీర్చే స్థాయికి చేరాం. ఇదొక శుభ పరిణామం. ఉత్పత్తిలో ముందు వున్నాం. కానీ వినియోగ వ్యత్యాసాలు అపరిమితం.అందరికి, ముఖ్యంగా పోషకాహార లేమితో బాధపడుతున్న వారికి పాలు అందేలా పంపిణీపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తే ఆరోగ్య భారతిగా అవతరిస్తుంది. ఆ కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలి. పాలల్లో మాంసకృత్తులు, కాల్షియం,పిండి పదార్థాలు, విటమిన్ ఏ, బి12 వంటి పలు పోషకాలు వున్నాయి. అందుకే వీటిని సంపూర్ణ ఆహారం అన్నారు ఆరోగ్య నిపుణులు. ఇవి పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లల్లో పెరుగుదల మందగింపు, వయసుకు తగ్గ పొడవు బరువు పెరగకపోవడం వంటి పోషకాహార లోపాలు పాలు సరిచేయగలవని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ సగటు పాల ఉత్పత్తి 322 గ్రాములుంటే, దేశంలో వాటి సగటు లభ్యత 459 గ్రాములుగా వుంది. సగటు పాల లభ్యత కంటే మూడు, నాలుగు రేట్లు అధికంగా ధనికులు వాడుతున్నారని జాతీయ శాంపిల్ సర్వే లెక్కించింది.పేదల వినియోగం కూడా పెరిగింది. కానీ పేదల్లో అత్యంత బీదలైన 30 శాతం మంది జాతీయ పాల ఉత్పత్తిలో కేవలం18శాతం మాత్రమే వాడుతున్నారని గృహ వినియోగ సర్వే పేర్కొన్నది. సర్వే ఇంటి వాడకం గూర్చి మాత్రమే తెలియజేస్తుంది. వ్యాపార వినియోగం లెక్కింపు కూడా అవసరం. హోటళ్లు, బేకరీలు,మిఠాయి దుకాణాలు, భారీఆహార పరిశ్రమలు పాలతో అనేక తినే, త్రాగే పదార్థాలు తయారు చేస్తున్నాయి. అమ్మకం చేస్తున్నాయి. వీటి వినియోగంలో కూడా పట్టణ ప్రజలే ముందుండడం సహజమే కదా! ప్రాంతానికి ప్రాంతానికి పాల వాడకంలో అంతరాలు వున్నాయి. కొన్ని సామాజిక వర్గాల వినియోగం చాలా తక్కువగావుంది. గ్రామీణ పట్టణాల మధ్య కూడా వినియోగ తేడాలున్నాయి. పల్లెల్లో పాల ఉత్పత్తి ఎక్కువ వున్నా, అక్కడి వినియోగం తక్కువ. సగటు వినియోగం గమనిస్తే పట్టణ వాసులు గ్రామీణుల కంటే 30 శాతం ఎక్కువగా తీసుకొంటున్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో రకమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. పాల వినియోగ గృహ సర్వే ఈ విషయం రూఢి కవించింది. పోషకాహార లోప నివారణకు జాతీయ పోషకాహార సంస్థ సూచనను గమనంలోకి తీసుకోవాలి. పెద్దగా కష్టం చేయని వ్యక్తికి రోజుకు పావు లీటర్ పాలు సిఫారసు చేసింది. ఈ సిఫారసు ప్రకారం ప్రతి కుటుంబం పాలు వినియోగించాలంటే 70శాతం కుటుంబాలు పాలకోసం వారి ఆదాయంలో 10నుండి 30 శాతం వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని అంచనా. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు, ముసలివారికి పాలు చాలా అవసరం. పాలరేటు, లభ్యతలు, సరఫరా లేమిలు, అవగాహనా లోపాల వలన అవసరమైన వారికి అందకుండాపోతున్నాయి. అందరికి అందేలా పంపిణీ విధానం రూపొందించాలి. ప్రధానమంత్రి పోషణ కార్యక్ర మాన్ని బలోపేతం చేయాలి. గుజరాత్, హర్యానా, కర్ణాటక, తెలంగాణలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలపొడి పిల్లలకు అందిస్తున్నాయి. ఇది ఒక కుటుంబ పోషకాహార అవసరానికి చాలవు. ఒక కుటుంబానికి ఇచ్చే పాలపొడిని ప్రభుత్వం పెంచి ఇవ్వాలి. చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలు ఆర్థికవనరులు లేక కుటుంబం పోషకాహార పంపిణీని నిలిపివేసాయి. ఈ కార్యక్రమం కోసం ఫండ్స్ కేటాయిస్తే మంచి ఫలితాలొస్తాయి. ప్రభుత్వాలు ఆర్థిక వనరుల సమీకరణకోసం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి. దేశంలో వందలాది కో ఆపరేటివ్ పాలసంఘాలు పనిచేస్తున్నాయి. ఆయాప్రాంత లబ్ధిదారులకు కూపన్లు లేదా మంత్లీ కార్డులు అందించి నేరుగా కోపరేటివ్ సంఘాలకు పంపిణీ అప్పగించినా పంపిణీ ఖర్చులు తగ్గుతాయి. ఆ కోఆపరేటివ్స్ ఆదాయం కూడా పెరుగుతుంది. ●

# ప్రజావాక్కు



## స్కూల్ యాజమాన్యాల బకాయిల భారం

రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంలో ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు స్కూల్ యాజమాన్యాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా ఈ పథకంలో ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో అనేక స్కూళ్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యాజమాన్యాలు విద్యార్థుల ఫీజులు, పాఠ్యపుస్తకాలు, సిబ్బంది వేతనాలు వంటి ఖర్చులను ముందుగానే భరించగా, ప్రభుత్వం నుండి వచ్చే చెల్లింపులు ఆలస్యమవడం వల్ల నిర్వహణ కష్టతరం అయింది. కొన్ని స్కూళ్లు రుణాలు తీసుకుని వ్యవహరిస్తుండగా, మరికొన్ని పాఠశాలలు పథకం కింద కొత్త అడ్మిషన్లు తగ్గిస్తున్నాయి.ప్రభుత్వం త్వరగా బకాయిలను చెల్లించి, పథకాన్ని సజావుగా కొనసాగించాల్సిన అవసరం ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## శిథిలావస్థలో విద్యా వనరుల కేంద్రాలు

రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలోని మండలాలలో మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. నిత్యం మండల విద్యావనముల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యా వనరుల కేంద్రాలు ఎప్పుడుకూలిపోతుందో అనేటువంటి ఆందోళనలమధ్యమండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలలకు సరఫరాఅయ్యే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు ఇతర సామాగ్రి ఈ మండల విద్యా వనరుల కేంద్రంలోనే నిలువ చేస్తారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## బదలీ ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025 జూన్ నెలలో జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొంది రిలీవర్ లేక రిలీవ్ కాని ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు. డిఎస్సీ నియామకాలు చేసేటపుడు డిఎస్సి టీచర్లు మరియు ప్రత్యామ్నాయంగా అకడమిక్ ఇన్స్‌ట్రక్టర్ల నియామకం ద్వారా ఖాళీలను భర్తీ చేసి బదిలీ పొందిన వారందరిని రిలీవ్ చేస్తామని ప్రభుత్వం తెలియజేసింది. ప్రస్తుతం డిఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి అక్టోబర్ 13 నుంచి విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. డీఎస్సీ 2025 నియామకాలు పూర్తి కావస్తోంది. అంతర్ జిల్లా బదిలీలు పూర్తయ్యాయి, వారు కూడా కొత్త స్థానాల్లో చేరారు. కానీ 2025 ఉపాధ్యాయ ఉపాధ్యాయులు రిలీవర్ లేక పాత స్థానాల్లోనే పనిచేస్తున్నారు. ఇది అన్యాయం. కాబట్టి ప్రభుత్వం తగు ప్రత్యామ్నాయ మార్గాలు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## పౌరసత్వం ముఖ్యం

బీహార్ వలసలు ఆ రాష్ట్ర పౌరులను దేశ పౌరులుగా నిరూపించుకోవలసిన స్థితికినెట్టివేశాయి.ఇది చాలాబాధాకరం. అస్సాంలో కూడా ఇదే రకమైన స్థితిని కలుగజేశారు. అయితే వేరే మతాల వారిని ఏరివేయలి అన్న వారి కాంక్షలేమి తీరలేదు. చాలా మంది హిందువులు అస్సాం లెక్కల ప్రకారం ఈ దేశ పౌరులుగాకాకుండాపోతున్నారు.అంటే ఎన్సీసీర్ పద్ధతి విఫలం అయినట్టే ఉంది. కాదు కాదు తోస్తున్నది.ఒక పౌరుడుకి తాను నివసించిన రాష్ట్రంతో కొన్ని జ్ఞాపకాలు కలిగి ఉంటాడు. కాబట్టి పౌరసత్వం ఓటు హక్కు కోల్పోవడానికి ఇష్టపడరు.

-భారత అవినాష్, జనగామ

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద,వాయుకాలుష్యంతో మానవుడుకకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతిసరేసరి.ప్రకృతి అసమతుల్యత వైపు పయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్నవిషయంఆందోళనకరం.ఇదిముమ్మాటికి మానవ తప్పిదం.మనం ఎంతభయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమితల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం.అభివృద్ధి నెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టే పనులు ఇక నుంచి అయినా మానుకోవాలి.

-ఎం. రాజేష్ నల్గొండ

# నోబెల్ గ్రహీతలు.. శారీరక 'శాంతి' పరిరక్షకులు

డి జె మోహన రావు

ఫి జియాలజీ లేదా మెడిసిన్‌లో నోబెల్ బహుమతి అందుకున్న మేరీ ఇ. బ్రంకోవ్, ఫ్రెడ్ రామ్‌స్‌డెల్, షిమోన్ సకాగుచిలు చేసిన పరిశోధన, మన రోగనిరోధక వ్యవస్థ పనితీరు గురించి ప్రాథమిక ఆలోచననే మార్చివేసింది. వారి ఆవిష్కరణ నియంత్రణ వ్యవస్థ (టిరెగ్స్) మన శరీరంలో ఎంత ముఖ్యమో నిరూపించింది. టిరెగ్స్ అంటే రెగ్యులేటరీ టి కణాలు. వీటిని మన శరీరంలోని ప్రత్యేకమైన 'భద్రతా సిబ్బంది'గా లేదా 'శాంతి పరిరక్షకులు'గా పోల్చవచ్చు. మన రోగనిరోధక వ్యవస్థలో ఉన్న ఇతర టి కణాలు అంటే శత్రువులను చంపేవి పొరపాటున మన శరీర భాగాలనే స్నేహితులను శత్రువులుగా గుర్తించి దాడి చేయకుండా, ఈ టిరెగ్స్ కణాలు 'బ్రేకులు' వేసి వాటిని అదుపు చేస్తాయి. ఇది నిష్క్రియమైన రక్షణ నుండి చురుకైన నియంత్రణకు మారిన గొప్పమార్పు. ఈ ఆవిష్కరణలు మానవాళికి ప్రధానంగా రెండు రంగాలలో అపారమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. మొదటగా ఆటో ఇమ్యూన్ వ్యాధులకు శాశ్వత ఉపశమనం కలిగించబోతుంది. ఈరకమైన వ్యాధులు అనేవి రోగనిరోధక వ్యవస్థ నియంత్రణ కోల్పోయి, తమ శరీర భాగాలపైనే దాడి చేయడం వల్ల వచ్చే తీవ్రమైన సమస్యలు. వీటిలో రుమటాయిడ్‌ఆర్థరైటిస్, టైప్ 1 డయాబెటిస్, లూపస్ వంటి వ్యాధులు కోట్లాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. బహుమతి పొందిన వారిలో ఒకరైన సకాగుచి 1995లో టిరెగ్స్‌ను కనుగొని అవి చురుకుగా ఈ స్వీయదాడిని అణచివేస్తాయని నిరూపించారు. ఆ తర్వాత బ్రంకోవ్, రామ్‌స్‌డెల్ శాస్త్రవేత్తలు ఎఫ్‌ఓఎక్స్‌పి3 అనే ఒకే ఒక్క జన్యువు ఈ టిరెగ్స్ తయారీని, వాటి శక్తిని నియంత్రించే ముఖ్యమైన 'మాస్టర్ స్విచ్' అని గుర్తించారు. ఈ స్విచ్‌లో లోపంవస్తేనే ఐపిఈఎక్స్ వంటి ప్రాణాంతక ఆటో ఇమ్యూన్ రుగ్మతలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ జ్ఞానాన్ని ఉపయోగించి, శాస్త్రవేత్తలు ఇప్పుడు టిరెగ్ కణ చికిత్స అంటే టిరెగ్ సెల్ థెరపీ అనే సరికొత్త చికిత్సా విధానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఈ చికిత్సలో రోగి నుంచి టిరెగ్స్‌ను తీసుకొని ప్రయోగశాలలో వాటి సంఖ్యను పెంచి తిరిగి రోగికి ఎక్కిస్తారు. ఇది రోగనిరోధక సమతుల్యతను పునరుద్ధరించి ఆటో ఇమ్యూన్ వ్యాధులను తగ్గించడానికి, అలాగే అవయవ మార్పిడి తర్వాత శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా అడ్డుకోవడానికి చాలా సహాయపడుతుంది. ఇక రెండో ప్రయోజనానికి వస్తే క్యాన్సర్ పోరాటంలో 'టిరెగ్స్' పాత్ర అపారం.



మేరీ ఇ. బ్రంకోవ్ | ఫ్రెడ్ రామ్‌స్‌డెల్ | షిమోన్ సకాగుచిలు

కేన్సర్ కణితి రక్షణ వ్యూహంలో విప్లవాత్మకమైన మార్పును ఈ ఆవిష్కరణ ఉపయోగబడుతుంది. సాధారణంగా మన రోగనిరోధక వ్యవస్థలో ఉండే ఇతర టి కణాలు దేహ సైనికులుగా క్యాన్సర్ కణాలను ప్రమాదకరమైన శత్రువులుగా గుర్తించి, వాటిని చంపడానికి ప్రయత్నిస్తాయి. కానీ, ఈ పోరాటంలో రెగ్యులేటరీ టి కణాలు జోక్యం చేసుకొని క్యాన్సర్‌కు అనుకూలంగా పనిచేస్తాయి. క్యాన్సర్ కణం చాలా తెలివైంది. ఇది తన చుట్టూ ఒక ప్రత్యేక వాతావరణాన్ని అంటే మైక్రో ఎన్విరాన్‌మెంటును సృష్టిస్తుంది. ఈ వాతావరణంలో అది టిరెగ్స్‌ను పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తుంది. ఈ టిరెగ్స్ కణితి ప్రాంతంలోకి రాగానే అవి చురుకుగా ఉంటూ, మిగతా సైనికులాంటి యాంటీట్యూమర్ టి కణాలుకు 'బ్రేకులు' వేస్తాయి. దీనివల్ల క్యాన్సర్ కణాలను చంపడానికి ప్రయత్నిస్తున్న శక్తివంతమైన కణాలు బలహీనపడతాయి లేదా వాటి పనిని పూర్తిగా ఆపేస్తాయి. టిరెగ్స్ కొన్ని రకాల రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థలోని కణాలకు 'దాడి ఆపండి,ఇక్కడ అంతా శాంతంగా ఉంది' అనే సంకేతాన్ని అందిస్తాయి.దీనిద్వారా క్యాన్సర్ కణాల చుట్టూ ఒక బలమైన రక్షణ వలయం లేదా నియంత్రణ వలయం ఏర్పడుతుంది. ఫలితంగా రోగనిరోధక వ్యవస్థ క్యాన్సర్ కణాలను శత్రువులుగా గుర్తించదు. ఒకవేళ గుర్తించినా దాడి చేయలేదు.అప్పుడు క్యాన్సర్ కణాలు సులభంగా ఎదుగుతాయి. దీనినే ఇమ్యూన్ ఎవేషన్ అంటే రోగనిరోధక శక్తి నుండి తప్పించుకోవడం అంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ అంటే రోగనిరోధక శక్తిని పెంచి క్యాన్సర్‌ను చంపే చికిత్సలు చాలా శక్తివంతమైనవిగా పరిగణించబడుతున్నాయి. కానీ, ఈ టిరెగ్స్ వాటి ప్రభావానికి అడ్డుగా నిలుస్తున్నాయి.చెక్‌పాయింట్ ఇన్హిబిటర్లు వంటి చికిత్సలు, క్యాన్సర్‌పై దాడి చేయకుండా టి కణాలను అడ్డుకునే 'లాక్‌లను' తెరుస్తాయి. కానీ,కణితి ప్రాంతంలో టిరెగ్స్ ఎక్కువగా ఉంటే, అవి ఎన్ని లాక్‌లు తెరిచినాసరే, చురుకుగా ఉంటూ రోగనిరోధక శక్తిని అణచివేస్తాయి.కార్‌టి లాంటి కణచికిత్సలలో కూడా బయట నుంచి ఎక్కించిన శక్తివంతమైన టికణాలు లోపలికి వెళ్లిన తర్వాత అక్కడి టిరెగ్స్ ప్రభావంవల్ల బలహీనపడతాయి,లేదా వాటిశక్తిని కోల్పోతాయి. ఈ అడ్డంకిని అధిగమించడం ఇప్పుడు క్యాన్సర్ పరిశోధనలో అతిపెద్ద లక్ష్యం. శాస్త్రవేత్తలు రెండు ప్రధాన వ్యూహాలను అనుసరిస్తున్నారు.ఈ పరిశోధన విజయవంతమైనప్పటికీ ఈ చికిత్సలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి రావాలంటే కొన్ని పెద్దసవాళ్లను అధిగమించాలి. ఇప్పుడు వాడుతున్న టిరెగ్స్ చికిత్స కంటే, మరింత మెరుగైన కార్–ట్రెగ్స్‌ను తయారు చేయాలి. ఇవి కేవలం దెబ్బతిన్న శరీర ప్రాంతంలో మాత్రమే పనిచేస్తాయి. తద్వారా ఇతర చోట్ల రోగనిరోధక శక్తి అణచివేసే ప్రమాదం తగ్గుతుంది. ఒక రోగి రక్తకణాల నుండి ఈ టిరెగ్స్‌ను వేరుచేసి, అభివృద్ధి చేయడం చాలా సంక్లిష్టమైన ఖరీదైన ప్రక్రియ. ఈ ప్రక్రియవేగంగా తక్కువ ఖర్చుతో జరగాలంటే, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ సాంకేతికతలను పారిశ్రామికంగా మందుల తయారీలో ఉపయోగించడం అత్యవసరం. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 50 సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు..

## జాబితాలో భారతీయులు!

**వాషింగ్టన్, అక్టోబరు 11:** ఇరాన్ నుంచి చమురు కొనుగోలు, మార్కెటింగ్ చేస్తున్నారన్న అభియోగాలపై 50కి పైగా సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు విధించింది. ఈ జాబితాలో భారతీయుల పేర్లు కూడా ఉండటం గమనార్హం. అమెరికా ట్రెజరీ కార్యాలయం ఈ విషయాన్ని ఓ ప్రకటనలో వెల్లడించింది. కొందరు బిలియన్ డాలర్ల విలువైన ఇరాన్ చమురు, లిక్విడ్ గ్యాస్ కొనుగోలు, మార్కెటింగ్‌తో దాని పాలనకు ఆదాయాన్ని సమకూరుస్తున్నారని అందులో పేర్కొంది. దీంతోపాటు అమెరికాకు వ్యతిరేకంగా తీవ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్నారని ఆరోపించింది. ఈ సందర్భంగా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇంధన ఎగుమతులను నిర్వీర్యం చేయడంతోపాటు దానికి అందే నగదు ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ ఆధ్వర్యంలోని పరిపాలన అమెరికాను బెదరించే ఉగ్రవాద గ్రూపులకు నిధులు అందకుండా దెబ్బతీయడమే లక్ష్యంగా ఉందన్నారు. అమెరికా తాజాగా విధించిన ఆంక్షల జాబితాలో భారతీయులైన వరుణ్ పులా, సోనియా శ్రేష్ఠ, అయ్యప్పన్ రాజాలు కూడా ఉన్నారు. ఇరాన్ చమురు ఉత్పత్తులను తరలించే షిప్పింగ్‌కు సంబంధించి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీరి ప్రమేయం ఉన్నందున ఈ ఆంక్షలు విధించినట్లు ట్రెజరీ తెలిపింది. డిపార్ట్‌మెంట్ వివరాల ప్రకారం.. వరుణ్‌పులా సంస్థకు చెందిన ఓ నౌక గతేడాది జూలైలో ఇరాన్‌కు చెందిన నాలుగు మిలియన్ బ్యారెల్స్ ఎల్‌పిజీని చైనాకు రవాణా చేసినట్లు తెలుస్తోంది. అయ్యప్పన్ రాజా సంస్థకు చెందిన నౌక కూడా ఏప్రిల్‌లో ఇరాన్‌కు చెందిన ఎల్‌పిజిని చైనాకు రవాణా చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. సోనియా శ్రేష్ఠకు చెందిన సంస్థ కూడా టెల్‌అవీవ్ ఎల్‌పిజిని పాక్‌కు రవాణా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే యుఎస్ ట్రెజరీ వీరిపై ఆంక్షలు విధించింది.



# 'శాంతి' వెనుక రాజకీయమేనా?

## ట్రంప్ సహా శ్వేతసౌధం ప్రతినిధుల విమర్శలు

### గడువు దాటాకే తమకు ఎండార్స్‌మెంట్‌లు వచ్చాయన్న నోబెల్ కమిటీ చైర్మన్

**స్టాక్‌హోమ్, అక్టోబరు 10:** ప్రతి ఏటా విభిన్నరంగాల్లో అత్యుత్తమసేవలందించిన వ్యక్తులు,సంస్థలకు ఇచ్చే నోబెల్ పురస్కారాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెదవి విరిచారు. నోబెల్ పురస్కారాల్లో రాజకీయాలే ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోందని ట్రంప్ సహా శ్వేతసౌధం కూడా విమర్శలుచేసింది. శాంతికంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు మరోసారి నిరూపించిందని వైట్‌హౌస్ స్పందించింది. నోబెల్ శాంతిపురస్కారాన్ని వెనిజులా ప్రతిపక్ష నేత మానవహక్కుల కార్యకర్త కొరినా మచాడోకు ప్రధానం చేస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించినప్పటినుంచి ట్రంప్, ఆయన అనుయాయులనుంచి విమర్శలు వెల్లువలా వచ్చాయి. ఏడు యుద్ధాలను విరమింపచేసి మధ్యప్రాచర్యంలో శాంతిస్థాపనకు కృషిచేసిన తనకే నోబెల్ రావాల్సి ఉందని మొదటినుంచి ట్రంప్ చెప్పుకుంటూ వచ్చారు. దీనికితోడు పర్యటించిన ప్రతిచోటా, ప్రతి సమావేశంలోను నోబెల్‌శాంతిపురస్కారం తనకు రాకుండా అమెరికాకు అవమానంగానే భావించాల్సి ఉంటుందని కూడా వ్యాఖ్యలుచేసారు. రష్యా ఉక్రెయిన్‌మధ్య జరిగే ఎనిమిదో యుద్ధాన్ని కూడా విరమింపచేసే ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహుతో మాట్లాడుతూ వారునాకు నోబెల్ ఇవ్వరని, నేను అర్హుడినైనా నాకు ఎప్పటికీ ఇవ్వరని వ్యాఖ్యలుచేసారు. ట్రంప్‌నకు శాంతిపురస్కారం రాకపోవడంపై కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెయుంగ్‌మాట్లాడుతూ డొనాల్డ్‌ట్రంప్‌చేసిన శాంతిస్థాపన యత్నాలను నోబెల్‌కమిటీ విస్మరించిందని అన్నారు. శాంతిపురస్కారం రాకపోయినా అధ్యక్షుడు ట్రంప్ శాంతికోసం ప్రయత్నిస్తూనే ఉంటారని, యుద్ధాలను అంతంచేస్తారని, ప్రజల ప్రాణాలను కాపాడతారని అన్నారు. ట్రంప్ గొప్ప మానవతా కరుణకలిగిన వ్యక్తి అని ఆయన నోబెల్‌కమిటీపై విరుచుకుపడ్డారు. ఈక్రమంలోనే కొన్నిదేశాలు పాకిస్తాన్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌నకు శాంతిపురస్కారం ఇవ్వాలంటూ లాబీయింగ్‌చేసాయి. సుమారు 18కిపైగా దేశాలు ఎండార్స్‌మెంట్ ఇచ్చాయని చెపుతున్నారు. చివరినిమిషంలో రష్యాకూడా ట్రంప్‌నకు నోబెల్ ఇవ్వాలంటూ ప్రకటించింది.

**నోబెల్ కమిటీ వివరణ :** ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రకటించడంలో కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయన్నారు. తమకు నోబెల్ పురస్కారాలకు గడువు జనవరి 31కే ముగిసిందని, ఆతర్వాతనే ట్రంప్‌నకు ఇవ్వాలంటూ నామినేషన్లు, ఎండార్స్‌మెంట్లు వచ్చాయన్నారు. కొన్నిదేశాలనుంచి మద్దతు వచ్చినా ఆయనకు గడువు ముగియడంతో వాటిని పరిగణనలోనికి తీసుకోలేమని నోబెల్ కమిటీ చైర్మన్‌జోర్గెన్ వాట్నె ఫ్రిడ్నెస్ అన్నారు. నోబెల్ వ్యవస్థాపకుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ ఆశయాలకు అనుగుణంగానే విజేతలను ఎంపికచేస్తామన్నారు. ఈ కమిటీ మీడియా బహిరంగప్రచారాలను కూడా గమనిస్తుందని, నోబెల్‌గ్రహీతల చిత్రాలున్న గదిలో కూర్చుని ఆ లేఖలను మేంచూస్తామని, ఆగది మాకు ఎంతో ధైర్యాన్నిస్తుందని అన్నారు. సమగ్రతతో పనిచేసే సంకల్పాన్ని ఇస్తుందని ఫ్రిడ్నెస్ పేర్కొన్నారు. త్వరిత గతిన దక్కిన దౌత్యవిజయాలకంటే స్థిరమైన బహుపాక్షిక యత్నాలకు కమిటీ ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ట్రంప్ ఫలితాలు సుస్థిర ఫలితాలిస్తాయని ఇంకా నిరూపించబడలేదని హెన్నీ జ్యాక్స్ సొసైటీ చరిత్రకారుడు థియోజెనౌ అన్నారు. ఒకఘర్షణ స్వల్పకాలం పేరిట ఆపడానికి, మూలకారణాలుగుర్తించి పరిష్కరించేందుకు మధ్య చాలా తేడా ఉంటుందన్నారు. వాతావరణ మార్పులపై నమ్మకం లేనివారికి లాంటి పురస్కారాలుదక్కుతాయని భావించలేమన్నారు. అయితే ఇపుడు మిస్ అయినా 2026లో ట్రంప్ మళ్లీ పోటీపడే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సహజీవనం ధోరణులకు దూరంగా ఉండండి

## యువతులకు యూపి గవర్నర్ హెచ్చరిక



**వారణాసి, అక్టోబరు 10:** సహజీవనం ధోరణులకు నేటి తరం అమ్మాయిలు దూరంగా ఉండాలని, లేదంటే భాగ స్వాముల చేతిలో దారుణంగా 50 ముక్కలుగా నరికి వేయబడుతున్న ఘటనలను చూడాల్సి వస్తుందని యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ తీవ్రస్వరంతో హెచ్చరించారు. వారణాసిలోని మహాత్మాగాంధీ కాశీ విద్యాపీఠ్ 47వ స్నాతకోత్సవంలో ఆనందీబెన్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను అమ్మాయిలకు ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని ఈ రోజుల్లో లివ్‌ఇన్ సంబంధాలు ఒక ట్రెండ్‌గా మారాయి. కానీ, దయచేసి దానికి దూరంగా ఉండండని స్పష్టం చేశారు. భాగస్వాముల మధ్య హింసకు సంబంధించిన వార్తలు తనను తీవ్రంగా బాధిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి వార్తలు వింటూనే ఉన్నాను. మన కుమార్తెలు ఎందుకిలా చేస్తున్నారని ఆలోచిస్తుంటే నాకెంతో బాధ కలుగుతోందని ఆమె అన్నారు. ఈ తరహా ఘటనలపై ఓ న్యాయమూర్తి కూడా తన వద్ద ఆందోళన వ్యక్తం చేశారని గవర్నర్ గుర్తుచేశారు. యువతులను దోపిడీ నుంచి కాపాడేందుకు విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆ న్యాయమూర్తి సూచించినట్లు ఆమె తెలిపారు. కొన్ని రోజుల వ్యవధిలో ఆనందీబెన్ పటేల్ లివ్‌ఇన్ సంబంధాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం బలియాలోని జననాయక్ చంద్రశేఖర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మాట్లాడుతూ, సహజీవనం వల్ల కలిగే పరిణామాలు చూడాలంటే అనాథ శరణాలయాలకు వెళ్లాలని అన్నారు.


# గిరిజన బాలికలపై సామూహిక లైంగిక దాడి

**రాంచి, అక్టోబరు 10:** ఝూర్ఖండ్‌లో అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గర్వా జిల్లాలో ఇద్దరు గిరిజన బాలికలను కిడ్నాప్ చేసిన దుండగులు అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం రంకా పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగరి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు తమ స్నేహితులతో కలిసి నవరాత్రి జాతరకు వెళ్లారు. జాతర ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఓ స్కార్పియో వాహనం వారి వద్ద ఆగింది. అందులో నుంచి దిగిన నలుగురు వ్యక్తులు బలవంతంగా ఆ ముగ్గురు బాలికలను వాహనంలోకి ఎక్కించుకున్నారు. బాలికలతో ఉన్న యువకులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, నిందితులు వారిని తీవ్రంగా కొట్టి తరిమేశారు. వాహనంలో బాలికలను అటవీ ప్రాంతం వైపు తీసుకెళ్లారు. ఒక బాలిక ప్రాధేయపడటంతో ఆమెను మధ్యలోనే వదిలేశారు. మిగిలిన ఇద్దరు బాలికలను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.

# 'దగ్గు' మృతులపై సిబిఐ వేయలేం

## - ప్రజాప్రయోజన వ్యాజ్యం తిరస్కరించిన సుప్రీం

## - పలు రాష్ట్రాలలో కొన్ని సిరప్‌లపై నిషేధం



న్యూఢిల్లీ, అక్టోబరు 10: మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో దగ్గు మందు కారణంగా చిన్నారులు మృతి చెందారని ఈ అంశంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ దాఖలైన ప్రజప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. న్యాయవాది విశాల్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. మొదట ధర్మాసనం నోటీసులు జారీ చేసేందుకు అంగీకరించినప్పటికీ కేసును పరిశీలించిన తర్వాత పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యూస్‌పేపర్లు చదివిన తర్వాత పిటిషనర్లు కోర్టును ఆశ్రయిస్తున్నారంటూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషన్‌ను వ్యతిరేకించారు. తాను ఏ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించడం లేదని కానీ తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకున్నాయని, వాటిని విస్మరించలేమని మెహతా కోర్టుకు తెలిపారు. డ్రగ్స్ చట్టాలను అమలు చేసేందుకు తగిన వ్యవస్థలు ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో ఇప్పటివరకు ఎన్ని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారని పిటిషనర్ తివారీని ధర్మాసనం ప్రశ్నించింది. తాను ఎనిమిది నుంచి పది పిల్స్ పిటిషన్లను దాఖలు చేశానని తివారీ సమాధానం ఇవ్వగా ధర్మాసనం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. నాసిరకం మందులు మార్కెట్‌కు చేరకుండా తొలుత నాణ్యత పరీక్షా వ్యవస్థల్లోని లోపాలను దర్యాప్తు చేయాలని.. ఈ విషయంలో కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని పిల్‌లో న్యాయవాది తివారీ కోరారు. అమ్మకాలు, ఎగుమతులకు అనుమతించే ముందు ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో అనుమానిత ఉత్పత్తులకు టాక్సికాలజీ పరీక్షను తప్పనిసరి చేయాలని పిటిషనర్ కోరారు. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా మధ్యప్రదేశ్‌లో 23 మంది చిన్నారులు మృతి చెందారు. మృతి చెందిన పిల్లల్లో ఒకే రకమైన లక్షణాలు కనిపించాయి. అయితే, ఒక బిడ్డ కుటుంబం పోస్ట్‌మార్టంకు అంగీకరించింది. ఆ తర్వాత ఆ బిడ్డ మృతదేహాన్ని వెలికితీసి పరిశీలించారు. రాజస్థాన్‌లో ముగ్గురు పిల్లలు సైతం ఇలాంటి కారణాలతోనే మరణించారని భావిస్తున్నారు. పిల్లలకు జలుబు, దగ్గు సమస్యలు రాగా వారికి దగ్గు మందును సిఫారసు చేశారు. రెండు మూడు రోజుల తర్వాత పిల్లల్లో మూత్ర విసర్జన బంద్ ఆగిపోయింది. దర్యాప్తులో మూత్రపిండాలు పనిచేయడం లేదని.. ఆ తర్వాత కొద్దిరోజులకే పిల్లలు చనిపోతున్నట్లుగా గుర్తించారు. దగ్గు మందు సిరప్ అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పలు రాష్ట్రాల్లో ఈ సిరప్‌ను బ్యాన్ చేశాయి.

# జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై

## కేంద్ర వివరణ కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హోదా అంశంపై దాఖలైన పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది. విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక కార్యకర్త అహ్మద్ మాలిక్‌తో పాటు పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పిటిషనర్లు కోరారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని పునరుద్ధరించాలని ఆ సమయంలో సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. జమ్మూ కశ్మీర్‌కు ముందస్తు రాష్ట్ర హోదా రాజ్యాంగపరమైన అవసరమని ఇర్ఫాన్ హఫీజ్ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పిటిషన్‌లో వాది అయిన ఇర్ఫాన్ హఫీజ్ లోన్ సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గతంలో 2024 సెప్టెంబర్ నాటికి జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని, త్వరలోనే రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ఆదేశించిందని తెలిపారు. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర హోదాను నిర్దిష్ట కాలపరిమితితో పునరుద్ధరించాలని కోర్టుకు ఒక ప్రతిపాదనను సమర్పించారు. జమ్మూ కశ్మీర్ మంత్రివర్గం ఆమోదించిన ఈ ప్రతిపాదన కాపీని కోర్టుకు సమర్పించామని ఆయన తెలిపారు. కేంద్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. ఈ అంశంపై జమ్మూ కశ్మీర్ పరిపాలనతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని, ఇందులో అనేక సున్నితమైన అంశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా కేంద్రపాలిత ప్రాంతాన్ని ప్రతికూల కోణంలో చిత్రీకరిస్తున్నారన్నారు.

# పాక్‌లో మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలు



లాహోర్, అక్టోబరు 10: పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్‌ఎలబ్బైక్ పాకిస్థాన్ (టీఎల్‌పీ) అనే మతతత్వ పార్టీ తలపెట్టిన భారీ ర్యాలీ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. శుక్రవారం జరగనున్న లబ్బైక్ యా అక్సా మిలియన్ మార్చ్ కారణంగా రాజధాని ఇస్లామాబాద్, రావల్పిండి నగరాల్లో మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిరవధికంగా నిలిపివేశారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, రాజధానికి వెళ్లే అన్ని ప్రధాన మార్గాలను మూసివేసి దిగ్బంధించారు. నగరంలోని రెడ్ జోన్‌ను పూర్తిగా సీల్ చేసి, కేవలం అధికారిక పాసులు ఉన్నవారిని మాత్రమే మార్గల్లా రోడ్డు మీదుగా అనుమతిస్తున్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రి మోహ్సిన్ నక్వీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు, పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా 10 రోజుల పాటు 144 సెక్షన్‌ను అమలు చేశారు. దీని ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం విధించారు. ఈ ర్యాలీకి ముందే లాహోర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. టీఎల్‌పీ చీఫ్ సాద్ హుస్సేన్ రిజ్వీని అరెస్ట్ చేసేందుకు పోలీసులు వారి ప్రధాన కార్యాలయంపై దాడి చేశారు. దీంతో టీఎల్‌పీ కార్యకర్తలు రాళ్లు, ఇనుప రాడ్లతో పోలీసులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘర్షణల్లో ఐదుగురు పోలీసులు, పదుల సంఖ్యలో ఆందోళనకారులు గాయ పడినట్లు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అయితే, తమ కార్యకర్త ఒకరు మరణించగా, 20 మందికి గాయాలయ్యాయని టీఎల్‌పీ వర్గాలు ఆరోపించాయి. ప్రభుత్వ చర్యలను టీఎల్‌పీ తీవ్రంగా ఖండించింది. శాంతియుతంగా తలపెట్టిన మా ర్యాలీని అడ్డుకోవడానికి ప్రభుత్వం నీచమైన చర్యలకు పాల్పడుతోంది. గాజాలో యూదులు ముస్లింలను అణచి ఎేస్తుంటే, ఇక్కడ వారికి మద్దతిచ్చే వారు మ మ్మల్ని అణచివేస్తున్నారని టీఎల్‌పీ ప్రతినిధి ఆరోపించారు. పాలస్తీనాకు మద్దతు తెలపడం పాకిస్థాన్‌లో నేరంగా మారిందన్నారు.

# హెచ్1బి వీసాల్లో సమూల మార్పులకు ట్రంప్ కసరత్తు

## పరిశోధన విద్యార్థులలో తీవ్ర ఆవేదన




**వాషింగ్టన్, అక్టోబరు 10:** అమెరికాలో ఉద్యోగం చేయాలని ఆశించే వేలాది మంది భారతీయ విద్యార్థులు, యువ నిపుణులకు ఇది ఆందోళన కలిగించే వార్త. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసా కార్యక్రమంపై సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే వీసా రుసుము పెంపు ప్రతిపాదనలతో ఆందోళన నెలకొనగా, తాజాగా వీసాల జారీ, వినియోగం, అర్హత ప్రమాణాలపై మరిన్ని కఠిన నిబంధనలను విధించేందుకు సిద్ధమవుతోంది. ఈ మార్పులు అమల్లోకి వస్తే, భారతీయ నిపుణుల అమెరికా కల మరింత సంక్లిష్టంగా మారనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్), 'హెచ్1బీ నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా వర్గీకరణ కార్యక్రమ సంస్కరణ' పేరిట ఫెడరల్ రిజిస్టర్‌లో కొత్త ప్రతిపాదనలను నమోదు చేసింది. ఈ ప్రతిపాదనల ముఖ్య ఉద్దేశం "అమెరికా కార్మికుల వేతనాలు, పని పరిస్థితులను మెరుగ్గా పరిరక్షించడం,

హెచ్1బీ కార్యక్రమ సమగ్రతను పెంచడం" అని ప్రభుత్వం పేర్కొంది. ఈ సంస్కరణల్లో భాగంగా వీసా నిబంధనలను ఉల్లంఘించిన కంపెనీలపై మరింత నిఘా పెట్టడం, థర్డ్‌పార్టీ ప్లేస్‌మెంట్‌లను కఠినంగా పర్యవేక్షించడం వంటి అంశాలు ఉన్నాయి. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు, లాభాపేక్ష లేని పరిశోధన సంస్థలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలకు వార్షిక వీసా పరిమితి (క్యాప్) నుంచి మినహాయింపులు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల్లో భాగంగా ఈ మినహాయింపులను కూడా ప్రభుత్వం పునఃసమీక్షించే అవకాశం ఉందని కథనాలు వస్తున్నాయి. అదే జరిగితే ఈ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ కొత్త నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ ఏడాది డిసెంబర్ నాటికి అధికారికంగా వెలువడవచ్చని రెగ్యులేటరీ నోటీసులో సూచించారు.

# శబరిమల బంగారం లెక్కల్లో అవకతవకలు

## కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని ఆదేశించిన కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** అయ్యప్పస్వామి కొలువుదీరిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై శుక్రవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. బంగారం లెక్కల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్లు కనిపిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంపై క్రిమినల్ కేసు నమోదుచేసి, దర్యాప్తు చేయాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించింది. అలాగే ఈ వివాదంపై ఇప్పటికే న్యాయస్థానం సిట్ ఏర్పాటుచేసి, నెలలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దానిని బహిర్గతం చేయొద్దని పేర్కొంది. శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూతపూసిన తాపడాలను అందిస్తానని ఉన్నికృష్ణన్ అనే దాత తీసుకెళ్లారు. ఈ పనిని చెన్నైలోని ఓ సంస్థకు అప్పగించారు. 2019లో వాటిని తొలగించే సమయంలో తాపడాల బరువు 42.8 కిలోలుగా ఉన్నట్లు రికార్డుల్లో ఉందన్నారు.

# సంక్షిప్తంగా..

## బగ్రాన్ ఎయిర్‌బేస్‌పై కూటమికి మద్దతు పలికిన భారత్

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చర్యలు అంతర్జాతీయ సమీకరణాలను సమూలంగా మార్చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. అమెరికా అధ్యక్షుడికి వ్యతిరేకంగా, చిరకాల ప్రత్యర్థులైన పాకిస్థాన్, చైనాకు మద్దతుగా కీలక నిర్ణయం తీసుకుంది. తాలిబన్‌పాలిత ఆఫ్ఘనిస్తాన్‌కు సంబంధించిన అంశం విషయంలో అమెరికాకు వ్యతిరేకంగా భారత్ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్‌లోని బాగ్రామ్ ఎయిర్ బేస్ అమెరికాకు దక్షిణాసియాలో అతిపెద్ద వైమానిక స్థావరంగా చాలా కాలం కొనసాగింది. తాలిబన్లపై 20 ఏళ్ల యుద్ధంలో అమెరికా కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. అయితే అమెరికా వదిలేసి వెళ్లిపోయిన తర్వాత దానిని తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు.

## 'విద్యుత్ రక్షక్'కు పేటెంట్ హక్కు కల్పించిన కేంద్రం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** ఇండియన్ ఆర్మీకి చెందిన సమీకృత జనరేటింగ్ మానిటరింగ్, ప్రొటెక్షన్ అండ్ కంట్రోల్ సిస్టమ్ విద్యుత్ రక్షక్‌కు పేటెంట్ హక్కు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇటీవల దీనిని మేజర్ రాజ్‌ప్రసాద్ ఆర్ఎస్ అభివృద్ధి చేశారు. సంక్లిష్ట పరిస్థితుల్లో విద్యుత్ వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బహుళ జనరేటర్లు, పవర్ సిస్టమ్‌ల సమగ్ర పర్యవేక్షణ, రక్షణ, నియంత్రణలకు ఇది ఉపయోగపడుతుంది. భారత సైన్యానికి విద్యుత్ రక్షక్‌పై 2023 నుంచి 20 ఏళ్లపాటు ఈ పేటెంట్ హక్కును కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ భారత సైన్యం సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేసింది. ఆత్మనిర్భర్ భారత్‌వైపు దేశం అడుగులు వేస్తున్న సమయంలో మేజర్ రాజ్‌ప్రసాద్ రూపొందించిన విద్యుత్ రక్షక్‌తో భారత సైన్యం మరో ముందడుగు వేసిందని ఎడిజిపిఐ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## బాలీవుడ్ బాడీ బిల్డర్ వరీందర్‌సింగ్ మృతి



**ముంబయి, అక్టోబరు 10:** బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బాడీబిల్డర్, నటుడు వరీందర్ సింగ్ ఘుమన్ (42) గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. సల్మాన్ ఖాన్ హీరోగా 2023లో వచ్చిన టైగర్ 3 చిత్రంలో నటించి గుర్తింపు పొందిన ఆయన, చిన్న వయసులోనే కన్నుమూయడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. అమృత్‌సర్‌లోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వరీందర్ సింగ్, శుక్రవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషాద వార్తను పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంపీ సుఖీందర్ సింగ్ రంధావా గురువారం సాయంత్రం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు.


## అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నం.. ఇస్లామాబాద్‌లో ఇద్దరి మృతి

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో చోటుచేసుకున్న ఆందోళనల్లో ఇద్దరు నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు గురువారం నుంచి ఇస్లామాబాద్‌లో ఆందోళనలు చేపట్టారు. శుక్రవారం నిరసనకారులు ఇస్లామబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నించడంతో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులను కట్టడి చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్న క్రమంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారులు పలు వాహనాలు, దుకాణాలను ధ్వంసం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండడంతో ఇస్లామాబాద్, రావల్పిండి ప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు.

## ఎయిరిండియా విమానంలో మళ్లీ సమస్యలు

**దుబాయి, అక్టోబరు 10:** టాటా గ్రూప్ ఆధీనంలోని దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా లో సాంకేతిక సమస్యలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆస్ట్రియాలోని వియన్నా నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండిమా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని దుబాయ్‌కి దారిమళ్లించారు. తనిఖీల అనంతరం దుబాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి విమానం ఢిల్లీకి బయల్దేరింది. ఈ విషయాన్ని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ఈనె 9న వియన్నా నుంచి న్యూఢిల్లీకి బయల్దేరిన ఎఐ154 విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని దుబాయ్‌కి దారి మళ్లించాం. అక్కడ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అవసరమైన తనిఖీల అనంతరం విమానం శుక్రవారం ఉదయం 8:45 గంటలకు న్యూఢిల్లీకి బయల్దేరింది' అని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది.

# అస్సామీ గాయకుడి మృతికేసులో ఇద్దరు భద్రతా సిబ్బంది అరెస్టు



**గువాహతి, అక్టోబరు 10:** అస్సాం గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవలే మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు జుబీన్ మృతిపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ప్రమాద సమయంలో అక్కడున్న వారిపై నిఘా పెట్టారు. ఇప్పటికే జుబీన్ మేనేజర్ సిద్ధార్థశర్మ, నార్త్‌ఈస్ట్ ఇండియా ఫెస్టివల్ చీఫ్ ఆర్గనైజర్ శ్యామ్‌కాను మహంత, జుబీన్ కజిన్ సోదరుడు సహా పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జుబీన్ గార్గ్ ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సిట్ బృందం అరెస్ట్ చేసింది. నందీశ్వర్ బోరా, పరేష్ బైశ్యాలను రోజులుగా ప్రశ్నించిన తర్వాత అదుపులోకి తీసుకున్నారు. వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. గార్గ్ మృతిపై దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం గాయకుడి ఇద్దరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది బ్యాంకు ఖాతాలను అధికారులు పరిశీలించారు. వారి ఖాతాల్లో దాదాపు రూ.కోటి లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. దీంతో గార్గ్ మరణంలో వారి ప్రమేయం ఉందనే అనుమానంతో వారిని విచారించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో అదనంగా రూ.లక్ష జమ

## 1,266 మంది ఖాతాల్లో రూ.12.66 కోట్లు జమ

## వెనక్కి తిరిగి ఇవ్వాలంటూ అధికారుల ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిజంగా ఇది షాకింగ్ వార్తే అని చెప్పవచ్చు. వారి ఖాతాలో జమ అయిన రూ.లక్ష వెనక్కి తిరిగి ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేస్తు న్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలును వేగవంతం చేసింది. తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇళ్లు మంజూరు చేసింది. వీటిల్లో చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. త్వరలోనే గృహ ప్రవేశం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.మరి కొన్ని చోట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం నియమాలకు అనుగుణంగా.. ఇంటి నిర్మాణం ప్రకారం దశల వారీగా అధికారులు లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేస్తున్నారు.ఇదిలా ఉండగా.. అధికారులు కొందరు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిన రూ.లక్ష వెనక్కి తిరిగి ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో పొరపాటున అదనరంగా రూ.లక్ష చొప్పున జమ అయ్యాయని సమాచారం. ఈ విషయం కాస్త.. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ అధికారుల దృష్టికి రావడంతో.. వారు దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదనంగా ఖాతాలో రూ.లక్ష జమ అయిన లబ్ధిదారులు ఆ మొత్తాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారని సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,266 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 12.66 కోట్లకుపైగా అదనంగా జమ అయినట్లు తెలుస్తోంది. దసరా పండగకు ముందు ఇళ్ల నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న వారికి డబ్బులు జమ చేసే క్రమంలో ఈ పొరపాటు జరిగిందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు. సాంకేతిక సమస్య వల్లనే పలువురు లబ్ధిదారుల ఖాతాలో అదనంగా డబ్బులు జమ అయ్యా యని.. ప్రస్తుతం ఆ నగదును వెనక్కి తీసుకునే ప్రక్రియ మొదలైందని గృహనిర్మాణశాఖ అధికారులు తెలిపారు. అదనపునగదు జమ గురించి వెంటనే జిల్లాలవారీగా గృహ నిర్మాణశాఖ పీడీలకు సమాచారం అందింది. దీంతో ఏఈలు క్షేత్రస్థాయిలో పర్యటించి.. లబ్ధిదారుల ఖాతాలో అదనంగా జమ అయిన రూ.లక్షను తిరిగి వచ్చేలా చూడాలని గృహనిర్మాణశాఖ జీఎం (ఫైనాన్స్) విభాగం ఆదేశాలు జారీచేసింది. మరోవైపు, అదనంగా జమ అయిన డబ్బులను తిరిగి ఇవ్వాలని బ్యాంకర్లకు కూడా గృహ నిర్మాణ శాఖ లేఖ రాసినట్లు సమాచారం. ఇలా అదనంగా రూ.లక్ష జమ అయిన లబ్ధిదారుల్లో.. అత్య ధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 157 మంది ఉన్నారని తెలుస్తోంది. ఆ తర్వాత రంగారెడ్డి జిల్లాలో 119మంది.. నిజామాబాద్ జిల్లాలో 91మంది లబ్ధిదారుల ఖాతాల్లో అదనంగా డబ్బులు జమ అయ్యాయి. కొందరి నుంచి ఇప్పటికే ఈ మొత్తాన్ని తిరిగి రాబట్టినట్లు సమాచారం. పలువురి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.లక్ష చొప్పున అదనంగా జమ అయిన మాట నిజమేనని... అయితే సాంకేతిక సమస్యవల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని.. అదనంగా జమ అయిన మొత్తాన్ని రికవరీ చేస్తున్నామని గృహనిర్మాణశాఖకు చెందిన అధికారి ఒకరు తెలిపారు.

# నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో ఆకట్టుకున్న పర్యాటక శాఖ స్టాల్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని హైటెక్స్ లో శుక్రవారం జరిగిన 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో తెలంగాణ టూరిజం శాఖ ఏర్పాటు చేసిన టూరిజం స్టాల్ సందర్శకులను కట్టిపడేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంయుక్తంగా ఈ స్టాల్‌ను ఆవిష్కరించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప ఆలయం, పులుల అభయారణ్యాలు, సోమశిల, లక్నవరం, నాగర్జునసాగర్ బుద్ధవనం, భువనగిరి కోట, పాండవుల గుట్ట వంటి ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను నరెడ్కో ప్రాపర్టీ షో వేదికగా ప్రదర్శించారు.తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక సంపద, సహజ సౌందర్యాన్ని సమన్వయంగా ప్రదర్శించిన ఈ స్టాల్ ప్రాపర్టీ షోలో ఆకర్షణీయ కేంద్రబిందుగా నిలిచింది. పర్యాటకాన్ని ఆర్థిక వృద్ధి యొక్క కీలక శక్తిగా మార్చాలనే ప్రభుత్వ దృష్టిని ప్రతిబింబించింది. ఈ స్టాల్ సందర్శకుల దృష్టిని ఆకర్షించి, తెలంగాణ టూరిజం ఔన్నత్యాన్ని చాటిచెప్పింది.

# సెప్టెంబరులో రూ. 4,804 కోట్లకు చేరిన లావాదేవీలు

## గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సాధారణంగా అమ్మకాలు నెమ్మదిగా సాగే పితృపక్షాల సమయంలోనూ రిజిస్ట్రేషన్ల జోరు తగ్గలేదు. సెప్టెంబర్ నెలలో నగరంలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల విలువ ఏకంగా రూ. 4,804 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.నివేదిక ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం నివాస గృహాల రిజిస్ట్రేషన్లు గతేడాదితో పోలిస్తే 35 శాతం పెరిగాయి. ముఖ్యంగా, ఖరీదైన, విలాసవంతమైన ఇళ్ల కొనుగోలుకు నగరవాసులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని స్పష్టమైంది.



రజతోత్సవాల్లో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

# డిజిటల్‌తో వ్యవసాయంలో నూతన ఒరవడి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** డిజిటల్ అగ్రికల్చర్‌తో తెలంగాణ వ్యవసాయరంగంలో నూతన ఒరవడి తేవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పర్యావరణానికి మేలు చేసే స్మార్ట్ వ్యవసాయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ సచివాలయంలో శుక్రవారం తెలంగాణలో వాతావరణ మార్పులను తట్టుకోగల వ్యవసాయాన్ని వేగవంతం చేసే ప్రాజెక్ట్‌కు సంబంధించి జర్మనీకి చెందిన ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ వ్యవసాయ సేవలతో ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. పంజాబ్‌లా మరో క్యాన్సర్ బెల్ట్‌గా తెలంగాణ మారకూడదని చెప్పారు. నేల ఆరోగ్యాన్ని కాపాడే, రైతు ఆదాయాన్ని పెంచే, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయం లక్ష్యం కావాలని పేర్కొన్నారు. సమగ్ర డిజిటల్ వ్యవసాయ ప్లాట్‌ఫార్మ్‌ను రూపొందించి, రైతులు, పరిశోధకులు, విద్యార్థులు, అందరూ ఉపయోగించుకోగల వేదికగా అభివృద్ధి చేయాలని సూచించారు. రైతు ఆలోచన దిశగా వ్యవసాయ విధానాలు రూపకల్పన చేస్తేనే స్థిరమైన, సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని వెల్లడించారు. ఇందులో వ్యవసాయ డైరక్టర్ డాక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన వేదాలను కాపాడుకోవాలి

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ (సికిందరాబాద్), అక్టోబరు 10, ప్రభాతవార్త:** వేదశాస్త్ర విజ్ఞానం ఫలాలు అందరికి లభించాలని, ఎంతో విశిష్టత కలిగిన శక్తివంతమైన భారతీయ సనాతన వేదాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని రా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పద్మారావునగర్లోని స్కంద గిరి సుబ్రమణ్యస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవాల మూడో రోజు కార్యక్ర మాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ వేద విద్వాన్ మహాసభల నిర్వాహకులను ఆమె అభినం దించారు. యాదగిరిగుట్టలో కంచి పీఠం ఆధ్వర్యంలో త్వరలో వేద పాఠశాల ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. దేవాలయాలతో పాటు వేదాభివృద్ధికి ప్రభుత్వ పరంగా చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఆత్మీయ అతిథిగా దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ హాజరయ్యారు. శ్రీ స్కందగిరి సుబ్రమణ్యస్వామి ఆలయం చైర్మన్ ఎల్వీ సుబ్రమణ్యం, కృష్ణన్ రాజమణి, శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామిసంస్కృతి ట్రస్ట్ చైర్మన్ తూములూరి సాయినాథ శర్మ, కార్యదర్శి బ్రహ్మానంద శర్మలు అతిథులను సన్మానించి, ఆశీర్వదించారు.

# సంక్షేమ హాస్టళ్లపై అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్ పై అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. హాస్టల్స్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో వెల్ఫేర్ హాస్టళ్ల పరిస్థితులపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్య సాచి ఘోష్‌తోపాటు సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ధప్రకాశ్, కమిషనర్ క్షితిజా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శులు కృష్ణఆదిత్య, సీతాలక్ష్మి, షఫీయుల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అత్యుత్తమ ప్రమాణాలతో ఉండాలని అధికారులను ఆదేశించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల కోసం శుభ్రమైన వసతి, పోషకాహార భోజనం, పరిశుభ్రమైన వంట గదులు, సురక్షితమైన త్రాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యత, సరఫరా, క్వాలిటీ కంట్రోల్‌పై నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని మంత్రి ఆదేశించారు. జిల్లా అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు చేసి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటిని సాధ్యమనంతా మేరకు వెనువెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు పంపిణీ చేసేందుకు నిర్వహించే ప్రొక్యూర్మెంట్ టెండర్ విధానంలో సూచించిన విధంగా అన్ని రకాల సరఫరాలు



ఆహార పదార్థాలు, వంట సామగ్రి, హాస్టల్ అవసరాలకు అవసరమైన వస్తువులు పారదర్శకంగా, నాణ్యతతో పాటు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజన బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల విద్య, సంక్షేమం, సాధికారతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. హాస్టళ్ల ఆధునీకీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థలు, డిజిటల్ మానిటరింగ్ మెకానిజమ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా బాధ్యతతోపాటు భద్రత పెరగాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం కొనసాగిస్తూ, హాస్టళ్లలో ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకో

# మల్కాజిగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూముల కబ్జాకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మల్కాజిగిరి జయగిరి లక్ష్మీనరసింహా స్వామి దేవాలయ భూములు కబ్జా కావడానికి కారకులైన తొమ్మిది అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. వీరంతా అక్రమాలకు పాల్పడినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ నివేదిక ఇచ్చి పదేళ్లు దాటినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు వత్తాసు పలుకుతుండడం సరైందేనా...? అని సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 2003లో జయగిరి లక్ష్మి నరసింహా స్వామి దేవాలలయం భూములు కబ్జాకు గు రైతే ఈ విషయంలో స్థానికులు ఆందోళ చేబట్టారని, దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను సర్కారు ఆదేశించిందని ఆయన తెలిపారు. ఈ కబ్జాల వెనుక ఏడుగురు బల్దియా అధికారులతో పాటు ఒక తహసీల్దార్, మరో సబ్ రిజిస్ట్రార్ వున్నారని విజిలెన్స్ విచారణలో తేలిందని ఆయన తెలిపారు. వీరంతా నకిలీ పత్రాలతో కబ్జాలకు సహకరించారని 2014లో విజిలెన్స్ తేల్చిందని, ఇందులో ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించిందని, మిగతా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరిందని ఆయన తెలిపారు. అయితే 2014 నుంచి ఇప్పటి వరకు విజిలెన్స్ నివేదికను సర్కారు తొక్కిపెట్టిందని, కబ్జాదారులకు వత్తాసు పలుకుతోందని, వీరికి కొమ్ముకాసిన అధికారులు దర్జాగా ఉద్యోగాలు చేసుకుంటున్నారని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ పనితీరును విమర్శలకు గురిచేస్తాయని, సర్కారుకు చెడ్డపేరు తెస్తాయని, దీని పై వెంటనే స్పందించి కబ్జాలకు కారకులైన తొమ్మిది మంది అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు.

# 17న ఐపిఎస్‌ల దీక్షాంత్ పెరేడ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్ ఈ నెల 17వ తేదీన జరగనుంది. 218 మంది అధికారులతో కూడిన ఈ బ్యాచ్ దీక్షాంత్ పరేడ్ శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో జరగనుంది. బిఎస్‌ఎఫ్ డిజి దల్జీత్‌సింగ్ ఈ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీంతో పాటు త్రివిద దళాల అధికారులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు, పారా మిలటరీ విభాగాల డిజిలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొనున్నారు.

# అన్న మరణవార్త విని కుప్పకూలిన తమ్ముడు

## గుండెపోటుతో మృతి

**జడ్చర్ల, అక్టోబరు 10, ప్రభాతవార్త:** అన్న మరణ వార్త విన్న మరుక్షణంలో తమ్ముడి గుండె ఆగిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో చోటుచేసుకున్నది. వనపర్తి జిల్లా కేంద్రంలో నివాసముంటున్న అన్న నరసింహారావు హఠా న్మరణం చెందాడన్న విషయం తెలియగానే జడ్చర్ల హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఉంటున్న తమ్ముడు సురేందర్‌రావు గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వారం రోజుల నుండి అస్వస్థతకు గురై హైదరాబాదులో చికిత్స పొందుతున్న సురేందర్‌రావుకు తన అన్న మరణవార్త విని గుండెపోటుతో చనిపోయాడని బంధువులు విలపిస్తున్నారు. అన్న దమ్ములిద్దరూ చిన్నప్పటినుండి ఎంతో అన్యోన్యంగా ఉండే వారని కుటుంబసభ్యులు చెబుతున్నారు.

# బిసిలకు రిజర్వేషన్లు దక్కని నేరం బిజెపిదే

## మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు వెనుకబడిన తరగతుల(బిసి)కి దక్కకుండా పోవడానికి భారతీయ జనతా పార్టీ(బిజెపి)నే కారణమని, అందుకు భారత రాష్ట్ర సమితి మద్ధతు పలికిందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బిసి రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీలోని ప్రధానమంత్రి, రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్ల అంశంపై ఢిల్లీలోని జంతర్ వద్ద ధర్నా నిర్వహించాలన్నారు. హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నర్సింహ, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంతో కలిసి కూనంనేని మాట్లాడారు. బిసి రిజర్వేషన్ల విషయంలో కేంద్రంలోని బిజెపిదే పూర్తి బాధ్యత అని, బిసి రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించలేదంటే, ఈ రిజర్వేషన్లను బిజెపి కూడా వ్యతిరేకించినట్టేనని కూనంనేని విమర్శించారు. 'బిసిల రిజర్వేషన్ల' నేరానికి బిజెపి తగిన మూల్యాన్ని చెల్లించుకోవల్సి వస్తుందన్నారు. ఈ నేరానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా బిఆర్ మద్దతునిస్తుందని, ఇందుకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలే బాధ్యత వహించాలన్నారు. రిజర్వేషన్ల విషయంలో రాజకీయ పార్టీలు చిత్ర విచిత్రంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం విచారకరమని, కోట్లాది మంది ఆవేదనను, బాధను, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోవడంలేదని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ వద్ద మూడు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉంటే, వాటిని నోటిఫై చేసినట్టేనని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. రిజర్వేషన్ల విషయంలో కోర్టు 6 వారాలు స్టే విధించడం 'అటు ఇటు' కాకుండా ఉన్నదని, ఇందులో ఏదో మతలబు ఉన్నదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ కూడా పేద ప్రజలను పరిహాసం చేస్తోందన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని న్యాయవ్యవస్థ పునర్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. బిసిలకు అన్యాయం జరిగిందనే బాధ బిఆర్ఎస్, బిజెపిలకు కనిపించడంలేదన్నారు. బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించని గవర్నర్ తప్పా? బిల్లును ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానిదే తప్పా అని కూనంనేని సాంబశివరావు విమర్శలు చేస్తున్న రాజకీయ పార్టీలను నిలదీశారు. రిజర్వేషన్లపై స్టే ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ సంబురాలు జరుపుకుంటున్నాయని మండిపడ్డారు. బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంలో విమర్శలు చేయడం కాకుండా ఢిల్లీకి వెళ్లి బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా చూడాలని హితువు పలికారు. బిసిలకు రిజర్వేషన్లు అమలు కావాలనే చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్, బిజెపి హైకోర్టు కేసులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదని కూనంనేని ప్రశ్నించారు. బిసి జన గణను తప్పు పడుతున్న కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి, తప్పులు లేకుండా దేశ వ్యాప్తంగా జనగణను చేపట్టాల్సిందని, పార్లమెంట్ బిల్లును సవరించాల్సిందని, కేంద్రంలో బిజెపికి పూర్తి మెజార్టీ ఉన్నది కదా అని నిలదీశారు.

# పలు కేసుల్లో భారీఎత్తున మద్యం, గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు పహాడ్ షరీఫ్ ప్రాంతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌టీమలన్నీ కలిసి వాహనాల తనిఖీలు శుక్రవారం ఉదయం నిర్వహించాయి.ఈ తనిఖీల్లో ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి తీసుక వస్తున్న మద్యం బాటిళ్లను తనిఖీలు చేపట్టి 198 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు.తెలంగాణ ఎక్సైజ్ నిబంధనలకు వ్యతిరేకంగా విమానాల్లోను, బస్సుల్లోను, కార్లలోనుగోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుక వచ్చిన బాటిళ్లను వాహనాల్లో పెట్టుకొని తీసుక వెలుతున్న తరుణంలోవాటిని స్వాధీనం చేసుకొని 12 మంది పై కేసులు నమోదు చేశారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 8 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు.వాహనాల తనిఖీల్లో ఏఈఎస్ జీవన్ కిరణ్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుభాష్ చందర్‌రావు, బాలరాజు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రవి, అఖిల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్‌డీపీఎల్ మద్యాన్ని పట్టుకున్న రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్, ఇతర అధికారులు అభినందించారు.మరో కేసులో 1.240 కేజీల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం లోయర్ ధూళిపేట్ ఇమ్లీబాగ్‌లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నా యనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్, ధూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇక (ఇంటి నం. 14 /1055) గంజాయి అమ్మకాలు జరుపుతూ వీరేందర్ సింగ్ పట్టుబడ్డారు. ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

# ఘనంగా అటవీశాఖ సిబ్బంది క్రీడాపోటీలు ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అటవీ సిబ్బందికి జోనల్ స్థాయిలో క్రీడా పోటీలు దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అటవీదళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డా.సి సువర్ణ ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. దూలపల్లి అకాడమీలో చార్మినార్ సర్కిల్ నుంచి ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, ఎఫ్‌సిఆర్ఐ ములుగు, దులపల్లి ఫారెస్ట్ అకాడమీ జట్లు పాల్గొన్నాయి. మొదట అన్ని జట్లు పరేడ్ నిర్వహించి పిసిసిఎఫ్‌కు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ ప్రధాన అధికారి డా. సువర్ణ ఐ.ఎఫ్.ఎస్. మాట్లాడుతూ "అటవీ సిబ్బంది ఎప్పుడూ అడవుల్లో కష్టమైన పరిస్థితుల్లో పనిచేస్తుంటారని,వారికి శారీరక దృఢత్వం చాలా అవసరం. క్రీడలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి సహాయపడతాయి. మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా,మనలో టీమ్ స్పిరిట్, సహకారం, సమన్వయం వంటి విలువలను పెంపొంది స్తాయన్నారు. ఈ పోటీలు శాఖ సిబ్బందిలో క్రీడాస్పూర్తిని పెంపొందించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పరస్పర అవగాహన మరియు టీమ్ స్పిరిట్‌ను బలోపేతంచేయడమే లక్ష్యంగా నిర్వహించ బడుతున్నాయన్నారు. ఈ పోటీల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్తో పాటు ఇతర ఇండోర్ గేమ్స్ కూడా నిర్వహించారు.జోనల్ స్థాయిలో విజేతలైన జట్లు రానున్న రాష్ట్రస్థాయి ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనే అర్హతను పొందుతాయి.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఆశ, చార్మినార్ సర్కిల్ సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిటి పోస్టుల రద్దు సరికాదు

## జిఒ 317 బాధితులకు న్యాయం చేయాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఇటీవల క్రీడల ప్రాధాన్యతను గుర్తించి వారు చేసిన ప్రకటన మేరకు పిఈటి లేని ఉన్నత పాఠశాలల్లో 1,803 వ్యాయామ ఉపాధ్యాయ టీచర్(పిఈటి) పోస్టులను మంజూరు చేస్తూ, అలాగే గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులేని ఉన్నత పాఠశాలకు 260 గెజిటెడ్ హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేస్తూ విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలు స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) తెలిపింది. అయితే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఎస్‌జిటి పోస్టులను ఇవ్వాలని, కానీ ప్రభుత్వం రద్దు చేయడం సరైన విధానం కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ అన్నారు. ఇకనైనా ప్రాథమిక విద్యారంగం పట్ల దృష్టి సారించి అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, ప్రాథమిక పాఠశాలల్లో కూడా హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేసి ప్రాథమిక విద్యారంగం పట్ల దృష్టి సారించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరు టీచర్లతో 18 సబ్జెక్టులు బోధిస్తూ నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని..కాబట్టి ఇకనైనా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తితో కాకుండా ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.




తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతున్న ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

# స్టే వెకేట్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలి

## జిలుకర రవికుమార్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లి హైకోర్టు స్టేని వేకెట్ చేయించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. జీవో 9ని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదించాలి, ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. శుక్రవారం జరిగిన ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టు స్టేకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నైతిక బాధ్యత వహించాలన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో కల్పించిన 42 శాతం రిజర్వేషన్ల జీవో 9పై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టేను ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి వేకెట్ చేయించాలని డిమాండ్ చేశారు.
మోడీ ప్రభుత్వం వెంటనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లును ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. పార్టీల పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అవసరం లేదని, జీవో 9 ప్రకారమే రిజర్వేషన్లను అధికారికంగా అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వరి రైతన్నను బెంబేలెత్తిస్తున్న వాతావరణం

## నల్లగొండ జిల్లాలో మొదలైన కోతలు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** వరి రైతును వాతవర్ణంలోని మార్పులు రైతులు బెంబేలెత్తిస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకొంటున్నా అరేబియా, బంగాళఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం, తుఫానులతో వర్షాలు పడుతూనే ఉన్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సగటు నాణ్యతా ప్రమాణాలు మార్కెట్‌కు తీసుకొచ్చే ధాన్యంలో నిర్వహణ రైతుకు కష్టంగా మారే అవకాశం ఉంది. సాధారణంగా వర్షకాలంలో సగటు నాణ్యతా ప్రమాణాలు ఆశించినంతగా ఉండవు. వరిధాన్యంలో తేమ 17శాతం ఉండాలని కేంద్రం నిర్దేశించింది కానీ వర్షాకాలంలో ఇక్కడి వాతావరణ పరిస్థితుల బట్టి 20శాతం వరకు వస్తుంది. వర్షంపడితే ధాన్యంలో ఇన్‌ఆర్గానిక్, ఆర్గానిక్ వంటి వ్యర్థాలు అధికంగా అందులోకి చేరుతాయి. ఇన్‌ఆర్గానిక్ ఒకశాతం, ఆర్గానికి ఒకశాతం మించకూడదు కానీ అది ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. ఇక పోతే రంగువెలిసిన దెబ్బతిన్న ముక్కిన పరిపక్వత లేని ధాన్యం ఐదు శాతం మించకుండా ఉండాలి కానీ నిరంత వర్షం పడకపోయినా ఒకేసారీ అత్యధిక వర్షం కురవడంతో అవి కూడా కేంద్రం రూపొందించిన ఎఫ్ఎక్యూ మించిన స్థాయిలో ఉంటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆడ్‌మిక్చర్ ఆరుశాతం మించకుండా రైతులు నాణ్యతా ప్రమాణాలు వర్షం పడితే నిర్వహణ చేయలేకపోవచ్చు. వరి కోతలు మొదలు పెడుతున్న ప్రస్తుత సీజన్‌లో ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, ఏపీ మీదుగా అల్పపీడన ద్రోణి శనివారం మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతవరణ కేంద్రం ప్రకటనతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దక్కించుకోలేమనే ఆందోళనతో ఉన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం దీనికి తోడవడంతో రాబోయే ఐదు రోజులు కుండపోత వర్షాలు తప్పవని వార్తలు వస్తుండటంతో ఉమ్మడి నల్లగొండ,నిజామాబాద్‌లో వరికోతలు ప్రారంభించిన రైతులు అనిశ్చితికి గురవుతున్నారు. తెలంగాణలో వానాకాలంలో సన్నాలు 40.7 లక్షల ఎకరాలు, దొడ్డురకం 26.82లక్షల ఎకరాలు మొత్తంగా 67.57లక్షల ఎకరాలలో వరిపంటను సాగుచేశారు. 148.30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో 90.46లక్షల మెట్రిక్ టన్నులలో సన్నాల దిగుబడి ఉంటుందని భావిస్తున్నారు. దొడ్డురకం ధాన్యం 57.84లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి అతుందని క్రాప్‌కటింగ్ ఎక్స్‌పర్‌మెంట్ ద్వారా తెలంగాణ అర్థగణాంకశాఖ సహాయగణాంక అధికారులు లెక్కకట్టినారు. ఇందులో 80లక్షల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కూడా 21,112కోట్ల రూపాయలు బడ్జెట్‌ను కూడా సిద్ధం చేసుకొంది. సన్నాలను ప్రోత్సహించేందుకు క్వింటాల్‌ఉ రూ.500 బోనస్ ఇవ్వడాకి కూడా సిద్దంగా ఉంది,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వానాకాలం యాసంగికి కలిపి బోనస్‌కింద రైతులకు 3158 రూపాయలు చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకొంది.



## హర్యానాలో ఐపిఎస్ అధికారి పూరన్‌కుమార్ ఆత్మహత్య ఘటనపై విచారణకు సిట్

### దీర్ఘకాలిక సెలవుపై డిజిపి, రోహ్‌తక్ ఎస్‌పి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** హర్యానాలో అదనపు డిజి ర్యాంకులో వుండి ఆత్మహత్యకు పాల్పడిన వై.పూరన్‌కుమార్ ఉదంతంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ ఆ రాష్ట్ర సర్కారు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. కాగా పురన్‌కుమార్ ఆత్మహత్య ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ రాష్ట్ర డిజిపి శతృజిత్ సింగ్ కపూర్, రోహ్‌తక్ జిల్లా ఎస్‌పి నరేంద్ర బిజర్‌నియాలను ధీర్ఘకాలిక సెలవుపై వెళ్లాలని హరియాణా సర్కారు ఆదేశించింది. పురన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం పై ఆయన సతీమణి, సీనియర్ ఐఎఎస్ అధికారిణి అయిన అమ్నీత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిజిపి శతృజిత్ సింగ్ కపూర్, రోహ్‌తక్ జిల్లా ఎస్‌పి నరేంద్ర బిజర్‌నియాల సహా మరో ఆరుగురు అధికారుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో సర్కారు చేర్చింది. పురన్ కుమార్ ఆత్మహత్య ఘటన హరియాణా రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపడం తెలిసిందే. గత మంగళవారం నాడు ఆయన ఛండీఘడ్‌లోని తన బావమరిది ఇంట్లో సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడడం విదితమే. దళిత అధికారి అయిన పూరన్ కుమార్ ఎపికి చెందిన వారు కాగా దీనిపై జాతీయ ఎస్‌సి కమిషన్ కూడా స్పందించి వెంటనే నివేదిక ఇవ్వాలని హరియాణా రాష్ట్ర సర్కారును కోరింది. కాగా హరియాణ డిజిపి శతృజిత్ సింగ్ కపూర్ ధీర్ఘ కాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంఛార్జి డిజిపిగా 1992 బ్యాచ్ అధికారి ఓపి సింగ్‌ను నియమించారు.

**చండీగఢ్ డిజిపి, రోహతక్ ఎస్పీలపై కేసు నమోదు**

**చండీగఢ్:** హర్యానా అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో ఆ రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ సింగ్‌కపూర్, రోహతక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలపై కేసు నమోదైంది. భారత న్యాయ సంహితతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద వీరిపై చండీగఢ్‌లోని సెక్టార్ 11 పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. తన భర్త ఆత్మహత్యకు వీరిద్దరూ ప్రేరేపించారని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఎస్ అధికారి అన్మీత్ కుమార్ గురువారం ఫిర్యాదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 108 కింద ఆమె తన ఫిర్యాదును అంద చేశారు. ఆత్మహత్యకు ప్రేరేపించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్ట నిబంధనలు కూడా ఈ సెక్షన్‌లోకి వస్తాయి. తన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధ్యులైన ఇద్దరు సీనియర్ అధికారులను అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## రష్యన్ ఎనర్జీ వీక్ అంతర్జాతీయ సదస్సుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** రష్యాలోని మాస్కోలో ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు జరగనున్న రష్యన్ ఎనర్జీ వీక్ బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు రష్యా ఫెడరేషన్ రాయబారి కార్యాలయం నుంచి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సలహాదారు రష్యన్ ఎనర్జీ వీక్ ఆర్గనైజింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆంటన్ కొబ్యాకోవ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆహ్వానించారు. రాస్ కాంగ్రెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సులో క్రియేటింగ్ ది ఎనర్జీ ఆఫ్ ది ఫ్యూచర్ టుగెదర్ అనే అంశంపై 3 రోజుల పాటు చర్చ జరుగనుంది. చమురు, గ్యాస్, బొగ్గు పరిశ్రమ, విద్యుత్ శక్తి, డిజిటల్ టెక్నాలజీ, శాస్త్ర, సాంకేతిక, వాతావరణ మార్పులు, ఇంధన భద్రత తదితర రంగాలకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించనున్నారు. అనేక దేశాల నుంచి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, ఇన్వెస్టర్స్, నిపుణులు తదితరులు పెద్దసంఖ్యలో సదస్సులో పాల్గొననున్నారు.

## రేవంత్‌రెడ్డి మాటలను జనం నమ్మే స్థితిలో లేరు

### మాజీ ఎంపి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు ఎన్నికలప్పుడు నమ్మారు కానీ.. ఇప్పుడు నమ్మే స్థితిలో లేరని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికలు, జీవో నంబర్ 9పై నిన్న హైకోర్టు స్టే ఇచ్చింది. తెలంగాణ ప్రజలు ఎవ్వరూ ఈ జీవోను నమ్మలేదు. రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో రిజర్వేషన్లు ఇచ్చినట్లు బీసీలు నమ్మలేదు. ప్రజలు ఈ జీవోపై ముందే తీర్పునిచ్చారు. మోసపోవద్దనుకుని ప్రజలు సిద్ధంగా ఉంటారని రేవంత్ గతంలోనే చెప్పారు. ఎన్నికలప్పుడు ఆయన మాటలు ప్రజలు నమ్మారు కానీ ఇపుడు నమ్మడం లేదు. దసరా పండగ అప్పుడే ప్రజలు ఎన్నికలు జరగవని నిర్ధారణకు వచ్చారు అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పొందింది 1 .6 శాతం ఓట్ల తేడాతోనే. భట్టి విక్రమార్క బీజేపీ, బీఆర్ఎస్‌లను విమర్శిస్తున్నారు. బీజేపీని విమర్శిస్తే అర్థం ఉంది. బీఆర్ఎస్‌ను విమర్శించడానికి లేదు. గతంలోనే కేసీఆర్ బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపారు. కేంద్రం వద్ద అది ఇంకా పెండింగ్‌లో ఉంది. బీఆర్ఎస్ చిత్తశుద్ధిని శంకించడానికి లేదు. ఇందిరాగాంధీ పదవికి ముప్పు వచ్చినప్పుడు ఏకంగా రాజ్యాంగాన్నే సవరించారు. ఓ వ్యక్తి కోసం కాంగ్రెస్ పార్టీ నాడు రాజ్యాంగాన్ని సవరించింది. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కుదరదని కృష్ణమూర్తి కేసులో సుప్రీం తీర్పు వచ్చింది. అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆ తీర్పుకు వ్యతిరేకంగా రాజ్యాంగ సవరణ ఎందుకు చేయలేదు..? ఇందిరా గాంధీ కోసం రాజ్యాంగాన్ని సవరిస్తారు. బీసీల కోసం సవరించరా..? అని వినోద్ కుమార్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మోడీని పార్లమెంటులో కౌగిలించుకుంటారు. బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ మోడీని ఎందుకు కౌగిలించుకోరు? అని ప్రశ్నించారు. రాహుల్ గానీ ఖర్గే గానీ తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంటులో ఎందుకు మాట్లాడలేదు. కాంగ్రెస్ పార్టీవి మోసపూరితమాటలే తప్ప చిత్తశుద్ధిలేదు. రాహుల్ మోడీ తలచుకుంటే బీసీ రిజర్వేషన్లు పెరగవా? ఈ దేశం రాజ్యాంగం మీద నడుస్తుంది తప్ప మరెవరి ఇష్టాయిష్టాల మీద కాదు అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## సమ్మర్ డిమాండ్‌కు విద్యుత్ సంస్థల కసరత్తు

### ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** విద్యుత్ డిమాండ్ ఏటా పెరుగుతోందని దానికి తగ్గట్టు అదనపు చర్యలు చేపట్టాలని దక్షిణ తెంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎండా కాలంలో డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ చివరి నాటికి సమ్మర్ ఆక్షన్ ప్లాన్ పనులు ప్రారంభించాలని చెప్పారు. వచ్చే ఏడాది లో గరిష్ట డిమాండ్ 19500 మెగావాట్ల నుండి 20000 మెగావాట్లకు, గ్రేటర్ హైదరాబాద్‌లో 5000 మెగా వాట్లకు చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ డిమాండ్ ను తట్టుకోవడానికి గాను తమ సంస్థ పరిధిలో 3866 అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్‌లు, 431 పవర్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాయి పెంచడం, అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. స్థలాల కొరతను అధిగమించడం కోసం ప్రస్తుతం అందుబాటులో వున్న వాటిని సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు సాంకేతికంగా చర్యలు తీసుకున్నామన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. లొంగుబాటలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు

### 2025లో లొంగిపోయిన 412 మంది

### నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలి: డిజిపి శివధర్‌రెడ్డి వెల్లడి



లొంగిపోయిన ముగ్గురి పేరిట ఉన్న రివార్డును వారికి అందజేస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు శుక్రవా రం నాడు డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో ఒక మహిళా నాయకురాలు కూడా వున్నారు. లొంగిపోయిన ముగ్గరి పేరిట వున్న రివార్డును వారికి అందజేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు తెలంగాణలోనే 412 మంది మావోయిస్టులు లొంగిపోయారని డిజిపి శివధర్ రెడ్డి ఈ సం దర్భంగా తెలిపారు. నక్సలిజానికి కాలం చెల్లినందున మావోయిస్టులంతా మారిన పరిస్థితుల్లో జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు కుంకటి వెంకటయ్య అలియాస్ రమేష్, అలియాస్ వికాస్ (52), మొగిలిచెర్ల వెంకట రాజు అలియాస్ రాజు, అలియాస్ ఎర్ర రాజు (45), అతని భార్య తోడెం గంగ అలియాస్ గంగవ్వ ఊరఫ్ సోని (42)లు డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఇందులో వెంకటయ్య సిద్దిపేట జిల్లా మద్దూరు, కూటిగల్ గ్రామానికి చెందిన వ్యక్తి. 1988లో పదవ తరగతి చదువుతున్న స మయంలోనే పీపుల్స్ వార్ పార్టీ పట్ల ఆకర్షితుడై అందులో చేరాడు. మొదట చేర్యాల దళంలో చేరి ఆ తరువాత పలుచోట్ల పదోన్నతులు పొంది దళ నాయకుడుగా ఎదిగాడు. 1998లో డిసిఎంగా ఎదిగాడు. 2003 జిల్లా కార్యదర్శిగా 2005లో ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు కార్యదర్శిగా బాధ్యతలు చేబట్టాడు. 2007లో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ దర్బ డివిజన్‌కు బదిలీ అయ్యాడు. 2015 రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ప దోన్నతి పొందాడు. 2021లో దక్షిణ బస్తర్ కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యాడు. అయితే 2025లో పార్టీలో తలెత్తిన అంతర్గత సంక్షోభంతో పాటు అనారోగ్య కారణాల వల్ల లొంగిపోవాలని నిర్ణయించుకుని శుక్రవారం నాడు డిజిపి ఎదుట లొంగిపోయారు. కాగా తన లొంగుబాటుపై వెంక టయ్య మీడియాతో మాట్లాడుతూ పార్టీలో సంక్షోభంతో పాటు తన అనారోగ్య కారణాల వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. మావో యిస్టు పార్టీలో కొంతకాలంగా మారిన పరిస్థితులపై లొంగుబాట్ల గురించి చర్చ జరుగుతోందని ఆయన తెలిపారు. పార్టీలో అనేక సందర్భాలలో ఈ అంశంపై చర్చ జరిగిందని, అయితే ఇంతకు మించి తాను ఈ విషయంలో ఏమీ చెప్పలేనని అతను తెలిపాడు.

కాగా మరో మావోయిస్టు మొగిలిచెర్ల వెంకటరాజు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. వికాస్ 1990లో రాడికల్ సంఘంలో చేరాక అంచలంచలుగా ఎదిగి పీపుల్స్ వార్‌లో కీలక సభ్యుడుగా ఎదిగాడు. 1995లో ఇతను మహాదేవ్‌పూర్ ఏరియా కమాండర్‌గానూ 1998లో డి సిఎంగానూ 2003లో జిల్లా కార్యదర్శిగానూ 2005లో ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల కార్యదర్శిగానూ, 2007లో దండకారణ్య స్పెషల్ జో నల్ కమిటీ బాధ్యదలు నిర్వహించాడు. 2015 నుంచి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా వున్నాడు. ఇతని భార్య మంజుల 2024లో పోలీసులకు లొంగి పోయిం ది. అనారోగ్య సమస్యలతో పాటు మావోయిస్టు పార్టీలో తెలెత్తిన అంతర్గత సమస్యల వల్ల చందు లొంగిపోయి నట్లు డిజిపి తెలిపారు. కాగా చందు భార్య తోడెం గంగ ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం గ్రామానికి చెందిన వ్యక్తి. నిరక్ష్యరాస్యురాలైన గంగ 2004లో మావోయిస్టు పార్టీలో చేరారు. 2019లో చందుతో వివాహం జరిగింది. 2004 నుంచి అనేక హోదాల్లో పనిచేసిన గంత జనతన సర్కారులో కీలక బాధ్యతలు నిర్వహించింది. 2016లో దండకారణ్య స్పెషల్ జోన్ కార్యదర్శిగానూ 2021లో దక్షిణ బస్తన్ డివిజనల్ సెక్రటేరియట్ సభ్యురాలిగా వున్నారు. కొంత కాలం గా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గంగ పార్టీలో తలెత్తిన సంక్షోభం వల్ల లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు. కాగా ముగ్గురి పేరిట వున్న తలా 20 లక్షల రూపాయల రివార్డును వారికి డిజిపి అందజేశారు.

**నక్సలిజానికి కాలం చెల్లింది..**

**రాష్ట్రంలో నక్సలైట్లు మిగిలిన 72 మందే**

కాగా నక్సలిజానికి కాలం చెల్లిందని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. నక్సలైట్లు ఆయుధాలు పట్టుకుని అడవుల్లో వుండడం కన్నా జనంలో వచ్చి ప్ర భుత్వ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 412 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో ఏడుగు రు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక డివిజనల్ కమిటీ కార్యదర్శి, ఎనిమిది మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 34 మంది ఏరియా కమిటీ సభ్యులు వున్నారని ఆయన తెలిపారు. నక్సలైట్లు ఇంత భారీ సంఖ్యలో లొంగిపోవడం వెనుక పోలీసుల సమిష్టి వ్యూహం వుందని, ప్రభుత్వ ప్రోత్సాహం వుందని ఆయన తెలిపారు. ఇది మావోయిస్టులపై పోలీసుల విజయంగా డిజిపి తెలిపారు. మావోయిస్టు పార్టీలో జాతీయ స్థాయిలో 72 మంది అ జ్ఞాత కేడర్‌లో వున్న వారు తెలంగాణకు చెందిన వారు వుండగా, 12 మంది కేంద్ర కమిటీ సభ్యుల్లో పది మంది తెలంగాణ వారే వున్నారని డిజిపి తెలిపారు.

ఇక తెలంగాణ వరకు వస్తే ఇక్కడ 73 మంది నక్సలైట్లు వుండగా ఇందులో 61 మంది ఇతర రాష్ట్రాల వారు 12 మంది తెలంగాణ వా రు వున్నారని ఆయన వెల్లడించారు. మావోయిస్టులు జనంలోకి రావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. లొంగిపోయిన వారికి రివార్డులు ఇవ్వ డంతో పాటు సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిజి స్వాతి లక్రా, ఇంటెలిజెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్, ఎస్ఐబి ఐజి సుమతి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లతో కాంగ్రెస్ రంగు బట్టబయలు

### ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు కె. లక్ష్మణ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** బిసి రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ రంగు బయటపడిందని, చిత్తశుద్ధి లేదని తెలిసిందని బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ విమర్శించారు. రిజర్వేషన్ల అంశం న్యాయ సమీక్షకు వెళుతుందని తెలిసినా కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరించారని, దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వహించాలని పేర్కొన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ వత్తిడికి లొంగి బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడారని, చివరకు బిసిలను వంచించారని ఆయన విమర్శించారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేశామని చెప్పి, కోర్టు తీర్పులను నెపంగా వాడుకుని బిసిల ఓట్లు దండుకోవాలని ప్రయత్నం చేసిందే తప్ప కాంగ్రెస్‌కు బిసిలపై ప్రేమ లేదని ఆయన విమర్శించారు. ప్రజలను ముఖ్యంగా బిసి వర్గాలను రెచ్చగొట్టే రాజకీయ యత్నం అని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నలు సంధించారు. మీరు కామారెడ్డి డిక్లరేషన్‌లో బిసి సబ్‌ప్లాన్‌కి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు, ఇప్పుడు ఏ కోర్టులు మీకు అడ్డం వచ్చాయి? ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రతి ఏటా ఇరవై వేల కోట్లు బడ్జెట్‌లో బిసిల సంక్షేమం ఖర్చు పెడతామని చెప్పారని, అంటే ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లు ఖర్చు చేయాలని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు బడ్జెట్‌లో నాలుగు శాతం కూడా కేటాయించలేదని, దీనికి ఏ కోర్టు అడ్డుపడిందని ఆయన ప్రశ్నించారు. మీకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే సామాజిక న్యాయం జరగాలని చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు ప్రభుత్వ సివిల్ కాంట్రాక్ట్, కన్‌స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్‌లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేక పోయారని ఆయన ప్రశ్నించారు.

ఆనాడు బిఆర్ఎస్ తెలంగాణ సెంటిమెంట్, తెలంగాణ నిధులు, నీళ్ళు, నియామకాలు అంటూ లక్షల కోట్ల కాంట్రాక్టులు ఎవరికి అప్పగించిందో తెలంగాణ సమాజం ఇప్పుడు అర్థం చేసుకుంటోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి పని చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మద్యం షాపుల లైసెన్సులలో గౌడ్‌లకు ఉన్న రిజర్వేషన్లు పదిహేను శాతం నుంచి ఇరవై ఐదు శాతానికి పెంచుతామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఎందుకు పెంచలేదని లక్ష్మణ్ ప్రశ్నించారు. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు మారుస్తామని హామీ ఇచ్చినా ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. మంగలి, స్వర్ణకారులు, కమ్మరి, వడ్రంగులు, రజకులు, కుమ్మరులకు తొంభై శాతం సబ్సిడీతో టూల్ కిట్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినా ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి దేశ వ్యాప్తంగా చేపట్టిన పిఎం విశ్వకర్మ యోజన ద్వారా ముప్పై లక్షల కుటుంబాలకు ఆధునిక టూల్ కిట్లు ఉచితంగా పంపిణీ చేసిందని లక్ష్మణ్ వివరించారు. బీహార్‌లో బిసి వర్గాలన్నీ ఎన్డీయే వైపు మొగ్గు చూపుతున్నాయని, అన్ని వర్గాల మద్దతుతో ఎన్డీయే విజయం సాధించనున్నదని ఆయన తెలిపారు.

# విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట టీచర్ల సర్దుబాటు

### మిగులు ఉపాధ్యాయులకు డిప్యూటేషన్‌తో అడ్జెస్ట్‌మెంట్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులున్న స్కూల్స్‌కి టీచర్లను అదనంగా పంపించి బోధనకు ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాల విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల ఎక్కువ మంది విద్యార్థులు చేరడం.. మరికొన్ని చోట్ల విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండటంతో.. విద్యార్థులు ఎక్కువగా చేరి పాఠశాలలకి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో సర్దుబాటు చేశారు. రాష్ట్రంలోని 7,364 పాఠశాలల్లో టీచర్ల కొరత నివారణకు సర్‌ప్లస్ టీచర్లను సర్దుబాటు చేశారు. ఈ విద్యాసంవత్సరం రాష్ట్రంలో 7,364 బడుల్లో టీచర్ల కొరత సమస్య ఉన్నట్లు తేలగా.. రాష్ట్ర వ్యాప్తంగా 21వేల మంది మిగులు టీచర్లున్నట్లు విద్యాశాఖ లెక్కతేల్చింది. టీచర్ల కొరత సమస్యను నివారించేందుకు సర్‌ప్లస్ టీచర్ల సర్దుబాటును విద్యాశాఖ పూర్తిచేసింది. రాష్ట్రంలో 24,227 సర్కారు స్కూళ్లున్నాయి. వీటిల్లో మొత్తం 1,04,605 మంది టీచర్లు పనిచేస్తున్నారు. అయితే మంజూరుచేసిన పోస్టులను ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో టీచర్లను సర్దుబాటుచేసేందుకు విద్యాశాఖ జీవో 25ను జారీచేసింది. ఈ జీవో ప్రకారం టీచర్ల కొరత గల స్కూళ్లకు మిగులు టీచర్లను సర్దుబాటు చేసింది. రాష్ట్రంలో 16,448 ప్రాథమిక బడులుంటే 40,571 మంది టీచర్లున్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా 11,232 మంది సర్‌ప్లస్ టీచర్లు తేలారు. 3,102 ప్రాథమికోన్నత బడులుంటే, వాటిల్లో 12,823మంది పనిచేస్తుండగా, 2,144 మంది మిగులు టీచర్లున్నారు. అయితే రాష్ట్రంలో మిగులు టీచర్లున్న స్కూళ్లు 1,519గా తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా 4,677 హైస్కూల్స్ ఉంటే వాటిల్లో 51,211 టీచర్లున్నారు. ఈ బడుల్లో 7,764 మంది మిగులు టీచర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించి సర్దుబాటు చేశారు.

## కవిత మాయలో నిరుద్యోగులు పడొద్దు

### బిజెపి, బిఆర్ఎస్ నాయకులు బిసి ద్రోహులు: ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త:** కవిత తన రాజకీయ జీవితం కోసం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోంది,కవిత మాయలో నిరుద్యోగులు పడొద్దని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పిలుపునిచ్చారు. సిఎల్‌పిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కవిత వంటా వార్పు క్రాస్ రోడ్డులో కాదు, మీ బాపు ఉన్న ఫామ్ హౌజ్ ముందు చేయాలని సలహా ఇచ్చారు.పేపర్లు అమ్ముకుని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న వాళ్ల ఇంటి ముందు నిరసన చేపట్టు అని కోరారు.ఆనాడు నిరుద్యోగులకు అన్యాయం జరిగినప్పుడు కవిత ఏం చేసింది? ఎక్కడుంది?కనీసం నిరుద్యోగుల కోసం ఒక్క మాట మాట్లాడని కవిత, ఇప్పుడు వారికోసం దీక్షలు చేస్తాననడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు..నోటిఫికేషన్లు రాకా, వేసిన నోటిఫికేషన్లను కోర్టు కేసుల్లో ఇరికించి, నిరుద్యోగులతో చెలగాటం ఆడినప్పుడు కవిత ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. రాజకీయ పబ్బం,ప్రచారం కోసం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దు.కోర్టు ఆదేశాల మేరకు పకడ్బందీగా పరీక్ష నిర్వహించి, నియామకాలు పూర్తి చేసిన ప్రజా ప్రభుత్వంపైన కవిత ఆడిపోసుకోవడం దారుణమని అన్నారు. కోచింగ్ సెంటర్ల యజమానులు కొందరు కవిత తో కలిసి రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు.ఇప్పటికే 60 వేలకుపైగా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేశామని, ప్రస్తుతం కొన్ని శాఖలు నోటిఫికేషన్లు సిద్ధం చేస్తున్నాయని తెలిపారు.భవిష్యత్తులో అనేక నోటిఫికేషన్లు రాబోతున్నాయని ఆయన చెప్పారు.నిరుద్యోగులంతా రాజకీయ కుట్రలకు దూరంగా ఉంటూ,పరీక్షల కోసం సన్నద్ధం కావాలని కోరుతున్నామనిచెప్పారు. కల్వకుంట్ల కుటుంబంతో కమలం దోస్తీ ఏంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసుసిఎం రమేష్ చెప్పిన విషయాన్నే కెసిఆర్ కూతురు కవిత కూడా చెప్పింది కదా అని ఆయన గుర్తుచేశారు. ధర్మపురి అర్వింద్ నోరు ఉందికదా అని అడ్డగోలుగా మాట్లాడితే జనం తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో న్యాయంపోరాటం చేస్తున్నారని ఆయన కితాబు ఇచ్చారు.ధర్మపురి అరవింద్ నువ్వు బిసి బిడ్డవై ఉండి బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉంటే ఆమోదించాలని ఒత్తిడి చేయలేని అశక్తుడివి అని విమర్శించారు. నువ్వు కనీసం మాట కూడా మాట్లాడలేని నువ్వు..బిసి ద్రోహివి అని నిందించారు.

## రైతులకు ఉల్లి కన్నీళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉల్లి పంట రైతులకు కన్నీరు తెప్పిస్తోంది. ఇటీవల కాలంలో ఉల్లిపంటకు ధర భారీగా పతనం అయింది. కొన్ని రోజుల క్రితం వరకూ భారీ వర్షాలతో చాలా చోట్ల పంట దెబ్బతింది. దీంతో దిగుబడులు తగ్గాయి. రైతులు ఉల్లి దిగుబడులను మార్కెట్‌కు తరలించి విక్రయిచడానికి సిద్ధం కాగా, ధరలు పడిపోయాయి. దీంతో మార్కెట్లో ఉల్లి చాలా తక్కువకు అడుగుతున్నారు. రాష్ట్రంలోని సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో ఉల్లి సాగు చేస్తున్నారు. పంట వేయడం దగ్గర నుండి ఇప్పటి వరకూ ఉల్లి రైతులు కష్ట, నష్టాలకు గురిఅవుతూనే ఉన్నారు. ఉల్లి నాటే సమయంలో వర్షాలు అతలాకుతలం చేశాయి. మళ్లీ ఉల్లిని సాగు చేసి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన నేపథ్యంలో ఆ పంట బాగానే చేతికి వచ్చింది. అయితే అమ్ముకుందామనే సరికి తీవ్ర నిరాశ ఎదురైంది. పెట్టుబడులైనా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా డిమాండ్ను బట్టి రేటు ఇచ్చే పరిస్థితిలో లేదు. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదని ఆందోళన చెందుతున్నారు.

# నేడు కూడా మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవడానికి.. శనివారం పంచమి మంచి రోజు కావడంతో దరఖాస్తుల స్వీకరణకు అనుమతి ఇవ్వాలని వస్తున్న అభ్యర్థనలకు స్పందించిన ఎక్సైజ్ శాఖ రెండో శనివారం సెలవు ఉన్నప్పటికి దరఖాస్తులను తెలంగాణ వ్యాప్తంగా తీసుకోవడానికి ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రతి నెలలో రెండోవ శనివారం తెలంగాణలో సెలవు. కాని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు వినాయక చవితి సందర్భంగా సెలవు ఇచ్చారు. ఈ నెల 11 శనివారం ఈ జిల్లాల వారికి వర్కింగ్ డేగా వర్తింప చేశారు.కాని మిగిలిన జిల్లాలకు మాత్రం రెండో శనివారం సెలవు ఉంది.హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 11 శనివారం వర్కింగ్ డేగా ఉంది. ఈ మూడు జిల్లాల్లో మద్యం షాపులకు దరఖాస్తులు వేయడానికి అవకాశాలు ఉన్నాయి. కానీ తెలంగాణలోని మిగిలిన జిల్లాల్లో రెండవ శనివారం సెలవు కావడంతో దరఖాస్తులు తీసుకునే అవకాశం లేదు.దీంతో చాల మంది మద్యం షాపులకు దరఖాస్తులను శనివారం మంచి రోజు పంచమి కావడంతో దరఖాస్తులు స్వీకరిం చాలని వివిధ జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఎక్సైజ్ శాఖ స్పందించి తెలం గాణ లోని అన్ని జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

**దరఖాస్తుల లక్ష్యాల కోసం ప్రయత్నాలు చేయండి: డిప్యూటీ కమిషనర్ అనిల్‌రెడ్డి**

హైదరాబాద్ డివిజన్‌లోని మద్యం దుకాణాలకు దరఖాస్తుల లక్ష్యాలు చేరుకునేవిధంగా ఎక్సైజ్‌శాఖ సిబ్బంది తగురీతిలో ప్రయత్నాలు చేయాలని డిప్యూటి కమిషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్‌లో ఉన్న 11 ఎక్సైజ్ స్టేషన్ల ఉన్నాయి. 179 మద్యం షాపులు ఉన్నాయి.ఈ మద్యం షాపులకు ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని ? చివరి వరకు ఎన్ని వస్తాయి అనే అంశాలపై సీఐలు, ఎస్సైలతో డిప్యూటీ కమిషనర్ రివ్యూ నిర్వహించారు. శనివారంతో పాటు సోమవారం నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని సీఐలు, ఎస్సైలు సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వీటితోపాటు చాల మంది దరఖాస్తులు చేస్తాం అంటున్నారని, అంచనాలకు మించి దరఖాస్తులు వచ్చె అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నామని ఎక్సైజ్ సీఐలు, ఎస్సైలు డిప్యూటి కమిషనర్‌కు చెప్పారు.ఈ నెల 18 వరకు దరఖాస్తులకు అవకాశం ఉందని చివరి మూడు రోజులుప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవడానికి అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు.

# నవంబరు 26 నుంచి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో




ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరిస్తున్న బయాస్, ఆనంద్, శుశ్రుతకుమార్, ఉదయ్, నాయుడు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికీ ప్రోటీన్లపై అవగాహన ఉండా లని, శరీరానికి తగిన పోషణ, ఆరోగ్యం ఉండాలంటే కోడి గుడ్లు తినాలని వక్తలు పిలుపు నిచ్చారు. పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యు ఫ్యాక్చ రర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.జి. ఆనంద్, ప్రత్యేక అతిథిగా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్ శుశ్రుత కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నవంబర్ 26 నుంచి 28 వరకు దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ అయిన పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో -2025 17వ ఎడిషన్‌ను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఎక్స్‌పోలో 50 దేశాలకు చెందిన 500 మంది ఎగ్జిబిటర్లు, 50 వేల మందికి పైగా సందర్శకులు పా ల్గొంటారని పౌల్ట్రీ బ్రీడింగ్, ఆటోమేషన్, వెటెరినరీ సైన్స్, సుస్థిర ఫార్మింగ్ లాంటి విషయాల్లో వస్తున్న అత్యాధునిక ఆవిష్కరణల గురించి ఇందులో చర్చిస్తారు. అలాగే నవంబరు 25న ఒక ప్రత్యేక నాలెడ్జ్ డేను హైదరాబాద్ నోవోటెల్‌లో నిర్వ హిస్తారు. మన దేశంలో పెరుగుతున్న ప్రోటీన్ లోపాన్ని అరికట్టాలన్నా.. అందరికీ అందు బాటులో, తక్కువ ధరలో పోషకాహారం ఇవ్వాలన్నా కోడిగుడ్ల పాత్ర కీలకమని అవగా హన కల్పించారు. ప్రకృతి అందించిన సంపూర్ణ ఆహారంగా నిపుణులు చెప్పే కోడిగుడ్లలో అత్యంత నాణ్యమైన ప్రోటీన్లు, విటమిన్లు, అవసరమైన మినరల్స్ అన్నీ ఉంటాయని, అందువల్ల పిల్లల నుంచి పెద్దలు, వృద్ధులు, అనారోగ్యం నుంచి కోలుకునే రోగులవరకు అందరికీ ఇవి అత్యంత ఉత్తమమైన ఆహారమని చెప్పారు. కార్యక్రమంలో వెట్ కాలేజి డీన్ డాక్టర్ ఉదయ్, ఎపెడా ఏజీఎం ఆర్. పి. నాయుడు, ఎఫ్ఎస్ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ బాలునాయక్, తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్‌రెడ్డి, పి. చక్రధరరావు, పౌల్ట్రీ ఇండియా, సురేష్ చిట్టూరి శ్రీనివాస్, డాక్టర్ బాలస్వామి పాల్గొన్నారు.

## దీపికా పదుకొణే 8 గంటల వర్క్.. సంచలన కామెంట్స్ వైరల్


దీపికా పదుకొణే


ఈ మధ్య కాలంలో ఇండియన్ సినిమా దగ్గర సెన్సేషన్ గా వైరల్ అయ్యిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది దీపికా పదుకోణే అనే చెప్పాలి. పలు సినిమాల నుంచి ఆమెని తొలగించడం ఆమె పెట్టిన కండిషన్స్ వంటివి వైరల్ గా మారాయి. అయితే అవి అప్పటికి టాక్ మాత్రమే కానీ అసలు దీనిపై ఆమె ఓపెన్ అయ్యి మళ్ళీ చేసిన పలు షాకింగ్ కామెంట్స్ వైరల్ గా మారాయి. దీనితో ఆమె కేవలం 8 గంటలు మాత్రమే షూటింగ్ లో పాల్గొంటాను అని చెప్పింది నిజమే అని తెలిపింది. అయితే ఇండియన్ సినిమా దగ్గర ఎంతో మంది సూపర్ స్టార్ హీరోలు కూడా కేవలం 8 గంటలు మాత్రమే వర్క్ చేస్తారు, వీకెండ్స్ షూటింగ్ లో పాల్గొనరు ఈ విషయం ఎందుకు హెడ్ లైన్స్ ఎక్కలేదు అనేది మాత్రం అర్ధం కాదని ఆమె తెలిపింది. అంతే కాకుండా ఇండియన్ సినిమాపై కూడా పలు సంచలన కామెంట్స్ చేయడం జరిగింది. మన ఇండస్ట్రీ ఒక వ్యవస్థ లేని ఇండస్ట్రీ అని ఒక సిస్టం ఇక్కడికి తీసుకురావాలని కామెంట్స్ చేయడం జరిగింది. దీనితో తన నుంచి ఈ షాకింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి.

## 'డ్యూడ్' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్
### ఈవెంట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



రంగనాథన్, మమిత బైజు, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' టాప్ లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రైలర్ లాంచ్ లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతున్న 'డ్యూడ్' ఈ సీజన్‌ను నవ్వులు, మ్యూజిక్, ఎమోషన్స్‌తో అలరించనుంది.
ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమా ప్రమోషన్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందంగా ఉంది. ఈవెంట్లకు వెళ్తున్నప్పుడు ఆడియన్స్ ఇంత పెద్ద స్థాయిలో రావడం నాకు చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ఇంత ప్రేమని అందిస్తున్న ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రి మూవీ మేకర్స్ నవీన్‌కి రవికి థాంక్యూ. మైత్రి మూవీ మేకర్స్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ ఇన్ ఇండియా. సినిమాల్లో చాలా డ్రామా ఎమోషన్ ఉంటుంది. మీరు ఊహించని ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమాలో అద్భుతమైన క్యారెక్టర్ చేసిన శరత్ కుమార్‌కి థాంక్యూ ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. యూత్ తో పాటు ఫ్యామిలీస్ సినిమాని ఇష్టపడతారు. దీపావళికి సినిమా రిలీజ్ అవుతుంది. ఈసినిమాతో పాటు రిలీజ్ అవుతున్న తెలుసు కదా, మిత్రమండలి, కేర్యాంప్, సినిమాలు అద్భుతంగా ఆడాలనికోరుకుంటున్నాను.'డ్యూడ్' సినిమా కచ్చితంగా తెలుగు ఆడియన్స్‌కి నచ్చుతుంది. యాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. 'డ్యూడ్' సినిమా ఒక మంచి వైబ్. ట్రైలర్లో మీరు చూసింది 10 శాతమే. ఈ సినిమా గ్యారంటీ హిట్టు. ఈ సినిమాలో చాలా మంచి ఎంటర్టైన్మెంట్ ఉంది. చాలా కొత్త కథ ఇది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. రవికి థాంక్యూ. ప్రదీప్ ఈ సినిమాతో అందరినీ ఎంటర్టైన్ చేస్తాడు. ఇది హోల్సమ్ ఎంటర్టైనర్. దీపావళికి వస్తున్న సినిమాలన్నీ కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అందరూ థియేటర్స్‌లో సినిమా చూసి ఎంజాయ్ చేయాలని ఆశిస్తున్నాను.

## ఎస్ఎల్‌వి సినిమాస్ ఫారిన్ షెడ్యూల్ ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హోల్సమ్ ఎంటర్‌టైనర్ ఆర్‌టి76 చేస్తున్నారు. ఎస్ఎల్‌టి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్‌కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. టీమ్ ప్రస్తుతం కీలక ఫారిన్ షెడ్యూల్‌కి షిఫ్ట్ అయ్యింది. గత కొన్ని రోజులుగా స్పెయిన్‌లోని వాలెన్సియా, సమీప దీవుల్లో లొకేషన్ రికీ పనులు పూర్తి చేశారు. ఈ రోజు నుంచి షూటింగ్ ప్రారంభమవుతోంది. అనంతరం జెనీవా, ఫ్రాన్స్‌లో కూడా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మొత్తం 25 రోజుల ఈ షెడ్యూల్‌లో కీలక టాకీ పార్ట్‌లతో పాటు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీతో రెండు పాటలు చిత్రీకరించబోతున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్‌తో ఫుల్‌ప్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీని ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. టైటిల్, ఫస్ట్ లుక్, ఇతర నటీనటుల వివరాలు త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు. తారాగణం: రవితేజ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కిశోర్ తిరుమల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్, డివోపి: ప్రసాద్ మూరెళ్ల, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్ ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విజయ్ కుమార్ చాగంటి, పీఆర్వో: వంశీశేఖర్

## రాజమౌళి పుట్టినరోజున ఒకే ఒక్కడు అంటూ మహేశ్ బాబు ట్వీట్



**రాజమౌళి** 52వ పుట్టినరోజు సినీ ప్రముఖుల నుంచి వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు 'ఒకే ఒక్కడు' అంటూ మహేశ్ బాబు ట్వీట్
తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈరోజు తన 52వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్ హీరో మహేశ్ బాబు కూడా ఆయన బర్త్ డే విషెస్ తెలిపారు. రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ ప్రత్యేకమైన పోస్ట్ చేశారు. ఒకే ఒక్కడు ఎస్.ఎస్. రాజమౌళికి జన్మదిన శుభాకాంక్షలు! మీకు భవిష్యత్తులో అన్నీ ఉత్తమంగానే జరగాలని ఆశిస్తున్నాను. అద్భుతమైన పుట్టినరోజు జరుపుకోండి సర్' అంటూ మహేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో ఎస్ఎస్ఎంబి 29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహేశ్ చేసిన పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

## 'మిత్రమండలి'సినిమా చూసి ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు


నిర్మాతలు : కళ్యాణ్ మంతెన. భాను ప్రతాప

**నిర్మాతలు** కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప.. ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో నిర్మాతలు కళ్యాణ్ మంథిన, భాను ప్రతాప మీడియాతో ముచ్చటించారు. వారు చెప్పిన విషయాలు, విశేషాలు. **'మిత్ర మండలి' కథ మీ వద్దకు ఎలా వచ్చింది? ఈ జర్నీ ఎలా ప్రారంభమైంది.**

బన్నీవాస్ మాకు మంచి స్నేహితులు. గీతా ఆర్ట్స్‌లో మేం చాలా కాలం ఆయనతో పాటుగా పని చేశాం. "కోటబొమ్మాళీ, పీఎస్, ఆయ్, తండేల్, సింగిల్" ఇలా చాలా చిత్రాల్ని చేశాం. వాసు ఈ కథతో చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. ఓ సారి మా ఇద్దరినీ ఈ కథ వినమని చెప్పారు. కళ్యాణ్ ఎక్కువగా వ్యాపారాల్లో బిజీగా ఉంటారు. మేం ఇద్దరం ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేయాలని అనుకున్నాం. ఆ టైంలో ఈ కథను విన్నాం. ఈ మూవీతో పాటుగా మరో రెండు ప్రాజెక్టుల్ని కూడా స్టార్ట్ చేశాం. వాసు వల్లే ఈ కథ మాకు వచ్చింది.

**దర్శకుడు విజయేందర్ గురించి చెప్పండి?**

విజయేందర్ మంచి దర్శకుడు. అనుదీప్, మ్యాడ్ కళ్యాణ్, ఆదిత్య హాసన్‌లతో విజయేందర్ పని చేశాడు.

**దీపావళికి పోటీ చాలానే ఉంది కదా?**

దీపావళి పండుగ వాతావరణంలో ఎన్ని మంచి చిత్రాలు వచ్చినా జనాలు చూస్తారు. మంచి సినిమాను ఆడియెన్స్ కచ్చితంగా చూస్తారు. ఆ నమ్మకంతోనే మా మూవీని దీపావళి సీజన్‌లోకి తీసుకు వస్తున్నాం.

## ఫంకీ టీజర్ విడుదల



థియేటర్లలో వినోదాల విందుకి హామీ ఇచ్చేలా చిగ'ఫంకీ' టీజర్. వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం'ఫంకీ'. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర టీజర్ తాజాగా విడుదలైంది. అనుదీప్ దర్శకత్వంలో వినోదం ఏ స్థాయిలో ఉంటుందో తెలిపేలా 'ఫంకీ' టీజర్ ఎంతో హాస్యభరితంగా, ఓ విందు భోజనంలా ఉంది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ దర్శకుడి పాత్రను పోషిస్తుండటం విశేషం. ఇందులో విశ్వక్ సరికొత్తగా కనిపిస్తున్నారు. కథానాయిక కయాదు లోహర్ తన అందంతో కట్టిపడేశారు. వీరి జోడి కొత్తగా, ఉత్సాహంగా కనిపిస్తూ.. తెరకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. టీజర్ లో భీమ్స్ సిసిరోలియో సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తనదైన నేపథ్య సంగీతంతో ప్రతి షాట్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. మొత్తానికి టీజర్ మళ్ళీ మళ్ళీ చూడాలి అనిపించేలా ఉండటమే కాకుండా, సినిమా పట్ల ప్రేక్షకుల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. దర్శకుడు అనుదీప్ శైలి ప్రత్యేక వినోదం టీజర్ లో అడుగడుగునా కనిపించింది. ఈసారి ఆయన రెట్టింపు వినోదాన్ని అందించబోతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. అనుదీప్ దర్శకత్వం వహించిన 'జాతిరత్నాలు' ఏ స్థాయిలో నవ్వులను పంచిందో తెలిసిందే. ఇప్పుడు అంతకుమించిన స్థాయిలో నవ్వులను పంచి, ప్రేక్షకులకు సరికొత్త వినోద విందుని అందించేలా దర్శకుడు అనుదీప్ 'ఫంకీ' చిత్రాన్ని మలుస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ కథనం యొక్క వేగాన్ని పదునుగా, ఆకర్షణీయంగా ఉంచుతుందని హామీ ఇస్తుంది. అలాగే రచయితలు అనుదీప్ కె.వి., మోహన్ సాటోల చమత్కారమైన రచన, హాస్యం యొక్క మరొక పొరను జోడిస్తుంది. సురేష్ సారంగం కెమెరా పనితనం 'ఫంకీ' టీజర్ ని మరింత అందంగా మలిచింది. చిత్ర కథకి తగ్గట్టుగా ప్రతి ఫ్రేమ్ అందంగా కనిపిస్తూ, విజువల్ గా అద్భుతంగా ఉంది.

## ఆంధ్రా కింగ్ టీజర్ 12న రిలీజ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రోజు అంధ్ర కింగ్ తాలూకా టీమ్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్ర టీజర్‌ను అక్టోబర్ 12న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ పోస్టర్‌లో రామ్, భాగ్యశ్రీ ఇద్దరూ నవ్వుతూ కనిపించగా, వారి మధ్యలో ప్రొజెక్టర్ లైట్ బీమ్ కనిపించడం సినిమాటిక్ థీమ్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే వివేక్ మెర్విన్ అందించిన మొదటి రెండు పాటలతో టీం హ్యూజ్ హైప్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే ద్వారా రామ్ తన సింగింగ్ డెబ్యూ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ పాట ప్రేక్షకుల మనసులను దోచుకుని బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ పాట పప్పీ షేమ్ డిఫరెంట్వైబ్ తో అదిరిపోయింది. ఈ సాంగ్‌కి రామ్ స్వయంగా వాయిస్ ఇచ్చారు. ఉపేంద్ర ఈ చిత్రంలో సూపర్ స్టార్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివిగణేష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తు న్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్.

## బాక్సాఫీస్ వద్ద 'కాంతార చాప్టర్ 1' ప్రభంజనం




'కాంతార: చాప్టర్ 1 చిత్రం విడుదలైన 9 రోజుల్లోనే రూ.509 కోట్ల గ్రాస్ వసూళ్ల కొత్త పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది చిత్ర యూనిట్.
వీకన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'కాంతార: చాప్టర్ 1' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి రోజు నుంచే వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా ఈ సినిమా మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. విడుదలైన కేవలం9 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 509 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందని చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, అంచనాలకు మించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని, చిత్రయూనిట్ ఈ భారీ వసూళ్ల వివరాలతో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'కాంతార' మొదటి భాగానికి ముందు జరిగిన కథాంశంతో తెరకెక్కిన ఈ ప్రీక్వెల్, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.
మరోవైపు, ఈ వారాంతంలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఏమీ లేదు. దీంతో 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి థియేటర్లలో అడ్డే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమా కలెక్షన్లు మరింత పెరిగి, రానున్న రోజుల్లో ఇంకెన్నో కొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## 'డ్యూడ్'లో చాలా క్రూషియల్ క్యారెక్టర్ చేశా: శరత్‌కుమార్



లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ప్రేమలు అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**డ్యూడ్ కథ వినప్పుడు ఎలా అనిపించింది?**

కథలో ముఖ్య భాగమయ్యే పాత్రలు చేయడానికి ఇష్టపడతాను. డైరెక్టర్ కీర్తిశ్వరన్ డ్యూడ్ కథ చెప్పారు. కథ అద్భుతంగా వుంది. ప్రదీప్‌కి అంకుల్ గా కనిపిస్తాను. నా పాత్ర కథలో చాలా క్రూషియల్. చాలా కొత్త పాయింట్. ఒక ఫ్యామిలీలో ఇలాంటి ఒక మేటర్ జరిగితే సొసైటీ ఎలా రియాక్ట్ అవుతుందనే కోణంలో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు.

ఈ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది?

ఈ క్యారెక్టర్ చేయడం చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది. చాలా డిఫరెంట్ షేడ్స్ వుంటాయి. అలాంటి క్యారెక్టర్ ని ప్లే చేయడం కూడా చాలా డిఫికల్ట్.

**డ్యూడ్ ఎలాంటి ఫిల్మ్?**

ఇది చాలా ఎమోషనల్ ఫిల్మ్. ఆడియన్స్ చాలా కొత్తగా ఫీల్ అవుతారు.

**మ్యూజిక్ గురించి?**

సాయి అభ్యంకర్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా ట్యాలెంటెడ్ కంపోజర్. ఈ సినిమాకి తన మ్యూజిక్ బిగ్ ఎసెట్.

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**

మైత్రీ మూవీమేకర్స్ చాలా పెద్ద ప్రొడ్యూసర్స్. డైరెక్టర్ కి కంప్లీట్ ఫ్రీడమ్ ఇచ్చారు.

**మీ డ్రీం రోల్?**

సుభాస్ చంద్రబోస్ బయోపిక్ చేయాలని వుంది. ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నాను .

## శ్రీ పద్మాలయ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర'



బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ఎర్రచీర'. ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించింది. 'ఎర్రచీర' మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒకముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే ఈ సినిమాలో హారర్ సన్నివేశాలు ఎక్కువ ఉన్న కారణంగా ఈ సినిమా చూసిన సెన్సార్ వారుతి సర్టిఫికెట్ ఇచ్చారు. హార్ట్ పేషెంట్స్ ఈ సినిమానికి చూడటానికి వచ్చినప్పుడు మాత్రం తగు జాగ్రత్తలు తీసుకుని రావలసిందిగా చిత్ర దర్శకుడు సుమన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలో ఒకరైన ఎన్. వి.వి. సుబ్బారెడ్డి ( సుభాష్) మాట్లాడుతూ, 'సినిమా కంటెంట్ డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో ఈ సినిమాని కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్ గా నిలుస్తాయి అన్నారు.

# చేనేతకు ఫ్యాషన్ జోడించి !

ఫ్యాషన్‌పై ఇష్టం, పేరునన సంస్థల్లో చదువు, సాధించిన నైపుణ్యం.. తమకు ఉపాధినిస్తే చాలనుకోలేదు వాళ్లు. చేనేతకు చేయూత నివ్వాలను కున్నారు. తరతరాలుగా నేతపనిని నమ్ముకున్న హ్యాండ్‌లూమ్- హ్యాండ్ క్రాఫ్ట్స్ కళాకారులతో కలిసి పనిచేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపు తున్నారు. కొంరు నిఫ్ట్ పూర్వ విద్యార్థినులు. తాజాగా నిఫ్ట్-హైదరాబాద్ నిర్వహిం చిన ఛాప్-2025 కార్యక్రమంలో పాల్గొన్న వారిని గూర్చి తెలుసుకుందాం.

**ఉపాధి కల్పిస్తూ..** నేను బెంగళూరు నిఫ్ట్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ పూర్తి చేసి కొన్ని ఉద్యోగాలు చేశాను. అమ్మా నాన్నలకు మెత్తగా, అనుకూలంగా ఉండే చేనేత దుస్తులు కొనాలను కునేదాన్ని ఎప్పుడు వెతికినా చైనా సిల్క్ తయారైనవే ఎక్కువగా కనిపించేవి. దీనికి తోడు మార్కెట్ అంతా చేనేత పేరుతో నకిలీలే. దీనితో నేనే నాణ్యమైన




చేనేత వస్త్రాలను తయారు చేయాలనుకున్నా. ఇందు కోసం నేత కార్మికులతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నా. కర్ణాటకలో ఐదువేలమంది రిజిస్టర్డ్ వీవర్స్ ఉన్నారు. వీరిలో చాలామందికి ఉపాధిలేక వాచ్‌మెన్‌లుగా, సెక్యూరిటీ గార్డులుగా.. చిన్న చన్ని ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వీరిలో 18 మందిని ఎందుచుని ఏడాదిన్నర నక్రితం పని మొదలుపెట్టా. మా యూనిట్‌లో తయారైన వస్త్రాల్లో పట్టుతో పాటు నూలు చీరలూ, ఇతర హ్యాండ్‌లూమ్ దుస్తులు ఉన్నాయి. వీటిని అమేనమందుకు నగరంలో 'సెవన్ శారీస్' పేరుతో ఓ స్టోర్ కూడా ప్రారంభించా. సంప్ర దాయ పనికి పదును పెట్టుకుని ఆధునికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్నా. మా దుస్తులకు తక్కువకాలంలోనే ఆదరణ లభించడంతో నేతన్న లంతా పని ఆధారంగా నెలకు 18-40 వేల రూపాయలను సంపాదించు కోగలుగుతున్నారు.

**యువతకు చేరువగా..** -గిని జైన్, ముంబయి మనదేశ నేత పనితనానికి ప్రపంచస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. అయితే, దానికి సరైన ఆదరణ దక్కాలంటే ఆధునిక పోకడలనూ అర్థం చేసుకుని ముందుకు సాగాలి. 2021లో జోధ్‌పుర్ నిఫ్ట్ నుంచి ఫ్యాషన్ మేనేజ్‌మెంట్‌లో



పట్టా అందు కున్నా. చేనేతను పాశ్చాత్య, ఫ్యూజన్ శైలిలోకి మార్చి ప్రపంచ స్థాయి వినియోగ దారుల్ని ఆకట్టుకోవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నా. ఇంజీనియస్ క్లాతింగ్ పేరుతో సంస్థను ఆరంభించి వివిధ ప్రాంతాల్లోని నేతకారులతో కలిసి పనిచేస్తున్నా. ప్రధానంగా గుజరాత్‌లోని భుజ్ ప్రాంతంలో వర్షాధార పంట అయిన కాలా కాటన్, పశ్చిమ్‌బంగలో చేనేత కార్మికులు నేసే హ్యాండ్‌స్పన్, చేత్తో నేసిన లినెన్‌తో అందమైన డిజైన్లతో యువతకూ దగ్గరవుతున్నాం. మేం తయారుచేసే ప్రతి వస్త్రానికి ప్రత్యేకం గా ట్యాగ్ ఉంటుంది. దీన్ని స్కాన్ చేస్తే వాడిని చేనేత వస్త్రం, ఏ ప్రాంతా నికి చెందినది ప్రత్యేకత ఏమిటి? సహా పూర్తి విరాలు ఉంటాయి. ఇది విశ్వసనీయతకు కీలకం. □



# మచాడోకు నోబెల్ శాంతి బహుమతి..

'నా దేశం కుప్పకూలుతుంటే. నేను ఇంట్లో కూర్చుని చూడలేను. ప్రజల జీవితాల్లో మార్పు రావాలి. బుల్లెట్ల బదులు ఎంచుకుందాం" దాదాపు పాతికేళ్ల క్రితం మరియా కొరీనా (మరియా కొరీనా మచాడో) చెప్పిన మాటలివి. నాటి నుంచి ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం ఆమె నిరంతరం పోరాడుతున్నారు.

అణచివేతలకు వెరవకుండా ప్రజల తరపున గళం వినిపిస్తూనే ఉన్నారు. నియంతృత్వ శృంఖలాల నుంచి దేశాన్ని కాపాడేందుకు ఆమె చేస్తోన్న ఈ పోరాటమే. ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారాన్ని అందించింది. ఈ ఏడాది నోబెల్ శాంతిమ (నోబెల్ శాంతి బహుమతి 2025)ని వెనెజువెలా విపక్ష నేత మరియాకు అవార్డులు అవార్డు ప్రకటించారు.

**స్వచ్ఛంద సంస్థతో మొదలై..** మరియా కొరీనా మచాడో 1967 అక్టోబరు 7న జన్మించారు. తల్లి కొరీనా పరిస్కా



సైకాలజిస్ట్. హెన్రిక్ మచాడో జులావోగా స్టీల్ వ్యాపారవేత్త. ఆమె పూర్వీకులు వెనెజువెలా స్వత పోరాటంలో కొనసాగుతుంది. మరియా ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ, ఫైనాన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. 1992లో వీధి బాలలు, అనాథ చిన్నారుల కోసం అటెనియా ఫౌండేషనన్‌ను స్థాపించారు. ఆ సమయ దేశద్రోహం, కుట్ర కేసులను ఎదుర్కొన్నారు.

**అత్యధిక మెజార్టీతో పార్లమెంట్..** 2002లో సుమేట్ అనే స్వచ్ఛంద సంస్థకు సహ వ్యవస్థాపకరాలిగా పనిచేశారు. ఓటింగ్ హక్కులను కాపాడటం, పారదర్శక ఎన్నికల నిర్వహణ కోసం పనిచేసిందో ఈ స్వచ్ఛంద సంస్థతో కలిసి పనిచేసిన ఆమె.. సొంతంగా వెంటే వెనెజు లిబరల్ పొలిటికల్ పార్టీని స్థాపించారు. 2010లో జాతీయ అసెంబ్లీకి పోటీ చేశా అత్యధిక ఓట్లు సాధించి విజేతగా నిలిచిన అభ్యర్థిగా చరిత్ర సృష్టించారు. 2011లో అసెంబ్లీలో అడుగుపెట్టారు.

**బహిష్కరణకు గుర్తై..** 2014 మార్చిలో వెనెజువెలలో తీవ్ర స్థాయిలో ఆందోళనలు జరుగుతున్నాయి జరిగిన ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్ సదస్సులో జరిగింది. అక్కడ వెనెజు గురించి ప్రసంగించారు. ఇది స్వదేశంలో పాలకులకు ఆగ్రహం తెప్పించింది. అన్ని నుంచి ఆమెపై ఒత్తిడి రావడంతో మరో ఏడాది పదవీకాలం ఉండగానే మరియాన అసెంబ్లీ నుంచి బహిష్కరించారు. అనంతరం ఆమెపై పలు కేసులు నమోదు చేశారు.

**నికోలస్ మదురోపై పోటీకి దిగి..** 2014 నుంచి 2021 వరకు స్థానిక రేడియో స్టేషన్‌లో ప్రసారకర్తగా పనిచేశారు. రా విశ్లేషణలకు సంబంధించిన టాక్ షోకు హోస్ట్ గా వ్యవహరించారు. 2023లో మళ్లీ రావచ్చారు. ప్రతిపక్ష పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో 90 శాతం మెజార్టీ సాధించారు. 2024లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురోకు పోటీగా ఆమె అభ్యర్థిత్వం కూడా ఖరారైంది. కానీ, కేసులు ఇతరత్రా ఆరోపణలు చూపించి వెనెజువెలా ప్రభుత్వం ఆమెపై 15 ఏళ్ల పాటు అనర్హత వేటు వేసి, దీన్ని ఆ దేశ సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోల్పోవాల్సి వచ్చింది.

**అజ్ఞాతంలో ఉంటూనే...** అనర్హత కారణంగా వైదొలిగిన ప్రజల పక్షాన పోరాడటం మాత్రం ఆమె ఆపలేదు. ప్రజాస్వామ్య హక్కుల కోసం డిమాండ్ చేస్తూ నియంతృత్వ పాలనపై ఆమె ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో మరియాను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆమెను విడిచిపెట్టి, సురక్షిత తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, నాటి నుంచి ఆమె ప్రజా జీవితంలో కన్పించట్లేదు. కానీ, సామాజిక మాధ్యమాల వేదికగా ప్రజలను చైతన్యపర్చేందుకు పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రజల కోసం ఆ చూపిన తెగువ ఎంతో మందిలో స్ఫూర్తి నింపిందని నోబెల్

# నచ్చిన రంగులో మెచ్చిన పైఠానీ

ఫ్యాషన్ ఫ్యాషన్



పరిచయమున్న ఫ్యాషనే అయినా... ఎన్నోసార్లు చూసినా తారలు ధరించారంటే వాటిపై మనసు పారేసుకునే అమ్మాయిలే ఎక్కువ. ఆకుపచ్చ గళ్లకు ఎరుపు, బంగారువర్ణాల బోర్డరు... దానిమీద నెమళ్ల మోటిఫ్లున్న చీరలో... నుదుటిన బొట్టు, ముక్కుకు ముక్కెరలో అచ్చమైన తెలుగమ్మాయిలా కనిపిస్తారు. 'క్వీన్ ఆఫ్ సిల్క్స్'గా పిలిచే పైఠానీ మహారాష్ట్ర చేనేత. అక్కడి పైఠాన్, నాసిక్ సమీపంలోని యోలా పట్టణాల్లో ఈ చీరలు రూపొందించబడ్డాయి. స్వచ్ఛమైన సిల్క్, బంగారు, వెండి దారాలు, భారీ జరీవర్క్, భిన్న ప్యాటర్న్ లతో వీటిని రూపొందించారు. వీటిని చీరలు కాదు 'మాస్టర్ పీస్'లు, మన సంస్కృతికి చిహ్నాలు అని చెబుతారంతా. ఇవి శాతవాహనుల కాలం నాటి నుంచి ఉన్నాయి. ఆదరణ పెరిగింది మాత్రం పేష్వాల కాలంలోనని చెబుతారు చరిత్రకారులు. పైఠానీని ధరించడాన్ని ఒకప్పుడు గౌరవంగా తమ హోదాకు గుర్తుగా భావించేవారట.వీటిలోనూ వాడే జరీ డిజైన్లు, రంగుల ఆధారంగా యోలా,మహారాణి, పేష్వాయి, హిమరూ.. ఇలా భిన్న పేర్లతో పిలుస్తుంటారు. గద్వాల నేతను కలగలుపుతూ వచ్చే 'గద్వాల పైఠానీ'కూడా ఉంది.









# పల్లీలు పాడవకుండా..



ఇడ్లీ, దోశ.. ఎందులోకైనా సూపర్గా ఉంటుంది. పల్లీపొడి కూరల్లో వేస్తే వాటికి రెట్టింపు రుచి వచ్చేస్తుంది. ఈ టేస్టీ టేస్టీ పీనట్స్ ఎక్కువకాలం నిలవుండవు. వీటిల్లో ఉన్న ఫ్లేవొనాయిడ్స్, ఎమినో యాసిడ్స్ వల్ల పాడవుతాయి కనుక బాగుండడం కొనుక్కోవడమే మంచిది. తెచ్చినవి ఫంగస్ రాకుండా కొన్నాళ్లు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించాలి.. .పల్లీలను చల్లటి, పొడి ప్రదేశంలో భద్రం చేయాలి. వేడి కానీతడి గానీ తగలకూడదు. ఫ్రిజ్లో ఉంచితే ఎక్కువ కాలం నిలవుతాయి.గాలి చొరబడని సీసాల్లో ఉంచాలి. పల్లీలు ఇటుకరంగులో మెరుస్తుంటాయి. బదులుగా పేలవమైన రంగులోకి మారితే బాగాలేవని అర్థం. వీటి వాసన బాగుంటుంది. అలా లేకుంటే పాడైనట్లు. రుచిలో ఏ మాత్రం తేడా వచ్చినా వాడకూడదు. □

ఆరోగ్య భాగ్యం

# కరివేపాకు ప్రయోజనం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**కరివేపాకు** యొక్క ఉష్ణదేశలైన ఇండియా, చైనా, శ్రీలంకలో పెరిగే గుబురు పొద అని చెప్పాలి. దీనిలో 12 రకాలున్నాయి దీని శాస్త్రీయనామం ముర్రయా కినిగీ. ఇది రూటేసియా ఫ్యామిలీకి చెందినది. ఇది కరి అనే పదం నుండి వచ్చింది. దీని అర్థం స్పైస్డ్ సాస్ అని అందుకే దీన్ని అన్ని రకాల వంటకాల్లో సువాసనకోసం, రుచికోసం వేస్తుంటారు కాని తినేటప్పుడు తీసిపారేస్తుంటారు. కరివేపాకులోని కోయిన్‌జి అనే రసాయనం వల్లనే దీనికి రుచి, సువాసన కల్గించే గుణం ఉంది. దీని సువాసనవల్లనే నోట్లోలాలాజలం ఊరి తిన్నది అరిగేటట్లు చేస్తుంది. దీని వగరు, చేదు, కారం (3రుచులు) అనినన రకాల వంటకాల్లో రుచిని కల్గిస్తుంది. కరివేపాకు చూడడానికి వేపాకు వలె ఉండడం వల్ల దీన్ని తీపివేప ఆకులు అని అంటారు. కరివేపాకుని మీరా నీమ్ కాలశాక, నరసింగ, గిరినింజిక, మహానింబ, మీతావేప కరివెంపు, పూల వెలగ, కామినీ, వనమల్లకా, కడిపట్టా, డటమ్, కర్రీలీవ్స్, స్వీట్‌నీమ్ లీవ్స్, చైనీస్ బాక్స్‌ట్రీ, కళ్యామాకు, కరివేము అని వివిధ పేర్లతో వ్యవహరిస్తారు.

కరివేపాకు చౌకైన, అత్యధిక పోషక, ఔషధ విలువలు కల్గిన మ్యాజికల్ హెర్బ్ అని చెప్పవచ్చు.

పోషకవిలువలు: 100 గ్రాముల కరివేపాకులోని పోషకాలు:
తేమ: 66.3 మి.గ్రా. కేలరీలు : 108 కె, ప్రోటీన్స్: 6.1 మిగ్రా. క్రొవ్వు : 6.4 మి.గ్రా. ఫాస్పరస్: 600మి.గ్రా, కాల్షియం : 810 మి.గ్రా, ఐరన్: 4.మి.గ్రా. విటమిన్ ఎ: 12,600 ఐయు, విటమిన్ సి : 4 మి.గ్రా.



**ఆరోగ్యప్రయోజనాలు :** కరివేపాకులోని అనేక మ్యాటిమెంట్స్ 100 రోగాలు రాకుండా చెక్ పెట్టే న్యూటియెంట్ పవర్ హౌస్ మరియు ఆరోగ్యనిధి అని చెప్పవచ్చు.

**జుట్టు సమస్యలు :** కరివేపాకు అద్భుతమైన కేశవర్ధిని శరీరంలో అధికవేడి ఉన్నప్పుడు వెంట్రుకలు తెల్లబడడాన్ని, వేడిని తగ్గిస్తుంది. కరివేపాకులోని అధిక ప్రోటీన్స్, బీటాకెరోటిన్, అమినో ఆసిడ్స్ జుట్టు పెరుగుదలకి, జుట్టు మూలాల్ని బలపరిచి వెంట్రుంకలు రాలడాన్ని, చుండ్రు, దురదలు, స్కాల్ఫ్ ఇన్ఫెక్షన్స్, బట్టతల, పేనుకొరుకుడు వంటి సమస్యల్ని తగ్గించే హెయిర్ టానిక్ లాంటిది.

**జీర్ణసమస్యలు :** ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. కరివేపాకులోని ఫైబర్ వల్ల అధిక ఆకలి తగ్గి జీర్ణక్రియ సక్రమంగా జరగడం వల్ల ఎసిడిటీ, అజీర్తి, అధిక ఆసిడ్స్ ఉత్పత్తిని నివారిస్తుంది. అంతేగాకుండా ఆకలి తగ్గిన, వికారం, వాంతులు, కడుపులో మంట, ఉబ్బరం, మలబద్ధకం కలరా, నీళ్ళ విరేచనాలు, అమీబియాసిస్, మెలలు, బంక విరేచనాలు వంటి పలు జీర్ణకోశ సమస్యల్ని అరికట్టే ఔషధం. మలవిసర్జనసాఫీగా జరిగేట్లు చేసే విరేచనకారి కరివేపాకు అని చెప్పవచ్చు. ఇది గట్‌హెల్త్‌కి ప్రేవుల్ని శుభ్రం చేసే బలాన్ని చేకూర్చుతుంది.

**చర్మసమస్యలు :** కాలిన, కమిలిన గాయాలు, తెగిన గాయాలు, పుండ్లు మంటలు, దురదలు, సెగ్గడ్డలు, వేడి వల్ల వచ్చే చెమటకాయలు, గుల్లల్ని తగ్గిస్తుంది. శరీరంలోని అధిక వేడిని తగ్గించడమేకాకుండా అధిక చెమటల నుండి, చెమట దుర్వాసనల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. అంతేగాకుండా దీర్ఘకాలిక వ్యాధులైన బొల్లి, సోరియాసిస్ మొటిమలు, పాదాల పగుళ్ళు, చర్మం ముడతల నుండి కాపాడి చర్మ సంరక్షణ కరివేపాకు అని చెప్పవచ్చు. □

# అన్నమయ్య

నారాయణ సూరి, లక్కమాంబ దంపతులకు వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో వైశాఖ పూర్ణిమనాడు. కడప జిల్లా తాళ్లపాకలో జన్మించాడు అన్నమయ్య. ఎనిమిదేళ్లకే ఎవరికీ చెప్పకుండా తిరుమలకు బయల్దేరాడు. ఆ యాత్రలో ఆకలిగొన్న అన్నమయ్యకు అలమేలు మంగమ్మ వృద్ధురాలిగా కనిపించి పాయసం అందించింది. తిరుమల చేరి స్వామిని దర్శించుకున్నాక.. అలమేలు మంగమ్మను కీర్తిస్తూ 'శ్రీమేకటేశ్వర శతకం' రచించాడు. ఆ మహాక్షేత్రంలోనే ఉంటూ.. స్వామిని దర్శించుకుంటూ కాలం గడపసాగాడు.




అన్నమయ్య ఆచూకీ తెలిసిన తల్లిదండ్రులు తిరుమల వెళ్లి అన్నమయ్యను తాళ్లపాకకు తెచ్చుకోగలిగారు. కానీ ఆయనలో స్వామి ధ్యాస తగ్గలేదు. భార్య వల్ల దారికి వస్తాడని వివాహం చేశారు. ఒకటి కాదు రెండు పెళ్లిళ్ల చేసుకున్నా.. శ్రీవేంకటేశునిపై అపార భక్తి తగ్గలేదు. కనుకనే.. తిరుమల వెంకన్నను 'స్వామీ! నీకు తిరుమల లడ్డూ కావాలా? అన్నమయ్య పాట కావాలా?' అనడిగితే ఆ కోనేటిరాయడు రెండోదే కోరుకుంటాడు. ఆయన పాట స్వామికి అంత ఇష్టం మరి. దక్షిణాదిన పదకవితాశైలి, భజన సంప్రదాయాలకు ఆద్యుడు అన్నమయ్య. తన జీవితకాలంలో " వేలాది కీర్తనలు రచించాడు. విజయనగరమయ్య సామ్రాజ్య ప్రతినిధి అయిన సాళువ నరసింగరాయలు.. తనపై కూడా కీర్తనలు రచించమని కోరగా తిరస్కరించాడు అన్నమయ్య, శ్రీహరిని స్తుతించిన ఈ నోరు మానవమాత్రులను కీర్తించదు అన్నాడు. అన్నమయ్య సంకీర్తనల ప్రవాహం సెలయేరుల ప్రవహించింది. తిరుమల హుండీకి ఎదురుగా ఉన్న రాతి పలకల గదిలో సంకీర్తనల బాండాగారం బయటపడింది. అలా వేలాది అన్నమయ్య కీర్తనలు. మరెన్నో అమూల్య సంకీర్తనల సంపద అందుకోగలిగాం. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే' కీర్తనలో సమాజంలోని అసమానతలను చీల్చి చెండాడాడు అన్నమయ్య. నిండారరాజు నిదురించే నిద్రయు ఒక్కటే. అంటూ రాజు, బంటులకు తేడా ఏముందని ప్రశ్నించాడు. ఏనుగు మీద అయినా, శునకం మీద అయినా సూర్యకిరనాలు ఒకేరీతిలో పడతాయి అన్నాడు. పంచభూతాలకు లేని ఈ పట్టింపులు నీకెందుకు? అంటూ ఆనాడే చురక పెట్టాడాయన. అన్నమయ్య పరమభక్తుడే కాదు గొప్ప సంఘసంస్కర్త, ఆధ్యాత్మిక విప్లవ చైతన్యమూర్తి. □

ఆధ్యాత్మికం

# ఐ-లైనర్ చెదిరిపోకుండా..

కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐలైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే.. కష్టమే అని చెప్పాలి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమే నంటున్నారు నిపుణులు. అవేంటంటే..!



✦. ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకునే కళ్ళు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ త్వరగా చెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు, కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలనుకుంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది.

✦ పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐలైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐలైనర్ ఫీచర్ మేలు.

✦ .అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్ని ఉపయోగిస్తే ఐలైనర్ మెరుపు తగ్గకుండా చూసుకోవచ్చు. అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్నా ఫలితం ఉంటుంది.

✦ ముఖానికి మేయ్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. ఐలైనర్ పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల చక్కటి ఫలితం.

✦ ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమంలో ఐ-లైనర్ వేసుకోవడం పూర్త య్యాక. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన తీర్చిదిద్దితే సరిపోతుంది.

✦ ఐ-లైనర్ అప్లై చేసుకున్న తర్వాత ఫైనల్‌గాగా కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. □

# ఆరోగ్యానికి ముల్లంగి

మునక్కాడలతో పుప్పుచారు ఎంత మహత్తరంగా ఉంటుందో.. ముల్లంగి జోడించినా అంతే అదిరిపోతుంది. ఇది రుచిలోనే కాదు. ఆరోగ్యపరంగానూ మేలు చేస్తుందని, దొరికే సీజన్‌లో తింటుండాలని చెబుతున్నారు ఆహార నిపుణులు.

✦.ముల్లంగి తినడం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం, జింక్, కాపర్, పీచు, థియామిన్, రిబోఫ్లేవిన్, బి6, సి, కె అందుతాయి. ✦.మొలల వ్యాధికి ఇది దివ్యమైన ఔషధం. గ్లాసుడు రసం చొప్పున 5 రోజులు త్రాగితే అద్భుతంగా ఉంటుంది.

✦ రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦ శరీరాన్ని శుద్ధి చేయడంలో తోడ్పడుతుంది. కాలేయానికి మంచిది. 5. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. గుండెని సంరక్షిస్తుంది. జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. చర్మం పొడిబారదు, మెరుపు వస్తుంది.



వయసు మీదపడినట్లు అనిపించదు. ముల్లంగితో కూర, పచ్చడి, సలాడ్ పొడి చేయొచ్చు. □

# వెస్టిండీస్‌తో రెండో టెస్టు.. భారత్ భళా!



**• తొలి రోజే భారీ స్కోరు • సెంచరీతో కదంతొక్కిన జైస్వాల్ • రాణించిన సాయి సుదర్శన్ • పటిష్ట స్థితిలో టీమిండియా • తొలి ఇన్నింగ్స్ 318-2**

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత యువ బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుత ఫామ్ కొనసాగిస్తూ సెంచరీతో కదం తొక్కాడు. మరో ఓపెనర్ కెఎల్ రాహుల్ విఫలం కాగా, వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ తనదైన శైలిలో బ్యాట్‌ను ఝులిపించారు. బౌండరీలతో హోరెత్తించాడు. సెంచరీకి చేరవవుతున్న సమయంలో వికెట్ల ముందుకు దొరికిపోయాడు. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి భారత్ 2 వికెట్లు కోల్పోయి 318 పరుగులు చేసి, పటిష్ట స్థితిలో నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే... టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కలిసి తొలి వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి శుభారంభం అందించారు. ఆ తర్వాత రాహుల్ (38) ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించాడు. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో సుదర్శన్ (87) తన తొలి టెస్టు శతకానికి చేరువలో వికెట్ చేజార్చుకున్నాడు. జొమెల్ వారికన్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోవడంతో నిరాశగా పెవిలియన్ చేరాడు. మరోవైపు, ఆరంభంలో ఆచితూచి ఆడిన యశస్వి జైస్వాల్, క్రీజులో కుదురుకున్న తర్వాత తన దూకుడు పెంచాడు. చెత్త బంతులను బౌండరీలకు తరలిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన టెస్టు కెరీర్‌లో ఐదోసారి 150 పరుగుల మార్కును దాటిన జైస్వాల్, డబుల్ సెంచరీ దిశగా సాగుతున్నాడు.
సుదర్శన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (20నాటౌట్)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి వీరిద్దరూ క్రీజులో ఉన్నారు. ఇక రెండో రోజు కూడా జైస్వాల్ ఇదే జోరు కొనసాగిస్తే, కెరీర్‌లో మరో డబుల్ సెంచరీ సాధించే అవకాశం ఉంది. అతడు ఉన్న ఫామ్‌కు ఈ మార్క్ ఈజీగా అందుకోవచ్చు. అటు గిల్ కూడా క్రీజులో ఉండడం, ఇంకా బ్యాటింగ్ లైనప్ ఉండడంతో భారత్ భారీ స్కోర్ సాధించడం పక్కా! వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ రెండు వికెట్లు పడగొట్టాడు.

**జైస్వాల్ రికార్డు**

ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సూపర్ సెంచరీతో రాణించాడు. ఈ క్రమంలోనే ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డును బ్రేక్ చేశాడు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి జైస్వాల్ చక్కటి షాట్లతో అలరించాడు. బౌండరీతో అదరగొట్టాడు. ఈ క్రమంలోనే 145 బంతుల్లో శతకం అందుకున్నాడు. టెస్టు కెరీర్‌లో జైస్వాల్‌కు ఇది ఏడో సెంచరీ. ఓవరాల్‌గా చూసుకుంటే ఎనిమిదోది. అతడు టీ20ల్లో ఇప్పటికే సెంచరీ నమోదు చేశాడు. దీంతో జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో జైస్వాల్ మరో ఘనత అందుకున్నాడు. టెస్టుల్లో తొలి రోజే అత్యధిక పరుగులు సాధించిన భారత ఓపెనర్లలో నాలుగో స్థానం దక్కించుకున్నాడు. అయితే మూడో స్థానంలో రికార్డ్ కూడా జైస్వాల్‌దే. అతడు 2024లో ఇంగ్లాండ్‌పై ఓపెనర్‌గా వచ్చి తొలి రోజే 179 పరుగులు చేశాడు.



## ముంబై రంజీ టీమ్ కెప్టెన్‌గా శార్దూల్

### రహానే, సర్ఫరాజ్‌లకు చోటు

**ముంబయి, అక్టోబరు 10:** రంజీ ట్రోఫీ 2025-26 టోర్నమెంట్ కోసం ముంబయి సెలెక్టర్లు 16 సభ్యులతో జట్టును ప్రకటించారు. శార్దూల్ ఠాకూర్‌కు కెప్టెన్ బాధ్యతలు అప్పగించారు. అజింక్యా రహానే, ఖాన్ బ్రదర్స్ సర్ఫరాజ్, ముషీర్ ఖాన్‌లకు చోటు లభించింది. ఆసియా కప్‌లో సత్తా చాటిన ఆల్‌రౌండర్ శివం దూబే సైతం స్క్వాడ్‌లో ఉన్నాడు. గత కొంతకాలంగా ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్న షామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, తుషార్ దేశ్‌పాండేలు సైతం ఎంపికయ్యారు.ముంబై రంజీ జట్టు: శార్దూల్ ఠాకూర్(కెప్టెన్), ఆయుశ్ మాత్రే, ఆకాశ్ ఆనంద్ (వైస్ కెప్టెన్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), సిద్దేశ్ లాడ్, అజింక్యా రహానే, సర్ఫరాజ్ ఖాన్, శివం దూబే, షామ్స్ ములానీ, తనుష్ కొతియాన్, తుషార్ దేశ్‌పాండే, సిల్వెస్టర్ డిసౌజా, ఇర్ఫాన్ ఉమైర్, ముషీర్ ఖాన్, అఖిల్ హెర్వాడ్కర్, రాయ్‌స్టాన్ డియాస్.ఎలైట్ గ్రూప్ డీలో దేశవాళీ క్రికెట్‌లో వరల్డ్ కప్‌తో సమానమైన రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుది తిరుగులేని ఆధిపత్యం. రికార్డు స్థాయిలో 42 సార్లు రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా ముంబయి నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా ముంబయి జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఎలైట్ గ్రూప్-డిలోని ముంబయి జట్టు రంజీ ట్రోఫీ తొలి పోరులో జమ్ము కశ్మీర్‌ను ఢీకొట్టనుంది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 18 వరకూ శ్రీనగర్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. గ్రూప్-డిలో హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హైదరాబాద్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పాండిచ్చేరి జట్లు ఉన్నాయి.

## రోహిత్ నెట్ ప్రాక్టీస్



**ముంబయి, అక్టోబరు 10:** ఆస్ట్రేలియా వన్డే టూర్‌కు భారత జట్టు సన్నద్ధమవుతోంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌కు 38ఏళ్ల శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పుకున్న సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ, మరో సీనియర్ విరాట్ కోహ్లీ కూడా ఆస్ట్రేలియా పర్యటనకెళున్నారు. ఈ నేపథ్యంలో స్పెషలిస్ట్ బ్యాటర్ రోహిత్ శర్మ శుక్రవారం ముంబయిలోని శివాజీ పార్క్‌లో నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పలువురు టీమిండియా క్రికెటర్లతోపాటు రోహిత్ శర్మ రితికా సజ్దే కూడా హాజరయ్యారు. భారత క్రికెటర్లు ప్రాక్టీసు చేస్తుండటంతో శివాజీ పార్క్ అభిమానులతో నిండిపోయింది.

## డిసెంబరు 15న ఐపిఎల్ వేలం!

**కోల్‌కతా, అక్టోబరు 10:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ అభిమానులకు గుడ్‌న్యూస్. మహిళల ప్రీమియర్ లీగ్ వేలం తేదీలను ప్రకటించిన బిసిసిఐ, ఐపీఎల్‌కు కూడా పచ్చజెండా ఊపింది. డిసెంబర్ 14 లేదా 15వ తేదీన పంతొమ్మిదో సీజన్ వేలం నిర్వహణకు బిసిసిఐ సిద్ధమవుతోంది. అయితే.. వేలం తేదీని ఫ్రాంచైజీలతో మాట్లాడి బిసిసిఐ ఖరారు చేయాల్సి ఉంది. ఈ మేరకు ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వర్గాలు ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించినట్లు వార్తలు వస్తున్నాయి. గత రెండు సీజన్లుగా విదేశాల్లో జరుగుతున్న వేలంపాట, ఈసారి మళ్లీ స్వదేశానికి తిరిగి రానుంది. గతంలో దుబాయ్, జెడ్డాలలో వేలం నిర్వహించగా, ఈసారి భారత్‌లోనే జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు. వేలానికి ఆతిథ్యం ఇచ్చే నగరాల జాబితాలో ముంబై, బెంగళూరు ముందువరుసలో ఉన్నాయి. ఆటగాళ్ల రిటెన్షన్‌కు సంబంధించి ఫ్రాంచైజీలు తమ తుది జాబితాను నవంబర్ 15లోగా సమర్పించాల్సి ఉంటుంది. గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్‌ను వదులుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబి), 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రజత్ పాటిదార్ కెప్టెన్సీలో తొలిసారి టైటిల్‌ను ముద్దాడింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ, తమ జట్టును మరింత పటిష్టం చేసుకునేందుకు ఈ వేలంపై దృష్టి సారించనుంది. మరోవైపు, గత సీజన్‌లో పేలవ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ఈ వేలం కీలకంగా మారింది. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలకడంతో చెన్నై పర్సులో భారీగా డబ్బు చేరనుంది. దీంతో కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు సీఎస్‌కేకు మంచి అవకాశం లభించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ తమ కెప్టెన్ సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా మరో జట్టుకు పంపే ఆలోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలు ఆసక్తిని రేపుతున్నాయి. ఐపిఎల్ వేలం వస్తోందంటే చాలు.. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు రెఢీ అవుతుంటాయి. రికార్డు ధర పలికేది ఎవరు? అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది.




### బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ టీమ్ చాంపియన్‌షిప్స్

## భారత్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ కాంస్యం పతకం కైవసం చేసుకుంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఆతిథ్య జట్టు ఇండియా తీవ్రంగా పోరాడినప్పటికీ డిఫెండింగ్ చాంపియన్స్ ఇండోనేషియాను అధిగమించలేకపోయింది. సెమీఫైనల్‌లో భారత్ 35-45, 21-45 తేడాతో ఇండోనేషియా జట్టు చేతిలో పరాజయం పాలైంది. భారత్ జట్టు ఓటమిని చవిచూసినప్పటికీ జట్టు అంతటా దృఢసంకల్పంతో స్ఫూర్తిదాయక ఆటతీరును కనబరిచింది. ఏదిఏమైనా గురువారంనాడు మాజీ చాంపియన్స్ కొరియాను ఓడించి టోర్నీలో తమ తొలి పతకాన్ని కైవసం చేసుకుంది.

# డాలర్ వర్సెస్ రూపాయి 88.69గా చెలామణీ



**న్యూఢిల్లీ, అక్టోబరు10:** డాలరుతో రూపాయి మారకం విలువలు శుక్రవారం 88.69గా నమోదయ్యాయి. వారాంతంలో కొంతమేర రూపాయి పదిపైసలు పటిష్టం అయింది. దేశీయ మార్కెట్లు లాభాలు, ముడిచమురు ధరల్లో తగ్గుదల రూపాయి చెలామణిని మెరుగుపరిచింది. విదేశీ కరెన్సీ ట్రేడర్ల వివరాలప్రకారం రూపాయి ఎక్కువగా దేశీయ మార్కెట్లపరంగానే స్థిరపడిందని కమొడిటీ ధరల్లో ఒక్కసారిగా తగ్గుదల రూపాయిని పటిష్టపరిచిందని చెపుతున్నారు. అలాగే కేంద్ర బ్యాంకు సరైన సమయంలో జోక్యంచేసుకుని డాలర్ల విక్రయాలు చేయడం కూడా కొంత కలిసొచ్చింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్ఛేంజిలో రూపాయి 88.80 వద్ద ట్రేడింగ్ ప్రారంభం అయింది. ఒకదశలో 88.50 నుంచి 88.80వద్దకు కూడా వెళ్లింది. చివరు 88.69వద్ద స్థిరపడింది. ముందురోజు డాలరుతో రూపాయి మారకం విలువలు 88.79వద్ద ముగిసింది. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్‌ప్రభావం డాలర్ మార్కెట్‌పై ఎక్కువచూపించింది. అమెరికా ఫెడ్‌రిజర్వు మరింతగా ఫండ్‌రేట్లు కట్‌చేయవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని మిరాయే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చి విశ్లేషకులు అనూజ్ చౌదరి అన్నారు. డాలర్ భారత్ రూపాయి స్పాట్ ధరలు 88.40 నుంచి 88.85వరకూ రావచ్చన్న అంచనాలున్నాయి. బ్రెంట్ ముడిచమురుధరల పరంగా చూస్తే 0.61శాతం దిగువన అంటే బ్యారెల్‌కు 64.85 డాలర్లవద్ద స్థిరపడింది. ఇక దేశీయ మార్కెట్లపరంగా బెంచ్‌మార్క్ సూచీ సెన్సెక్స్ 327.72 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా 103.55 పాయింట్లు ఎగువకు ఎగబాకింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో 1308.16 కోట్లవిలువైన ఈక్విటీలు కొనుగోలుచేసినట్లు ఎక్ఛేంజి గణాంకాలు చెపుతున్నాయి.

# ఒక్క నెలలో గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.8363 కోట్లు..




**న్యూఢిల్లీ,అక్టోబరు 10:** భౌగోళిక అనిశ్చితులు, అమెరికా షట్‌డౌన్ ప్రభావాలకు తోడు కరెన్సీ మార్కెట్ ఒడిదొడుకులు బంగారంధరలు ఒక్కసారిగా పెరుగుతుండటం వంటి అంశాలపై ఇన్వెస్టర్లు ఎక్కువగా గోల్డ్ ఈటిఎఫ్‌లపట్ల ఆసక్తిచూపించారు. ఒక్క ఆగస్టులోనే రూ.2190 కోట్ల ఇన్‌ఫ్లో ఉన్న గోల్డ్ ఈటిఎఫ్‌లు సెప్టెంబరులో నాలుగు రెట్లుపెరిగి రూ.8363 కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇదే అత్యధిక నెలవారీ ఇన్‌ఫ్లో అని చెప్పుకెవచ్చు. గోల్డ్ ఇటిఎఫ్‌లమొత్తం నిర్వహణ ఆస్తులు రూ.90వేల కోట్ల మార్కును దాటాయి. వెండి ఈటిఎఫ్‌ల్లో కూడా పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. భారత్ మ్యూచువల్ ఫండ్స్ సంఘం ఆంఫీ తాజా గణాంకాలు ప్రకారంబంగారం, వెండి కేటాయింపులు పెరగడంతో మల్టీ అసెట్ ఫండ్లు కూడా సుమారు రూ.5వేల కోట్ల ఇన్‌ఫ్లో నమోదుచేసినట్లు శ్రీరాం ఎఎంసి ఎండి కార్తీక్ జైన్ తెలిపారు. మరోవైపు ఈక్విటీఫండ్‌ల ఇన్‌ఫ్లక్ష రెండోనెలలోకూడా తగ్గాయి. ఆగస్టులో రూ.33,430 కోట్లు ఉంటే సెప్టెంబరులో 9శాతం తగ్గి రూ.30,421 కోట్లవరకూ ఉన్నట్లుఆంఫీ ప్రకటించింది. ఫ్లెక్సీ క్యాప్; మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్‌లు ఇన్‌ఫ్లోల్లో ముందున్నాయి. డెట్‌ఫండ్‌లనుంచి మాత్రం ఎక్కువ నిధులు విత్‌డ్రా కావడం గమనార్హం. ప్రస్తుత తరుణంలో గోల్డ్‌సిల్వర్ ఈటిఎఫ్‌లకే ఇన్వెస్టర్లు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

## పిఎస్‌యు, ఐటి రంగం మద్దతు.. రెండోరోజూ లాభాల్లోనే ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ఇన్వెస్టర్లు రెండోత్రైమాసిక ఫలితాలపై ఎక్కువ ఫోకస్ పెంచారు. ఐపిఒ లావాదేవీలపైనా వారి నజర్ పెరిగింది. నిఫ్టీ వారాంతంలో 25,250 మార్క్ ఎగువన ముగిసింది. పిఎస్‌యు బ్యాంకు, రియాల్టీ, ఫార్మారంగ షేర్లు భారీగాపెరిగితే మెటల్, ఐటి రంగ షేర్లు క్షీణించాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 328.72 పాయింట్లుపెరిగి 82,500.82 వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 103.55 పాయింట్లుపెరిగి 25,285.35 పాయింట్లవద్దట్రేడింగ్‌ముగించింది. గడచిన రెండు సెషన్లలోను సెన్సెక్స్ నిఫ్టీలు 0.89శాతం, 0.96శాతంచొప్పున పెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ 0.36శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.59శాతంగా పెరిగింది. మార్కెట్లపరంగా సానుకూల ట్రేడింగ్‌కనిపించింది. బిఎస్‌ఇలో 2482 షేర్లు పెరిగాయి. 1695 కంపెనీల షేర్లు దిగజారితే మరో 173 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. వియ్‌వర్క్ ఇండియా షేర్లు 624.75గా కొనసాగాయి. రూబికాన్ రీసెర్చి 2,07,86, 340 షేర్లకు బిడ్లు స్వీకరించింది. కెనరా రోబెకో అసెట్‌మేనేజ్‌మెంట్‌కంపెనీ కూడా 1,52,98, 192 వాటాలకు బిడ్లు రాబట్టింది. కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ కంపెనీ తొలివిడతగా 1,37,68,160 షేర్లకు బిడ్లు వచ్చాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో యుకోబ్యాంకు 3.48, ఐఒబి 2.91శాతం, పీఎన్బీ 2.78శాతం, పంజాబ్ సింధుబ్యాంకు 2.76శాతం, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.28శాతం, ఎస్బీఐ 2.16శాతం, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 1.64 శాతం, ఇండియన్‌బ్యాంకు 1.55శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 1.14శాతం, యూనియన్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియాలు 1.12శాతం లాభపడ్డాయి. ఇక టిసిఎస్ 1.11శాతం దిగజారింది. టాటా ఎలిక్సీ కూడా 3.01శాతం క్షీణించింది, ఫైవ్‌పైసా క్యాపిటల్ 6.32శాతం, జెఎస్‌డబ్ల్యుస్టీల్ 0.91శాతంచొప్పున క్షీణించాయి. గ్లోబల్ మార్కెట్ల పరంగా యూరోపి యన్ మార్కెట్లు మిశ్రమంగా కొనసాగాయి. ఆసియా మార్కెట్లు వారాంతం ప్రభావాలను ఎదుర్కొన్నాయి. దక్షిణ కొరియా కోస్పి కూడా ఫ్లాట్‌గానే ముగిసింది. ఇక వాల్‌స్ట్రీట్‌లో భారీ యుఎస్ సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. ఎస్ అండ్‌పి 500 0.28శాతం, నాస్‌డాక్ కాంపో జిట్ 0.08శాతం, డోజోన్స్ పారిశ్రామిక సగటు 243.36 పాయింట్లు చొప్పున దిగజారాయి.




## మూడునెలల్లోనే 20 వేల మందికి టిసిఎస్ ఉద్వాసన

**ముంబయి, అక్టోబరు 10:** భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థ అయిన టీసీఎస్ తన ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన ఆ సంస్థ, ఇదే సమయంలో తమ ఉద్యోగుల సంఖ్యలో భారీ తగ్గుదల ఉన్నట్లు వెల్లడించింది. కేవలం మూడు నెలల వ్యవధిలోనే దాదాపు 20 వేల మంది ఉద్యోగులు తగ్గడం ఐటీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కంపెనీ అధికారికంగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో టీసీఎస్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,13,069గా ఉండగా, సెప్టెంబర్ నాటికి ఆ సంఖ్య 5,93,314కు పడిపోయింది. అంటే, కేవలం జులై-సెప్టెంబర్ త్రైమాసికంలోనే ఏకంగా 19,755 మంది ఉద్యోగులు తగ్గారు. ఇది ఐటీ రంగంలో ఇటీవలి కాలంలో నమోదైన అతిపెద్ద తగ్గుదలలో ఒకటిగా నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే, నికర లాభంలో స్వల్ప వృద్ధి మాత్రమే నమోదైంది. ఈ త్రైమాసికంలో టీసీఎస్ రూ. 12,075 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది కేవలం 1.39 శాతం మాత్రమే ఎక్కువ. ఇక, కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 2.39 శాతం పెరిగి రూ. 65,799 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంఖ్యలో ఈ భారీ తగ్గుదలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎలాంటి సరైన సమాచారం ఇవ్వకుండా టీసీఎస్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించిందని ఉద్యోగుల సంఘం నైట్స్ ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను టీసీఎస్ సీహెచ్ఆర్ఓ సుదీప్ కున్నుమల్ తోసిపుచ్చారు. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా కేవలం ఒక శాతం మందిని, అంటే దాదాపు 6 వేల మందిని మాత్రమే తొలగించినట్లు ఆయన వివరించారు.

**వాణిజ్యం**

## ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒకు భారీ స్పందన


**ముంబయి, అక్టోబరు 10:** భారత పబ్లిక్ ఇష్యూ మార్కెట్ చరిత్రలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ సరికొత్త అధ్యాయాన్ని నమోదుచేసింది. పెట్టుబడిదారుల నుంచి అపూర్వ స్పందనను అందుకున్న ఈ కంపెనీ ఐపీవో, బిడ్ల విలువ పరంగా ఆల్ టైమ్ రికార్డును సృష్టించింది. ఈ పబ్లిక్ ఇష్యూకు ఏకంగా రూ.4.4 లక్షల కోట్ల విలువైన బిడ్లురావడం మార్కెట్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ రూ.11,607 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో ఐపీవోకు




వచ్చింది. ఇష్యూలో భాగంగా 7.13 కోట్ల షేర్లను జారీ చేయగా, చివరి రోజు ముగిసే సమయానికి ఏకంగా 3.85 కోట్ల షేర్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. అంటే, ఇష్యూ పరిమాణం కంటే 54.02 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయింది. ఇప్పటివరకు ఏ భారతీయ ఐపీవోకి ఇంత భారీ స్థాయిలో స్పందన లభించలేదు. గత ఏడాది బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపీవోకు వచ్చిన రూ.3.24 లక్షల కోట్ల బిడ్ల రికార్డును ఎల్జీ ఎలక్ట్రానిక్స్ తాజాగా అధిగమించింది. మరోవైపు, బులియన్ మార్కెట్లో వెండి ధర రికార్డుల మోత మోగిస్తోంది. ఒక్కరోజే ఢిల్లీలో కిలో వెండి ధర రూ.6,000 పెరిగి రూ.1.63 లక్షల వద్ద సరి కొత్త గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు వెండి ధర 72 శాతం పెరిగినట్లయింది. అయితే, పది గ్రాముల బంగారం ధర మాత్రం రూ.1,23,600 వద్ద స్థిరంగా కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా ఔన్స్ వెండి ధర 50 డాలర్ల మార్కును దాటింది.

## రూ.451 కోట్ల సమీకరణకు మిడ్‌వెస్ట్ ఐపిఒ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:**మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ ఐపిఒకు వస్తోంది. రూ.451 కోట్ల నిధులు సమీకరించే లక్ష్యంతో ఐపిఒలో ఒక్కోషేరుకు ధరను రూ.1014నుంచి రూ.1065గా నిర్ణయించింది. ఐపిఒలో ఈనెల 15న ప్రారంభం అయి 17వ తేదీముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బుకింగ్ 14న ప్రారంభిస్తారు. రూ.250 కోట్లు సమీకరించేందుకు కొత్తషేర్లు జారీచేస్తున్నది. ఆఫర్‌ఫర్‌సేల్ కిందమరో రూ.201 కోట్లు సమీకరించాలనినిర్ణయించింది. ఈ నిధులతో 130.3 కోట్లు మిడ్‌వెస్ట్ నియోస్టోన్ అనుబంధ సంస్థకు ఉన్న క్వార్ట్జయూనిట్ రెండోదశ విస్తరణకు ఖర్చుచేస్తారు. రూ.25.7 కోట్లు విద్యుత్ డంప్‌ట్రక్కుల కొనుగోలు, రూ.3.2 కోట్లు ఎంపికచేసిన గనుల వద్ద సౌరవిద్యుత్ సమీకరణకోసం వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది. మరో 562కోట్లు రుణాల చెల్లింపులకు వినియోగిస్తుంది. మిగిలిన నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయిస్తామన్నారు. ఈ సంస్థ గ్రానైట్‌తోపాటు క్వార్ట్జ శుద్ధి విభాగంలోకి




ప్రవేశించింది. అలాగే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ప్రాసెసింగ్‌లోకి కూడా వస్తోంది. బుక్‌రన్నింగ్ లీడ్‌మేనేజర్లుగా డిఎఎం క్యాపిటల్ అడ్వయిజర్స్ మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసులు వ్యవహరిస్తున్నాయి. కెఫిన్ టెక్నాలజీస్ రిజిస్ట్రారుగా ఉంది. ఈనెల 24నస్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది.

## ఒక్కనెలలోనే బిజినెస్ ప్రీమియంలు రూ.40,206 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ బీమాసంస్థల్లో కొత్త బిజినెస్ ప్రీమియంలు గతనెలలో 14.81శాతంపెరిగి 35,020 కోట్లనుంచి 40,206 కోట్లకు పెరిగింది.వ్యక్తిగత సింగిల్ ఈబీమా ప్రీమియంలు కూడా 4515.78 కోట్లుగా ఉన్నాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 4.99శాతం వృద్ధి ఉన్నట్లు కంపెనీలు చెపుతున్నాయి. అలాగే బిజినెస్ ప్రీమియంలపరంగా కూడా గత ఏడాది 1,89,214 కోట్లనుంచి ఈఏడాది 2,03,668 కోట్లకు పెరిగినట్లు వెల్లడి అయింది. వార్షిక పద్ధతిలోచూస్తే వ్యక్తిగత నాన్ సింగిల్‌ప్రనీమియం 10,837 కోట్లుగా ఉంది. వార్షిఖ పద్ధతిలో 2.16 శాతం వృద్ధి నమోదయింది. ఇక గ్రూప్ పాలసీపరంగా సింగిల్‌ప్రీమియంలు 32.39 శాతంపెరిగితేనెలవారీ వసూళ్లు 22,574 కోట్లుగా ఉన్నాయి. గ్రూప్ పాలసీ కేటగిరీలో 35.23శాతం వృద్ధినమోదయింది. గతంలో బీమా పట్ల అవగాహలేని ప్రాంతాలకు సైతం ఇపుడు భారత్‌లో బీమా సంస్థలు విస్తరించి బీమాపట్ల అవగాహనను



పెంచి వారిని వ్యక్తిగత ప్రీమియంలవైపు ఆకర్షిస్తుండటంతో బీమారంగంలో ప్రీమియం మార్కెట్‌మరింతగా పెరుగుతున్నది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 5,39,804 మంది వ్యక్తిగత బీమా ఏజెంట్లు ఉండగా వార్షికపద్ధతిలో 3.71శాతం ఏజెంట్ల సంఖ్యాపరంగా కూడా వృద్ధినమోదయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.